WWW.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

హోళీ శుభాకాంక్షలు

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, మార్చి 14, 2025 | సంపుటి - 21 | సంచిక 177 | వెల - 7 | పేజీలు -12 + 8

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## ఎస్ఎల్‌బీసీ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు

2లో..

మహబూబ్‌నగర్, నినాదం: ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. సహాయక చర్యల పురోగతిని సమీక్షించి.. తీసుకోవాల్సిన చర్యలపై ఉన్నతాధికారులు చర్చించారు. ఏ రోజుకు ఆ రోజు చేయాల్సిన పనులను అధికారులు సహాయక బృందాలకు వివరిస్తున్నట్లు పేర్కొన్నారు.

## 15 నుంచి ఒంటిపూట బడులు

హైదరాబాద్, నినాదం:

తెలంగాణలో ఎండలు మండిపోతున్నాయి. ఉదయం 9గంటల నుంచే భానుడి తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. దీంతో ఇళ్ల నుంచి బయటకు రావటానికి జనం జంకుతున్నారు. రాబోయే రోజుల్లో తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్నది. ఈ క్రమంలో ప్రభుత్వం పాఠశాలల సమయంపై కీలక నిర్ణయం తీసుకున్నది.




నినాదం ఎఫెక్ట్

# నినాదంతో ఉద్యోగం..!

## వరుస కథనాలతో సర్కారులో చలనం

### ఎట్టకేలకు జేఎల్ అభ్యర్థులకు ఆర్డర్లు • కొలువుదీరిన కొత్త లెక్చరర్లు

ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా నిలిచే పత్రికలు సమస్యలపై గళం విప్పాల్సిందే... ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేంత వరకు పోరాటం చేయాల్సిందే... ప్రభుత్వం స్పందించే వరకు తమదైన శైలిలో కథనాలు ప్రచురితం చేస్తూ బాధితుల కష్టాలు, బాధలను సర్కారు దృష్టికి తీసుకెళ్తేనే సమస్యకు పరిష్కారం లభిస్తుందని "నినాదం" దినపత్రిక నిరూపించింది.

ఏడాదిన్నర తర్వాత ప్రభుత్వ కొలువులు సాధించిన జేఎల్ అభ్యర్థుల్లో ఆనందం రెట్టింపైంది. కాగా తమ పక్షాన నిలబడి వారి సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించే వరకు ప్రభుత్వంపై పోరాటం చేసిన నినాదం దినపత్రిక యాజమాన్యంకు జేఎల్ అభ్యర్థులు కృతజ్ఞతలు తెలిపారు.



2

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):

ఏడాదిన్నర కాలంగా కొలువుల కోసం ఎదురుచూస్తున్న జూనియర్ లెక్చరర్ల సమస్యపై స్పందించిన "నినాదం" దినపత్రిక ఎట్టకేలకు వారి సమస్యను తీర్చింది. 2022లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం జూనియర్ లెక్చరర్ల నియామకం కోసం నోటిఫికేషన్ విడుదల చేసి 2023లో పరీక్షలు నిర్వహించింది. ఈ క్రమంలో 1,392మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు. అయితే మళ్లీ ఏడాది తర్వాత 2024లో జేఎల్ జనరల్ ర్యాంకింగ్ ఫలితాలను ప్రభుత్వం విడుదల చేసింది. అటుతర్వాత 1:2 పద్దతిలో వెరిఫికేషన్ చేసిన ప్రభుత్వం తుది ఫలితాలను మాత్రం వెల్లడించలేదు. ఈ క్రమంలో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు రావడం ప్రభుత్వం మారడంతో జేఎల్ అభ్యర్థుల పరిస్థితి ఆగమ్యగోరమైంది. ఈ విషయం "నినాదం" దినపత్రిక దృష్టికి రావడంతో జేఎల్ అభ్యర్థుల ఆవేదనను కథనం రూపంలో ప్రచురితం చేసింది.



## దక్షిణాదిపై కేంద్ర కుట్రలను

# తిప్పికొడతాం

### డీలిమిటేషన్‌తో సౌత్ రాష్ట్రాలకు అన్యాయం

న్యూఢిల్లీ,మార్చి13(నినాదం):

కాంగ్రెస్ అధిష్టానం ఆదేశాలు తీసుకుని డిఎంకె నిర్వహించే జెఏసి సమావేశానికి హాజరవుతానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. డీలిమిటేషన్ కారణఃఘా దక్షిణాది రాష్ట్రాలకు తీవ్రఅన్యాయం జరుగబోతోందని అన్నారు. దీనిపై తెలంగాణ కాంగ్రెస్ కూడా అఖిలపక్ష భేటీని ఏర్పాట చేసిందన్నారు. దీనికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కూడా ఆహ్వానించామని అన్నారు. కేంద్ర కేబినేట్‌లో ఉన్న కిషన్ రెడ్డి దక్షిణాది రాష్ట్రాల ఇబ్బందులను కేంద్రానికి తెలియచేయాల్సి ఉందన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న రేంవత్‌ని ఈ నెల 22న జరగనున్న జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశానికి హాజరు కావాలని తమిళనాడు డీఎంకే నేతలు ఆహ్వానించారు.

- 22న జేఏసీ సమావేశానికి సీఎం రేవంత్‌కు డీఎంకె ఆహ్వానం
- అధిష్టానం ఆదేశాలు తీసుకొని వస్తానని వెల్లడించిన సీఎం
- తెలంగాణలో అంతకుముందే అఖిలపక్ష భేటీ
- భేటీకి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికీ ఆహ్వానం
- ఢిల్లీలో వెల్లడించిన సిఎం రేవంత్

## గవర్నర్ ప్రసంగానికి కాదు..

# కేసీఆర్ చర్చకు రావాలి



- కేసీఆర్ వ్యవహార శైలిని ప్రజలు గమనిస్తున్నారు
- బీఆర్ఎస్ పాలనలో ఒక్క పాలసీని తేలే
- కాంగ్రెస్ పాలనలో చేసినన్నీ పాలసీలు ఎవరూ చేయలే : సీఎం రేవంత్‌రెడ్డి

మాజీ సీఎం కేసీఆర్ చర్చకు రాకుండా గవర్నర్ ప్రసంగానికి వస్తే ఏం లాభమని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఒకవేళ చర్చకు వస్తే వారే చేసిన తప్పులేంటే వివరించే అవకాశం ఉంటుందని.. తద్వారా ప్రజలకు తెలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. చర్చకు రాకుండా గవర్నర్ ప్రసంగానికి వస్తే అర్థం ఏంటని ప్రశ్నించారు. కేసీఆర్ వ్యవహార శైలిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెప్పుకొచ్చారు.



## ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటున్నాం

- అందుకే ఆ ముగ్గురికి ఎమ్మెల్సీ పదవులు ఇచ్చాం
- గాంధీ కుటుంబంతో నాకుమంచి అనుబంధం..
- దానిని ఎవరి కోసమో నిరూపించుకోవాల్సిన అవసరం లేదు : సీఎం రేవంత్‌రెడ్డి

వివరాలు 2లో..

## భారతీయ సంస్కృతిలో అనేక పండుగలు

- కృష్ణుడికి డోలోత్సవ వేడుక !
- హోళీ పండగకు రకరకాల ఆచారాలు
- రంగులు చల్లుకోవడంలో ఆనందం
- కృత్రిమ రంగులకు దూరంగా ఉంటే మేలు
- కామదహనంపై తమిళుల వింత ఆచారం
- మధురలో ప్రత్యేక పూజలు
- హోళీ పండగకు ప్రత్యేక స్థానం
- వసంతాగమన సూచిక

4లో..

## కొందరు నాయకులతో

# పార్టీకి భారీగా నష్టం

- ఎంపీలు, ఎమ్మెల్సీ తీరుపై బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖ విడుదల
- వారు బయటకుపోతే తప్పితే రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాదు
- రాజాసింగ్ లేఖపై సర్వత్రా చర్చ



- పెరుగుతున్న వలసలకు అనుగుణంగా సౌకర్యాలు కల్పించండి
- వేసవిలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ప్రణాళికలు చేసుకోండి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

## ఐటీ, పరిశ్రమల శాఖ తెలంగాణ

# ఇమేజ్‌ను పెంచింది

### రాష్ట్రానికి హైదరాబాద్ తలమానికం

హైదరాబాద్, మార్చి13(నినాదం):

ఐటీ, పరిశ్రమల శాఖ సంవత్సర కాలంగా రకరకాల సమ్మిట్స్ నిర్వహించి భారీగా పెట్టుబడులు సాధించి తెలంగాణ రాష్ట్ర ఇమేజ్ ను పెంచిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం ప్రజాభవన్లో ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్, పట్టణాభివృద్ధి, ఇంధన శాఖల ప్రీ బడ్జెట్ సమావేశాలు జరిగాయి. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి డిప్యూటీ సీఎం ఐటీ, పరిశ్రమల శాఖ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్వహణ బాధ్యతలు కార్పొరేట్ సంస్థలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని ప్రతి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్వాణ బాధ్యతను ఒక్కో కార్పొరేట్ కంపెనీకి CSR నిధులు భాగంగా అప్పగిస్తామని పరిశ్రమల శాఖ అధికారులు డిప్యూటీ సీఎంకు వివరించారు.

▸▸తరువాయి2లో

## మరోమారు ప్రయోగం

# విఫలం

### - సునీతా విలియమ్స్‌కు విషమ పరీక్ష



వాషింగ్టన్, నినాదం: అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన భారత అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్‌కు మరోసారి నిరాశే ఎదురయింది. తొమ్మిది నెలలుగా ఐఎస్ఎస్‌లో ఉంటున్న ఆమె భూమి మీదికి రావడం మరింత ఆలస్యమయ్యేలా ఉంది. 4లో



## అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద

# మాటల యుద్ధం

- బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకుల విమర్శలు, ప్రతివిమర్శలు
- సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై బీఆర్ఎస్ మండిపాటు
- సీఎం క్షమాపణలు చెప్పాలని డిమాండ్

▸▸వివరాలు2లో


# జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్





## స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు..

- సమావేశాలు ముగిసేవరకు వేటు
- జగదీశ్‌రెడ్డి తీరుపై మండిపడ్డ మంత్రులు
- దళిత స్పీకర్‌ను అవమానించడం దారుణమన్న సీతక్క
- ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని డిమాండ్



ఉద్దేశ్యపూర్వకంగా సస్పెండ్ చేశారు

మీడియా పాయింట్ వద్ద కెటిఆర్ ఆరోపణ

హైదరాబాద్, నినాదం:

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి శాసనసభ నుంచి సస్పెండ్ అయ్యారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకు జగదీష్ రెడ్డిని సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తెలిపారు. సస్పెండ్ అయిన సభ్యుడిని సభ నుంచి బయటకు పంపాలని స్పీకర్ ఆదేశించారు. కాగా.. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై జగదీష్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సభలో గందరగోళం సృష్టించాయి. 'మీరు మేము ఎన్నకుంటేనే స్పీకర్ అయ్యారు. సభ మీ ఒక్కరిదీ కాదు ` సభ అందరదీ' అని స్పీకర్‌ను ఉద్దేశించి జగదీష్ రెడ్డి అన్నారు. దీనిపై కాంగ్రెస్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. అంతకు ముందు జగదీష్ వ్యాఖ్యలపై శాసనసభలో వాడీవేడీ చర్చ జరిగింది. సభ లోపల, బయట స్పీకర్ నిర్ణయాన్ని ప్రశ్నించే అధికారం ఎవరికీ లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

2లో..



జగదీశ్‌రెడ్డిని ఉద్దేశపూర్వకంగా సభ నుంచి సస్పెండ్ చేశారని మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ తర్వాత భారాస ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. స్పీకర్ పట్ల జగదీశ్‌రెడ్డి అగౌరవంగా మాట్లాడలేదు. అనని మాటను అన్నట్టుగా చిత్రీకరించారు. నిబంధనలకు విరుద్ధంగా సభలో ఏమీ మాట్లాడకపోయినా.. ఈ సమావేశాలు పూర్తయ్యే వరకు ఆయన్ను సస్పెండ్ చేయడం దారుణం అన్నారు.

# నినాదంతో ఉద్యోగం...!



**మొదటిపేజీ తరువాయి**

2024 అక్టోబర్ 5న "పరీక్షలు సరే ఫలితాలేవీ" అనే శీర్షికన కథనం ప్రచురితం చేయగా స్పందించిన ప్రభుత్వం అక్టోబర్ 23న తుది ఫలితాలను విడుదల చేసింది. ఫలితాలు విడుదల చేసిన ప్రభుత్వం అభ్యర్థులకు నియామకపు పత్రాలు మాత్రం అందించలేదు. దీంతో మళ్లీ ఆ సమస్యపై కథనం ప్రచురితం చేయగా ఫిబ్రవరి 19న జేఎల్ అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేశారు. పత్రాలు ఇచ్చినా అలాట్‌మెంట్ కాపీలు అందజేయక పోవడంపై అభ్యర్థులు ఆందోళ ణబాట పట్టిన విషయాన్ని మళ్లీ ప్రచురితం చేయడంతో ఎట్టకేలకు ఆయా కళాశాలలకు అటాచ్ చేస్తూ ఆర్డర్ కాపీలను రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా అభ్యర్థులకు అందజేశారు.

## రుణపడి ఉంటాం

**- సభావట్ శివశంకర్, జూనియర్ లెక్చరర్**



ఏడాదిన్నరగా జూనియర్ లెక్చరర్ ఉద్యోగం కోసం ఎదురుచూస్తూనే ఉన్నాం. గత ప్రభుత్వం నుంచి ప్రస్తుత ప్రభుత్వం వరకు తమ సమస్య పరిష్కారం కోసం ఆందోళనలు చేశాం. కానీ పరీక్షలు నిర్వహించి ఫలితాలు, నియమకపత్రాలు, ఆర్డర్ కాపీలు ఇవ్వడంలో కాలయాపన చేశారు. ఈ క్రమంలో నినాదం దినపత్రిక మా సమస్యపై గళం విప్పింది. వరుసగా మా ఆవేదనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మా సమస్యకు పరిష్కారం చూపింది. భూపాలపల్లి నుంచి ఐదుగురం జూనియర్ లెక్చరర్లుగా సెలక్ట్ అయ్యాం. ఏడాదిన్నర తర్వాత మాకు కళాశాలల్లో పోస్టులు ఇచ్చారు. మాకు చాలా సంతోషంగా ఉంది. మా బాధలను పట్టించుకుని మాకు ఉద్యోగాలు రావడంలో కృషి చేసిన నినాదం దినపత్రికకు రుణపడి ఉంటాం.

## మా కలలు నిజమైనయ్...

**రాజశేఖర్, జూనియర్ లెక్చరర్**



ఏడాదిన్నరగా మా కలలు ఎన్నడు నెరవేరుతయని ఎదురుచూస్తూనే ఉన్నం..మా కుటుంబసభ్యులు సైతం నాకు ప్రభుత్వ ఉద్యోగం ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూసిండ్లు.ఇన్నాండ్లకు నినాదం దినపత్రిక ప్రత్యేక చొరవ తీసుకుని మా ఆవేదనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లింది. ఈ క్రమంలోనే ప్రభుత్వం స్పందించి వెంటనే మాకు నియామకపు పత్రాలు అందజేసి కళాశాలలను అలాట్ చేసింది. ఏడాదిన్నర తర్వాత ప్రభుత్వ కొలువులో చేరబోతున్నందుకు చాలా సంతోషంగా ఉంది. మా కల నెరవేర్చిన నినాదం దినపత్రిక యాజమాన్యంకు ప్రత్యేక శుభాకాంక్షలు.

# దక్షిణాదిపై కేంద్ర కుట్రలను తిప్పికొడతాం



**మొదటిపేజీ తరువాయి**

ఈ క్రమంలో జేఏసీ సమావేశానికి రేవంత్ రెడ్డి రావాలని డీఎంకే ఎంపీలు కనిమొళి, రాజా, ఎన్. ఇలాంగో, కళానిధి వీరస్వామి సీఎంను కలిసి విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి.. స్టాలిన్ డీలిమిటేషన్ విషయంలో చూపిన చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. తమిళనాడులో సమావేశానికి హాజరయ్యేందుకు ఏఐసీసీ అనుమతి తీసుకుని వస్తామన్నారు. డీలిమిటేషన్ పక్రియ దక్షిణాది రాష్ట్రాలపై ప్రభావం చూపుతుందని, ఉత్తరాది రాష్ట్రాల కంటే ఎక్కువ పన్నులు చెల్లిస్తున్నాయని ఈ సందర్భంగా రేవంత్ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణలో కూడా డీలిమిటేషన్ పై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తున్నామన్నారు. దీనికి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి కూడా రావాలని కోరుతున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో కిషన్ రెడ్డి తన అభిప్రాయాలను కేంద్ర క్యాబినెట్‌లో వినిపించాల్సిన అవసరం ఉందని రేవంత్ ప్రస్తావించారు. తెలంగాణలోని అన్ని పార్టీలు కూడా ఆ సమావేశంలో పాల్గొనాలని కోరారు. ఈ క్రమంలో డీలిమిటేషన్ పై మార్చి 22న జరుగనున్న జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశానికి ముఖ్యమంత్రికి ఆహ్వానం అందింది. తమిళనాడులో జరగనున్న ఈ సమావేశానికి పలు ప్రాంతీయ పార్టీలు హాజరై డీలిమిటేషన్ పై వారి అభిప్రాయాలను తెలియజేయనున్నాయి. ఇప్పటికే డీలిమిటేషన్ పై తమిళనాడు డీఎంకే నేతలు తమ ఆందోళనను వ్యక్తం చేశారు. ఈ పక్రియ తమ రాష్ట్రంలో ప్రజల హక్కులను హరించే దిశగా ఉందని వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో తెలంగాణ సీఎం రేవంత్ కూడా ఈ అంశంపై చర్చిస్తామన్నారు. దీంతో జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం ముఖ్యమైన చర్చలకు ఒక వేదికగా నిలిచే అవకాశం ఉంది. ఈ సమావేశంలో తెలంగాణ, తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ వంటి ప్రాంతాల ప్రగతికి సంబంధించిన నిర్ణయాలను తీసుకునేందుకు కీలక అంశంగా మారనుంది. డీలిమిటేషన్ వల్ల వచ్చే రాజకీయ పరిణామాలు, రాష్ట్రాల మధ్య సంబంధాలు, వాస్తవాలపై ప్రాధాన్యం కలిగిన అనేక అంశాలపై చర్చలు జరగనున్నాయి. అయితే ఈ భేటీకి మరికొన్ని రోజుల సమయం ఉన్న నేపథ్యంలో మరిన్ని రాష్ట్రాలు కూడా వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

**ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటున్నాం**

మేము ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలతోపాటు పార్టీలో కీలకంగా పనిచేసిన వారికి ఇచ్చిన మాటను నిబెట్టుకుంటున్నామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్లు రానివారికి అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయం చేస్తానని హామీ ఇచ్చానని.. అవన్నీ ఇప్పుడు అమలు చేస్తున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. గురువారం ఢిల్లీలో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం మాట్లాడుతూ.. పార్టీ అనుబంధ విభాగాల్లో పని చేసిన వారికి ఒకేసారి 37 కార్పొరేషన్ చైర్మన్ పదవులు ఇచ్చానన్నారు. అలాగే అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్‌కు ఎమ్మెల్సీలు ఇచ్చామన్నారు. డీసీసీ అధ్యక్షులందరికీ పదవులు ఇచ్చామని తెలిపారు. గాంధీ కుటుంబంతో తనకు అనుబంధం అంతకు మించి ఉందని.. ఫొటోలు దిగి చూపించాల్సిన అవసరం లేదన్నారు. డీలిమిటేషన్ విధానంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జానారెడ్డి నేతృత్వంలో కమిటీ వేశానన్నారు. దానికి రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిని ఆహ్వానిస్తున్నామన్నారు. తెలంగాణలో అందరి అభిప్రాయాన్ని సేకరించి ఆ తర్వాత డీఎంకే మీటింగ్‌లో తమ వైఖరి చెప్తామన్నారు. పన్నులు వసూలులో దేశంలో మొదటి స్థానంలో తెలంగాణ ఉందన్నారు. బీఆర్ఎస్ నేతలు పైశాచిక ఆనందం పొందుతున్నారని మండిపడ్డారు.

**కేసీఆర్ గవర్నర్ ప్రసంగానికి కాదు.. చర్చకు రావాలి**

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేసీఆర్ ఒక్క పాలసీ తేలేదన్నారు. తెలంగాణలో తాను చేసినన్ని పాలసీలు ఎవ్వరూ చేయలేదని పేర్కొన్నారు. నిరుద్యోగాన్ని 8.8 నుంచి 6.1 శాతానికి తగ్గించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారం చేపట్టి నాటి నుంచి రూ.2.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెలంగాణకి తెచ్చినట్లు వెల్లడిరచారు. పన్ను వసూళ్లలోనూ తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందంటూ రేవంత్ తెలిపారు. రైతుల పొలాలు ఎండిపోతుంటే, టన్నెల్?లో ప్రాణాలు పోతుంటే, ప్రజలు కష్టాల్లో ఉంటే బీఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందని, ఫొటోలు దిగి చూపించాల్సిన అవసరం లేదంటూ సీఎం రేవంత్ అన్నారు. తానేవరూ తెలికుండానే పీసీసీ, ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించారా? అంటూ ప్రతిపక్షాలను ప్రశ్నించారు. గాంధీ కుటుంబంతో తనకు వి తాను ఆరు గ్యారెంటీలు అడగడం లేదని, తెలంగాణకు ప్రధాని ప్రకటించిన రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో, మూసీ, కేంద్ర ప్రాజెక్టులు మాత్రమే అడుగుతున్నట్లు చెప్పుకొచ్చారు. మెట్రోకి క్యాబినెట్ అనుమతి వస్తే పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు చెప్పుకొచ్చారు. హైదారాబాద్ గేమ్ ఛేంజర్ మెట్రో అంటూ రేవంత్ చెప్పుకొచ్చారు.

## ఎస్ఎల్‌బీసీ వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు

**మహబూబ్‌నగర్, నినాదం:**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్‌లో సహాయక చర్యలపై డిజాస్టర్ అండ్ మేనేజ్‌మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ అరవింద్ కుమార్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సహాయక చర్యల పురోగతిని సమీక్షించి.. తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సహాయక బృందాలతో ప్రతిరోజు సమీక్ష నిర్వహిస్తూ.. ఏ రోజుకు ఆ రోజు చేయాల్సిన పనులను అధికారులు సహాయక బృందాలకు వివరిస్తున్నట్లు పేర్కొన్నారు. సహాయక బృందాలు ఎస్ఎల్‌బీసీ రెస్క్యూ ఆపరేషన్లను 24 గంటలు నిరంతరాయంగా కొనసాగిస్తున్నట్లు వివరించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ప్రదేశంలో సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని, దక్షిణ మధ్య రైల్వేకు చెందిన ప్లాస్మా కట్టర్స్, థర్మల్ కట్టర్స్ బృందాలు టన్నెల్ బోరింగ్ మిషన్ ప్లాట్‌ఫామ్‌ను కత్తిరించే పనిలో నిమగ్నమై ఉన్నట్లు వివరించారు. టన్నెల్ బోరింగ్ మిషన్ ప్లాట్‌ఫామ్ కటింగ్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, తవ్వకాలు జరుగుతున్న డీ-1, డీ-2 ప్రాంతాల్లో సింగరేణి ర్యాట్ మైనర్స్ బృందాలు నిరంతరాయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. టన్నెల్ లోపల కొనసాగుతున్న సహాయక చర్యల్లో టన్నెల్ బోరింగ్ మిషన్ భాగాలను తొలగించి లోకో ట్రైన్ ద్వారా బయటికి తరలిస్తున్నట్లు చెప్పారు. సహాయక చర్యల్లో రోబో వినియోగం తదితర పనులు కొనసాగుతున్నట్లు చెప్పారు. డీ-1, డీ-2 ప్రదేశాలకు మరోసారి కేరళకు చెందిన కడవర్ డాగ్స్ స్క్వాడ్‌లను పంపినట్లు తెలిపారు. నిరంతరాయంగా డీ-వాటరింగ్ ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. సహాయక చర్యల్లో ఆర్మీ, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీం, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, ర్యాట్ మైనర్స్, కడవర్ డాగ్స్, హైడ్రా, అన్వి రోబోటిక్స్, బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయని.. టన్నెల్ లోపల సహాయక చర్యలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

## 15 నుంచి ఒంటిపూట బడులు

ఈ క్రమంలో హాఫ్‌డే స్కూల్స్‌పై అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు నిర్వహించాలని ఆదేశించింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటలకు మాత్రమే పాఠశాలలు కొనసాగుతాయని పేర్కొంది. ఆ తర్వాత పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం అందిస్తారని చెప్పింది. ప్రాథమిక, అప్పర్ ప్రైమరీ, హైస్కూల్, ఎయిడెడ్, ప్రైవేటు పాఠశాలకు హాఫ్ డే ఉంటుందని.. ఏప్రిల్ 23 వరకు ఒంటిపూట బడులు కొనసాగుతాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఇక పదో తరగతి వార్షిక పరీక్షలు జరిగే పాఠశాల్లో మాత్రం తరగతులు మధ్యాహ్నం ఒంటిగంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు పని చేస్తాయని పేర్కొంది. ఈ మేరకు పాఠశాల విద్య ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, జిల్లా విద్యాశాఖ అధికారులు ఉత్తర్వులను తెలియజేయడంతో పాటు అమలును స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్ట్ ఆదేశించారు.

## కొందరు నాయకులతో పార్టీకి భారీగా నష్టం

హైదరాబాద్ :



పార్టీలో కొంతమంది ఎంపీలు, ఎమ్మెల్యేలను టార్గెట్ చేస్తూ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ లేఖను రిలీజ్ చేశారు. తెలంగాణలో ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వ ముఖ్యమంత్రితో కొందరు నేతలు రహస్య సమావేశాలు పెట్టుకుంటున్నారని ఆరోపించారు. ఇలాంటి మీటింగ్లు పెట్టుకుంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఎప్పుడు వస్తుందని ప్రశ్నించారు. కేంద్ర అధికారులు గమనించాలన్నారు. తెలంగాణ హిందూ సేఫ్‌గా ఉండాలంటే తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం రావాలన్నారు. బీజేపీ గవర్నమెంట్ రావాలంటే పాత సామాను బీజేపీ నుంచి బయటికి వెళ్లి పోవాలన్నారు. కేంద్ర అధికారులు దీనిపైన ఆలోచన చేయాలని కోరారు. ఇది నా పార్టీ.. నా అయ్యా పార్టీ అనేవాళ్లు తెలంగాణలో చాలామంది ఉన్నారన్నారు. వాళ్లని రిటైర్ చేస్తేనే తెలంగాణలో బీజేపీకి మంచి రోజులు వస్తాయన్నారు. ఇది తాను కాదు ప్రతి ఒక్క బీజేపీ సీనియర్ అధికారులు, కార్యకర్తలు ఇదే అనుకుంటున్నారని లేఖలో రాజాసింగ్ పేర్కొన్నారు. గతంలో కూడా బీజేపీని ఒకే సామాజిక వర్గానికి వ్యక్తులు శాసిస్తున్నారని, రాష్ట్ర నాయకత్వం అంతా కూడా రెడ్డి సామాజిక వర్గం చేతిలో ఉందంటూ బాహాటంగానే వ్యాఖ్యలు చేశారు. బీజేపీఎల్పీ నేతగా ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని హోదాలో కిషన్ రెడ్డి ఒకే సామాజికవర్గానికి చెందిన వ్యక్తులు ఉన్నట్లు అప్పట్లోనే రాజాసింగ్ లేఖ రాశారు. దీనిపై బీజేపీ జాతీయ నాయకత్వం పునరాలోచనలో పడినట్లు తెలుస్తోంది. అలాగే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు పార్టీలో సముచిత స్థానం ఇస్తే కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ధీటుగా ఎదిగే అవకాశం ఉంటుందని నెలరోజుల క్రితం రాజాసింగ్ విడుదల చేసి లేఖ కూడా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే.

## జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్

ఏకవచనంతో స్పీకర్‌పై మాట్లాడటం బాధాకరమన్నారు. స్పీకర్‌ను అవమానించకుండా ఆదర్శంగా నిర్ణయం తీసుకోవాలని మంత్రి కోరారు. ఈ అంశాన్ని ఎథిక్స్ కమిటీకి అప్పగించాలని.. అప్పటి వరకు ఈ సేషన్ మొత్తం ఆ సభ్యున్ని సస్పెండ్ చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఈరోజు సభ్యుడు మాట్లాడిన భాష అత్యంత అవమానకరమన్నారు. ఒక దళితజాతి బిడ్డ స్పీకర్‌గా మాట్లాడటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని.. స్పీకర్‌ను టార్గెట్ చేయడం బాధాకరమన్నారు. ఆ సభ్యుని సభ్యత్వాన్ని రద్దు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. జగదీష్ రెడ్డి మాట్లాడిన తీరు జుగుప్సాకరంగా ఉందన్నారు. బలహీన వర్గాలు ఇప్పుడిప్పుడే ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని చెప్పుకొచ్చారు. తమ ప్రభుత్వం వచ్చాక... బీఆర్ఎస్ అడిగినన్ని సార్లు అవకాశం ఇచ్చారన్నారు. జగదీష్ రెడ్డి అత్యంత అవమానకరంగా మాట్లాడారని మండిపడ్డారు. మీకు మీకు అని మాట్లాడడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. గవర్నర్‌ను పట్టుకుని కాంగ్రెస్ కార్యకర్త అని ఎలా అంటారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో గవర్నర్ మాట్లాడిరది.. తమ ప్రభుత్వ విధానం అని కేసీఆర్ సభలో చెప్పలేదా అని నిలదీశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్‌ను దారుణంగా అవమానించారన్నారు. జగదీష్ రెడ్డి సభ్యత్వం రద్దు చేయాలని స్పీకర్‌ను కోరుతున్నాని మంత్రి సీతక్క తెలిపారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. టీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు గవర్నర్ ప్రసంగం సందర్భంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సంపత్‌లను సస్పెండ్ చేశారన్నారు. పార్లమెంట్‌లో టీఎంసీ సభ్యుడు ప్రవర్తన సరిగా లేనందున సస్పెండ్ చేశారని గుర్తుచేశారు. జగదీష్ రెడ్డిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, ఎథిక్స్ కమిటీకి రెఫర్ చేయాలని మంత్రి కోమటిరెడ్డి పేర్కొన్నారు. సభ్యులు చర్చ అనంతరం జగదీష్ రెడ్డిని సభ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ ప్రకటించారు.అయితే సభలో మాట్లాడే అవకాశం ఇవ్వాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కోరగా.. అందుకు స్పీకర్ అనుమతి ఇవ్వకపోవడంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలను సభ నుంచి బయటకు వచ్చేశారు. సస్పెండ్ అనంతరం బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో కూర్చున్న జగదీష్ రెడ్డిని అసెంబ్లీ ప్రాంగణం నుంచి బయటకు వెళ్లాలని చీఫ్ మార్షల్ కోరారు. అయితే సభా వ్యవహారాల నుంచి మాత్రమే సస్పెండ్ చేశారని చీఫ్ మార్షల్‌తో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు వాదించారు. ఏ రూల్ ప్రకారం బయటికి పంపాలని చూస్తున్నారని అడిగి రావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే చెప్పారు. దీంతో చీఫ్ మార్షల్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.

## ఉద్దేశ్యపూర్వకంగా సస్పెండ్ చేశారు

**హైదరాబాద్, నినాదం:**

జగదీశ్‌రెడ్డిని ఉద్దేశపూర్వకంగా సభ నుంచి సస్పెండ్ చేశారని మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. జగదీశ్‌రెడ్డి సస్పెన్షన్ తర్వాత భారాస ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ...స్పీకర్ పట్ల జగదీశ్‌రెడ్డి అగౌరవంగా మాట్లాడలేదు. అనని మాటను అన్నట్టుగా చిత్రీకరించారు. నిబంధనలకు విరుద్ధంగా సభలో ఏమీ మాట్లాడకపోయినా.. ఈ సమావేశాలు పూర్తయ్యే వరకు ఆయన్ను సస్పెండ్ చేయడం దారుణం అన్నారు. స్పీకర్ పట్ల ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని, తాను చేసిన తప్పేంటని వివరణ అడిగే అవకాశం కూడా జగదీశ్‌రెడ్డికి ఇవ్వలేదు. స్పీకర్ బాధపడి ఉంటే విచారం వ్యక్తం చేయాలని, సభ సజావుగా జరిగేందుకు సహకరించాలని ఆదేశించాలన్నారు. ఇదే విషయాన్ని స్పీకర్, మంత్రి శ్రీధర్‌బాబుకు స్పష్టంగా చెప్పాం. భవిష్యత్‌లో తగిన మూల్యం చెల్లించుకుంటారని కేటీఆర్ అన్నారు.

## ఐటీ, పరిశ్రమల శాఖ తెలంగాణ ఇమేజ్‌ను పెంచింది

భారీ పరిశ్రమలకు ఇవ్వాల్సిన ప్రోత్సాకాలను దశలవారీగా విడుదల చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్రంలో మెగా లెదర్ పార్కులు, మినీ లెదర్ పార్కుల ప్రగతిని సమీక్షించారు. లెదర్ పార్కులకు కేటాయించిన స్థలాలు ఆక్రమణలకు గురి కాకుండా విలువైన స్థలాలను కాపాడాలని అధికారులను మంత్రులు ఆదేశించారు. మూడవ శ్రేణి పట్టణాలకు ఐటీ టవర్స్ విస్తరణ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్రానికి హైదరాబాద్ తలమానికం అందుకు అనుగుణంగా మహానగరం అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకుని, ప్రగతిలో ఉన్న పనులను వేగంగా పూర్తి చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాష్ట్ర నలుమూలల నుంచి ఉపాధి, పెట్టుబడుల దృష్ట్యా పెద్ద ఎత్తున ప్రతి ఏటా వలసలు పెరుగుతున్నాయి అందుకు అనుగుణంగా రహదారులు, విద్యుత్తు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మున్సిపల్, పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి ఆ మేరకు నిధులు కేటాయిస్తామని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తే పట్టణీకరణ వేగవంతం అవుతుందన్నారు. రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు చేపట్టాలని తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తామని తెలిపారు. గ్రీన్ పవర్ కు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఇంధన శాఖ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. సప్లై కాస్ట్ తగ్గించుకోవాలని, రెప్పపాటు కూడా కరెంటు అంతరాయం లేకుండా చూసుకోవాలి, వేసవిలో పంటలు ఎండిపోకుండా విద్యుత్ ఉన్నత అధికారులు నిత్యం పర్యవేక్షణ చేయాలని తెలిపారు. వేసవి నేపథ్యంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా విద్యుత్ డిమాండ్ పెరుగుతుంది, అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని తెలిపారు. . సమావేశాల్లో స్పెషల్ చీఫ్ సెక్రటరీలు రామకృష్ణారావు, జయేష్ రంజన్, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్, ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ మార్ సుల్తాన్య, ట్రాన్స్కో సిఎండి కృష్ణ భాస్కర్, పరిశ్రమల శాఖ అధికారులు విష్ణువర్ధన్ రెడ్డి, మెట్రో వాటర్ వర్క్స్ ఎండి అశోక్ రె పాల్గొన్నారు.



# అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాటల యుద్ధం

**హైదరాబాద్, నినాదం:**

అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం నడిచింది. స్టేచర్ అంశంపై ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేతలు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. రేవంత్ రెడ్డిపై ఇష్టానుసారంగా మాట్లాడితే సహించేది లేదంటూ హస్తం నేతలు హెచ్చరికలు జారీ చేశారు. సీఎం రాష్ట్రానికి పెద్దన్న లాంటి వారని కాంగ్రెస్ నేతలు తెలుపగా.. రేవంత్ రెడ్డిని పిచ్చికుక్కలతో పోల్చారు బీఆర్ఎస్ శ్రేణులు. ఇంతకీ అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎవరెవరు ఏం మాట్లాడాలో ఇప్పుడు చూద్దాం.

**కేటీఆర్ హుందగా మాట్లాడాలి : ఆది శ్రీనివాస్**

కేటీఆర్ హుందగా మాట్లాడాలని రాజకీయాల్లో హుందగా నడుచుకుంటేనే బాగుంటుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. స్టేచర్ గురించి ముందు మాట్లాడిరది కేటీఆర్ అని.. సీఎం పదవి కంటే స్టేచర్ ఇంకేమైనా ఉంటుందా అని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. ‘‘కేటీఆర్ మీకు నాయకుడు కావొచ్చు కానీ సీఎం రాష్ట్రానికి పెద్దన్న లాంటి వారన్నారు. తెలంగాణలో సీఎం పదవి కంటే ఇంకేమి స్టేచర్ ఉండదని స్పష్టం చేశారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హితవుపలికారు. కేసీఆర్ కుటుంబంలో నలుగురు పదవులు తీసుకొని వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. అందుకే ప్రజలు మీ స్టేచర్‌ను దింపి... సీఎంగా రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారన్నారు. ‘హరీష్ రావు మీ నోరును అదుపులో పెట్టుకోండి. ఇష్టనుసారంగా మాట్లాడితే ఇక్కడ ఎవరు చూసుకుంటూ ఊరుకోరు.. 10 ఏళ్లు పందికొక్కులాగా రాష్ట్రాన్ని దోచుకున్న మీరు మాట్లాడుతున్నారా. ఈ రోజు 18 గంటలు కష్టపడి సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు జాగ్రత్తగా మాట్లాడాలి’’ అని ఆది శ్రీనివాస్ హెచ్చరించారు.

**సీఎంను అగౌరవపర్చే విధంగా హరీష్‌రావు మాటలు : బీర్ల ఐలయ్య**

హరీష్‌రావు ముఖ్యమంత్రి కుర్చీని అగౌరవపరిచే విధంగా మాట్లాడుతున్నారని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న గవర్నర్ ప్రసంగం అడ్డుకునే ప్రయత్నం చేశారని.. తెలంగాణ ప్రజానీకం గమనిస్తోందని తెలిపారు. ప్రజా ప్రతినిధుల్లా కాకుండా పందికొక్కుల్లా వ్యవహరిస్తున్నారంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యం, గవర్నర్, ముఖ్యమంత్రి అంటే బీఆర్ఎస్‌కు విలువలేదన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిని నిలబెట్టే స్థాయి లేని వారు ముఖ్యమంత్రి గురించి మాట్లాడుతున్నారంటూ మండిపడ్డారు.



**సీఎం పదవి పరువుతీస్తున్న రేవంత్ : పాడి కౌశిక్ రెడ్డి**

ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతూ సీఎం పదవి రేవంత్ రెడ్డి తీస్తున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి అన్నారు. ఇలానే మాట్లాడితే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగాన్ని ఇబ్బందులు పెడుతోందన్నారు. 4వేల పెన్షన్ వస్తుంది అనుకుంటే ఇప్పుడు 4 ఎకరాల పంట ఎండిపోతుంది అనుకోలేదని చిన్నపిల్లవాడు చెప్తుంటే గుండె తరుక్కుపోతుందన్నారు. పంటలు ఎండిపోతుంటే కనీసం నీళ్లు ఇవ్వలేని దుస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని విమర్శించారు. కేసీఆర్ హయాంలో వచ్చిన కరెంటు, రైతుబంధు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కేసీఆర్ మీద ఉన్న కక్ష్యతోనే పంటలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎండబెడుతోందన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో పంటలు ఎండిపోయి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నీళ్లు వదలకపోతే రైతులను తీసుకొని తాను రోడ్డెక్కుతా అని హెచ్చరించారు.

**రేవంత్ అలా మాట్లాడటం సబబు కాదు : గంగుల కమలాకర్**

తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తి పట్ల సీఎం స్థానంలో ఉన్న వ్యక్తి అలా మాట్లాడటం ఎంత వరకు కరెక్టు అని మాజీ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. ‘2009 నుంచి నేను అసెంబ్లీలో ఉన్న. వైఎస్ఆర్, రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి, కేసీఆర్ లాంటి సీఎంలను చూశాను. రేవంత్ రెడ్డి లాంటి వ్యక్తిని ముఖ్యమంత్రిగా చూస్తున్న. చంద్రబాబు నాయుడు లాంటి నేతలను చూశాం. కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి లాగా చూస్తున్నడు. కానీ మేము తెలంగాణ తెచ్చిన గొప్ప వ్యక్తిగా చూస్తున్నాం. కేసీఆర్‌ను చావాలని కోరుకుంటావా? రేవంత్ రెడ్డిని ఒక వ్యక్తిగా చూడలేదు. నిన్ను ఒక సీఎంగా చూస్తున్నాం. తెలంగాణ సీఎం అని రేవంత్ రెడ్డి అనుకుంటే పితృ సమానులైన కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలి. ఒక తండ్రిలాగా ఉన్న కేసీఆర్ చావును ఎవరు కోరుకోలేదు. తెలంగాణ సమాజానికి రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి’ అంటూ మాజీ మంత్రి గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు.

## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

### లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, అరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారి దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **12.03.2025న లాంఛనముగా స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| **1) ఆలం షేక్, తండ్రి: నిజాముద్దీన్ షేక్,** వయస్సు: 40 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి (రుచి రెస్టారెంట్), కొత్త బస్టాండ్ ఎదురుగా, జడ్చర్ల, నివాసం: ఇం.నెం. 1-220-1, కె కె నగర్, క్లబ్ రోడ్ దగ్గర, బదేపల్లి, జడ్చర్ల, మహబూబ్‌నగర్ (జిల్లా), పిన్ కోడ్: 509001. ఫోన్ నెం. 9700499183. **2) తహేర బేగం, భర్త: ఆలం షేక్,** వయస్సు: 30 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం. 1-220-1, కె కె నగర్, క్లబ్ రోడ్ దగ్గర, బదేపల్లి, జడ్చర్ల, మహబూబ్‌నగర్ (జిల్లా), పిన్ కోడ్: 509001, ఫోన్ నెం. 8919074836. **3) షేక్ జావేద్ అక్తర్, తండ్రి: షేక్ ఖాసిద్దీన్,** వయస్సు: 39 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 1-220-1, కె కె నగర్, క్లబ్ రోడ్ దగ్గర, బదేపల్లి, జడ్చర్ల, మహబూబ్‌నగర్ (జిల్లా), పిన్ కోడ్: 509001, ఫోన్ నెం. 9949520806. ...రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రూ. 38,62,726/- (రూపాయలు ముప్పై ఎనిమిది లక్షల అరవై రెండు వేల ఏడు వందల ఇరవై ఆరు మాత్రమే) |

స్థిరాస్తి యొక్క వివరణ: **MHBNRTF2301240003 - స్థిరాస్తి యొక్క వివరణ: షెడ్యూల్-1:** ఆస్తి యజమాని పేరు: **తహేర బేగం.** సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 819/2003, తేది: 23.01.2003, మహబూబ్‌నగర్ జిల్లా, జడ్చర్ల మం॥, బదేపల్లి గ్రా॥ వద్ద సర్వే నెం. 65లో 200 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 4/1 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** 15-00 అడుగుల రోడ్డు, **పడమర వైపు:** గోపాల్ యొక్క భూమి, **ఉత్తరం వైపు:** 3/1 ప్లాట్, **దక్షిణం వైపు:** సర్వే నెం. 65లో మిగిలిన భాగము.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: జడ్చర్ల
తేది: 12.03.2025
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మెయిన్ రోడ్, కోర్టు కాంప్లెక్స్ ఎదురుగా, సంగారెడ్డి

### జప్తు చేయబడిన కార్ల ఇ-వేలం

క్రింద తెలిపిన మా రుణగ్రహీతల కార్లను **"ఎక్కడ ఎలా ఉన్నదో అది అలానే"** నిబంధనపై ఇ-వేలము కొరకు ఇ-కొటేషన్లు కోరబడుచున్నవి. రుణగ్రహీతలు నెలసరి వాయిదాలు చెల్లించుటలో విఫలమైనందున బ్యాంకు వారు వాహనాలను జప్తు చేసి వాటిని **తేది : 21.03.2025**న **ఆన్‌లైన్** ద్వారా వేలం నిర్వహించబడును.

| క్ర. సం. | రుణగ్రహీత పేరు ఖాతా నెం, బ్రాంచ్ పేరు | కార్ల వివరణ, రిజిస్ట్రేషన్ నెం.లు/ మోడల్ /తిరిగిన కి.మీ.లు | రిజర్వు ధర & ధరావత్తు | వేలము సమయం | కార్ల వివరములకు సంప్ర. నెం.లు |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీ వడ్ల సుదర్శనమ్ & శ్రీమతి వడ్ల పల్లవి ఖాతా నెం.38899709806 | Maruti-Alto VXI BSVI- Petrol / **TS15EW9165**/2019/ 83,317 KM/ MA3EUA61S00F03235KK/ F8DN6255270 | రూ. 1,91,000/- / రూ. 19,100/- | మ.2.00 గం.ల నుండి మ.2.30 గం.ల వరకు | హన్విత మేనేజ్‌మెంట్ సర్వీసెస్ 9553204444 |

**ఇ-వేలము నియమ నిబంధనలు :** 1) సదరు ఇ-వేలము **"ఎక్కడ ఎలా ఉన్నదో అది అలానే" ఉన్నది ఉన్నట్లుగా అక్కడ ఏమున్నదో అదే" "ఆన్‌లైన్"** ద్వారా నిర్వహించబడును. సదరు వేలమును బ్యాంకు వారి ఆమోదిత సర్వీసు ప్రొవైడర్ వెబ్‌పోర్టల్ **https://ebkray.in (పిఎస్‌బి అలయన్స్)**పై నిర్వహించబడును. ఆన్‌లైన్ ఇ-వేలము బిడ్డు ఫారము (అనుబంధం-2, అనుబంధం-3), డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం అమ్మకము యొక్క సాధారణ నియమ నిబంధనలు కలిగిన ఇ-వేలం టెండరు పత్రము ఇ-వేలం వెబ్‌పోర్టల్ **https://ebkray.in (పిఎస్‌బి అలయన్స్)**లో లభ్యమగును. 2) అధీకృత అధికారికి తెలిసిన సమాచారము మేరకు సదరు చరాస్తిపై ఎటువంటి తాకట్టు రుణభారములు లేవు. అయినప్పటికీ ఔత్సాహిక బిడ్డర్లు చరాస్తిపై సంబంధించి వారంతటవారే ఆస్తి రుణములు, టైటిల్ మరియు క్లెయిమ్‌లు/ హక్కులు/ బకాయిలు/ చరాస్తిపై ప్రభావితమగు విషయములపై బిడ్డు దాఖలుకు పూర్వమే విచారణ చేసుకొనవలెను. ఇ-వేలము ప్రకటనకు సంబంధించి ఏవైన వివరములు లేదా ఏవైన కట్టుబాట్లతో బ్యాంకు వారికి సంబంధంలేదు. సదరు చరాస్తిపై బ్యాంకు వారికి తెలిసిన లేదా తెలియక ప్రస్తుత మరియు భవిష్యత్ రుణములతో చరాస్తులు అమ్మబడును. ఏవైన థర్డ్ పార్టీ క్లెయిమ్‌లు/ హక్కులు/ బకాయిలపై అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటార్ బాధ్యత వహించరు. 3) రిజర్వు ధరలోని 10% బయానాను **తేది : 21.03.2025న మ.12.00 గం॥లకు లేదా ఆలోగా, ebkray వ్యాలెట్‌లో చెల్లించవలెను.** విజయవంతమైన బిడ్డరు మిగిలిన మొత్తాన్ని వేలం పూర్తి అయిన వెంటనే పైన తెలిపిన ఖాతాకు చెల్లించవలెను. లేనిచో అంతకుముందే చెల్లించిన బయానా జప్తుచేయబడుతుంది మరియు బ్యాంక్ వారు సదరు చరాస్తి తిరిగి వేలం నిర్వహించుటకు హక్కు కలిగి ఉన్నారు. 4) సదరు అమ్మకము బ్యాంకుచే నిర్దేశించబడిన నిబంధనలు/ షరతులకు లోబడి యుండును మరియు ఎటువంటి కారణము తెలుపకనే ఏదేని/ అన్ని ఆఫర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకుకు పూర్తి హక్కులు కలవు. 5) ఏ కారణములు తెలుపకుండా విజయవంతమైన బిడ్డరును ప్రకటించే ముందు ఎప్పుడైన వేలం ప్రక్రియ/ టెండరును రద్దు చేసే స్వేచ్ఛ బ్యాంకు కలిగి ఉంది. 6) విజయవంతమైన బిడ్డర్లకు వారి పేరున అన్ని అవసరమైన పత్రములతో అతని పేరున బ్యాంకు ద్వారా వాహనము బదిలీ చేయబడును. 7) **తేది: 19.03.2025 & 20.03.2025న వాహనమును ప్రదర్శింపబడును.** 8) రిజర్వు ధర రూ. 5,00,000/-లకు పైవరకు ఉంటే బిడ్డు పెంపుదల రూ. 2,000/-గా ఉండును. 9) ప్రతి 5 ని॥లకు ఒక్కసారి అపరిమిత పొడిగింపుతో వేలము వ్యవధి అర్ధగంట ఉండును. 10) దాఖలు/ పాల్గొనుట కొరకు అభ్యర్థన అప్‌లోడింగ్ కొరకు/KYC డాక్యుమెంట్లు/ EMD చెల్లింపు నిరూపన వగైరా కొరకు తేది మరియు సమయం: **21.03.2025న మ.12.00 గం॥లలోగా.**

తేది: 13.03.2025
సం/- అధీకృత అధికారి



## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హోమ్ లోన్ సెంటర్- కోకాపేట్ (64628), అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, గ్రౌండ్ ఫ్లోర్, అపర్ణ సెరెనె పార్క్ ప్రక్కన, ఎస్‌బిఐ నిరీక్షణ్ భవన్ వెనుకవైపు, గచ్చిబౌలి, హైదరాబాద్-500019.

### జప్తు చేయబడిన కార్ల ఇ-వేలం


క్రింద తెలిపిన మా రుణగ్రహీతల కార్లను **"ఎక్కడ ఎలా ఉన్నదో అది అలానే"** నిబంధనపై ఇ-వేలము కొరకు ఇ-కొటేషన్లు కోరబడుచున్నవి. రుణగ్రహీతలు నెలసరి వాయిదాలు చెల్లించుటలో విఫలమైనందున బ్యాంకు వారు వాహనాలను జప్తు చేసి వాటిని **తేది : 21.03.2025**న **ఆన్‌లైన్** ద్వారా వేలం నిర్వహించబడును.

| క్ర. సం. | రుణగ్రహీత పేరు ఖాతా నెం., బ్రాంచ్ పేరు | కార్ల వివరణ, రిజిస్ట్రేషన్ నెం.లు/ మోడల్ /తిరిగిన కి.మీ.లు | రిజర్వు ధర & ధరావత్తు | వేలము సమయం | కార్ల వివరములకు సంప్ర. నెం.లు |
|---|---|---|---|---|---|
| 1 | శ్రీ గౌతమ్ భవిరిశెట్టి A/c No: 39530659574 | TATA NEXON XZ+ (O) 1.5 RTQ BS6 BSVI-DIESEL / **TS08HE3146**-2020/ 50,309 KM/ MAT627143LLG14123/ 1.5CR05FZXW02393 | రూ. 5,80,000/- / రూ. 58,000/- | మ.2.00 గం.ల నుండి మ.2.30 గం.ల వరకు | హన్విత మేనేజ్‌మెంట్ సర్వీసెస్ 9553204444 |
| 2 | శ్రీ నాచారయ్య బెల్లంకొండ A/c No: 38790980972 | MARUTI-ALTO VXI BSVI- Petrol / **TS15EZ6340**-2019 / 56,747 Kms / MA3EUA61S00E94003JK / F8DN6247034 | రూ. 1,80,000/- / రూ. 18,000/- | మ.2.00 గం.ల నుండి మ.2.30 గం.ల వరకు | హన్విత మేనేజ్‌మెంట్ సర్వీసెస్ 9553204444 |


**ఇ-వేలము నియమ నిబంధనలు :** 1) సదరు ఇ-వేలము **"ఎక్కడ ఎలా ఉన్నదో అది అలానే" ఉన్నది ఉన్నట్లుగా అక్కడ ఏమున్నదో అదే" "ఆన్‌లైన్"** ద్వారా నిర్వహించబడును. సదరు వేలమును బ్యాంకు వారి ఆమోదిత సర్వీసు ప్రొవైడర్ వెబ్‌పోర్టల్ **https://ebkray.in (పిఎస్‌బి అలయన్స్)**పై నిర్వహించబడును. ఆన్‌లైన్ ఇ-వేలము బిడ్డు ఫారము (అనుబంధం-2, అనుబంధం-3), డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం అమ్మకము యొక్క సాధారణ నియమ నిబంధనలు కలిగిన ఇ-వేలం టెండరు పత్రము ఇ-వేలం వెబ్‌పోర్టల్ **https://ebkray.in (పిఎస్‌బి అలయన్స్)**లో లభ్యమగును. 2) అధీకృత అధికారికి తెలిసిన సమాచారము మేరకు సదరు చరాస్తిపై ఎటువంటి తాకట్టు రుణభారములు లేవు. అయినప్పటికీ ఔత్సాహిక బిడ్డర్లు చరాస్తిపై సంబంధించి వారంతటవారే ఆస్తి రుణములు, టైటిల్ మరియు క్లెయిమ్‌లు/ హక్కులు/ బకాయిలు/ చరాస్తిపై ప్రభావితమగు విషయములపై బిడ్డు దాఖలుకు పూర్వమే విచారణ చేసుకొనవలెను. ఇ-వేలము ప్రకటనకు సంబంధించి ఏవైన వివరములు లేదా ఏవైన కట్టుబాట్లతో బ్యాంకు వారికి సంబంధంలేదు. సదరు చరాస్తిపై బ్యాంకు వారికి తెలిసిన లేదా తెలియక ప్రస్తుత మరియు భవిష్యత్ రుణములతో చరాస్తులు అమ్మబడును. ఏవైన థర్డ్ పార్టీ క్లెయిమ్‌లు/ హక్కులు/ బకాయిలపై అధీకృత అధికారి/ సెక్యూర్డ్ క్రెడిటార్ బాధ్యత వహించరు. 3) రిజర్వు ధరలోని 10% బయానాను **తేది : 21.03.2025న మ.12.00 గం॥లకు లేదా ఆలోగా, ebkray వ్యాలెట్‌లో చెల్లించవలెను.** విజయవంతమైన బిడ్డరు మిగిలిన మొత్తాన్ని వేలం పూర్తి అయిన వెంటనే పైన తెలిపిన ఖాతాకు చెల్లించవలెను. లేనిచో అంతకుముందే చెల్లించిన బయానా జప్తుచేయబడుతుంది మరియు బ్యాంక్ వారు సదరు చరాస్తి తిరిగి వేలం నిర్వహించుటకు హక్కు కలిగి ఉన్నారు. 4) సదరు అమ్మకము బ్యాంకుచే నిర్దేశించబడిన నిబంధనలు/ షరతులకు లోబడి యుండును మరియు ఎటువంటి కారణము తెలుపకనే ఏదేని/ అన్ని ఆఫర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకుకు పూర్తి హక్కులు కలవు. 5) ఏ కారణములు తెలుపకుండా విజయవంతమైన బిడ్డరును ప్రకటించే ముందు ఎప్పుడైన వేలం ప్రక్రియ/ టెండరును రద్దు చేసే స్వేచ్ఛ బ్యాంకు కలిగి ఉంది. 6) విజయవంతమైన బిడ్డర్లకు వారి పేరున అన్ని అవసరమైన పత్రములతో అతని పేరున బ్యాంకు ద్వారా వాహనము బదిలీ చేయబడును. 7) **తేది: 19.03.2025 & 20.03.2025న వాహనమును ప్రదర్శింపబడును.** 8) రిజర్వు ధర రూ. 5,00,000/-లకు పైవరకు ఉంటే బిడ్డు పెంపుదల రూ. 2,000/-గా మరియు రిజర్వు ధర రూ.5,00,000/-గా ఉంటే రూ.5,000/-గా ఉండును. 9) ప్రతి 5 ని॥లకు ఒక్కసారి అపరిమిత పొడిగింపుతో వేలము వ్యవధి అర్ధగంట ఉండును. 10) దాఖలు/ పాల్గొనుట కొరకు అభ్యర్థన అప్‌లోడింగ్ కొరకు/KYC డాక్యుమెంట్లు/ EMD చెల్లింపు నిరూపన వగైరా కొరకు తేది మరియు సమయం: **21.03.2025న మ.12.00 గం॥లలోగా.**

తేది: 13.03.2025

# విరించి పీపుల్స్ హాస్పిటల్‌లో
# ప్రపంచ కిడ్నీ దినోత్సవం





హైదరాబాద్, మార్చి 13, ( నినాదం న్యూస్): విరించి పీపుల్స్ హాస్పిటల్ ప్రపంచ కిడ్నీ దినోత్సవాన్ని తమ ద్వారా చికిత్స పొందిన కుటుంబాల తో పాటూ ఒక వేడుకగా జరుపుకుంటుంది, నెఫ్రాలజీ డిపార్ట్‌మెంట్ సాధించిన మార్గదర్శక విజయాలను హైలైట్ చేస్తూ 'మీ మూత్రపిండాలు ఆరోగ్యంగా ఉన్నాయా అని ప్రశ్నించండి' హైదరాబాద్, మార్చి 13,2025 - నెఫ్రాలజీ లో రాణించ డానికి పాటించిన నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, రోగి సంరక్షణకు అనుసరించిన విశేష పద్ధతులను అందరికి తెలియచేయాలని ఆశిస్తుంది. మా నెఫ్రాలజీ విభాగం, గౌరవనీయ కన్సల్టెంట్స్ నేతృత్వంలో డాక్టర్ కె. ఎస్. నాయక్, డాక్టర్ నవీన్ కుమార్ మాట్లేవాడ మరియు డాక్టర్ రవి కుమార్, ఆధ్వర్యంలో కిడ్నీ కేర్‌లో సరియైన ప్రమాణాలను అవలంబిస్తూ మెరుగైన ఫలితాలను అంది స్తున్నారు. ఈ సంవత్సరం ప్రపంచ కిడ్నీ డే నేపథ్యం 'మీ మూత్రపిండాలు సరిగ్గా పనిచేస్తున్నాయా.. ముందస్తు జాగ్రత్తలు పాటించి, మూత్రపిండాల ఆరోగ్యాన్ని రక్షించడం'. ఈ సందర్భంగా, విరించి పీపుల్స్ హాస్పి టల్ యాజమాన్యం, అందరికీ మూత్రపిండాల ఆరోగ్య అవగాహన కల్పించి ప్రాముఖ్యత తెలియచేస్తూ, అధిక నాణ్యతగల వైద్య సేవలను అందిస్తున్నామని వ్యాఖ్యానించడం జరిగింది.

**మూత్రపిండాల రక్షణ, సంరక్షణకారి చికిత్సలు:**
మా విభాగం మూత్రపిండాల రక్షణ సంరక్షణకు దోహదపడే చికిత్సలను అందిస్తూ, రోగుల యొక్క డయాలసిస్ అవసరాన్ని ఆలస్యం చేయడానికి లేదా పూర్తిగా నివారించడానికి నిరంతర కృషి చేస్తూ, వారి జీవన నాణ్యతను మెరుగుపరుస్తుంది.

**హోమ్ డయాలసిస్, మార్గదర్శకత్వం:**
విరించి పీపుల్స్ హాస్పిటల్ పెరిటోనియల్ డయాలసిస్ (పీడి) విధానాల్లో అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా ఉంటూ, ఇంటివద్దనే డయాలసిస్ చేసుకొనే శిక్షణను అందించడం జరుగుతుంది. అంతేకాక తక్షణ, అనగా కాథెటర్ వేసిన 12 గంటలలోపే పెరిటోనియల్ డయాలసిస్ ఇంటివద్ద చేసుకొనేటందుకు దోహదపడే కార్యక్రమంలో విరించి హాస్పిటల్ ముందంజలో ఉంది. ఈ పద్ధతి జీవన విధానాన్ని మెరుగుపరుస్తుంది. ఈ వివరాలు వరల్డ్ కాంగ్రెస్ ఆఫ్ నెఫ్రాలజీ 2025 లో ప్రెసెంట్ చేయడం జరిగింది. మూత్రపిండ మార్పిడిలో, భారతదేశంలో మొదటి అంతర్జాతీయ ఇంటర్ హాస్పిటల్ స్వాప్ కిడ్నీ మార్పిడిని చేయడం ద్వారా విరించి హాస్పిటల్ చారిత్రాత్మక మైలురాయిని సాధించారు. ఈ పురోగతి విధానం అనుకూల జీవన దాతలతో బాధపడుతున్న రోగులకు మరింత సౌలభ్యం కల్పిస్తూ దాత మార్పిడిని సులభతరం చేయడానికి సహాయపడుతుంది. దేశవ్యాప్తంగా స్వాప్ మార్పిడి కార్యక్రమాన్ని రూపొందించడానికి విరించి హాస్పిటల్ ఇండియన్ సొసైటీ ఆఫ్ ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంటేషన్ (ఐసోట్) తో చురుకుగా పని చేస్తున్నాము.

**సంక్లిష్టమైన మూత్రపిండ మార్పిడి విజయాలు:**
1. అననుకూల మూత్రపిండ మార్పిడి తల్లి నుండి కొడుకు మరియు భార్య నుండి భర్తకు
2. అననుకూల మూత్రపిండ మార్పిడి బయాప్సీ-నిరూపితమైన థ్రోంబోటిక్ మైక్రోఏంజియోపతి
3. భారత దేశంలోనే మొదటి సారిగా ఒకే సమయంలో కిడ్నీ మరియు హృదయ అవయవ మార్పిడి
4. దేశంలో మొట్టమొదటి సారిగా ఒకే దాత నుండి కాలేయం, దాని తర్వాత మూత్రపిండం మార్పిడి

'ప్రపంచ కిడ్నీ దినోత్సవం రోజున, ప్రపంచ స్థాయి సేవలను అందించడంలో మా అంకితభావాన్ని మేము పునరుద్ఘాటిస్తున్నాము. మా విజయాల ఆవిష్కరణ, రోగి-కేంద్రీకృత సంరక్షణ మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి మా అంకితమైన నిబద్ధతను ప్రతిబింబిస్తాయి. విరించి పీపుల్స్ హాస్పిటల్ పరిశోధన, ఆవిష్కరణ తాదాత్మ్యతో కూడిన రోగి సంరక్షణ ద్వారా నెఫ్రాలజీని అభివృద్ధి చేయడానికి కట్టుబడి ఉంది.

## మహిళా ఎన్ఆర్ఐల కోసం
## 'బాబ్ గ్లోబల్ ఉమెన్ ఎన్ఆర్ఈ' సేవింగ్స్ ఖాతా

హైదరాబాద్, మార్చి 13, ( నినాదం న్యూస్): బ్యాంక్ ఆఫ్ బరోడా మహిళా ఎన్ఆర్ఐల కోసం ప్రత్యేకంగా "బాబ్ గ్లోబల్ ఉమెన్ ఎన్ ఆర్ ఈ ఎన్ఆర్ఓ సేవింగ్స్ ఖాతా"ను హైదరా బాద్ లో మార్చి 12, 2025న ప్రారంభిం చింది. ప్రభుత్వ రంగ బ్యాంకులలో మహిళల కోసం ప్రత్యేకంగా రూపొందించిన మొదటి ఎన్ఆర్ఐ ఖాతా ఇది. ఈ ఖాతా ద్వారా మహిళలకు అనేక ప్రత్యేక ప్రయోజనాలు అందుబాటులోకి రాను న్నాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బీనా వాహీద్ మాట్లాడుతూ, "అంతర్జా తీయ మహిళా దినోత్సవం సందర్భంగా, మహిళల ఆర్థిక స్వావలంబనకు బ్యాంక్ ఆఫ్ బరోడా కట్టుబడి ఉందన్నారు. ఈ ఖాతా ద్వారా మహిళలు తమ ఆర్థిక లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చునని ఆమె తెలిపారు. ఈ ఖాతా ద్వారా మహిళలకు లభించే ముఖ్య ప్రయోజ నాలు, 1 లక్ష రూపాయల త్రైమాసిక సగటు బ్యాలెన్స్ (క్యూఏబీ) కలిగి ఉంటే, అనేక ప్రత్యేక ప్రయోజనాలు లభించనున్నాయి. ఉచిత డెబిట్ కార్డు, విమానాశ్రయ లాంజ్ యాక్సెస్, గృహ, ఆటో రుణాలపై రాయితీ వడ్డీ రేట్లు, లాకర్ అద్దెపై 100శాతం రాయితీ, 50 లక్షల రూపాయల ఎయిర్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్, 5 లక్షల రూపాయల వ్యక్తిగత ప్రమాద బీమా అధిక వడ్డీ కోసం ఆటో స్వీప్ సౌకర్యం మొదలైనవి ఇందులో ఉన్నాయి. అంతేకాకుండా, బ్యాంక్ ఆఫ్ బరోడా "బాబ్ ప్రీమియం ఎన్ఆర్ఈ ఎన్ఆర్ఓ సేవింగ్స్ ఖాతా"ను కూడా మెరుగుపరిచింది. ఈ ఖాతా ద్వారా కూడా అనేక అదనపు ప్రయోజనాలు అందుబాటులో ఉంటాయి. ఈ ప్రత్యేక సేవింగ్స్ ఖాతాల ద్వారా మహిళా ఎన్ఆర్ఐలు తమ ఆర్థిక అవసరాలను సులభంగా తీర్చుకోవచ్చుని బ్యాంక్ ఆఫ్ బరోడా తెలిపింది.

Bank of Baroda

## సంప్రదాయ పద్ధతుల్లో హోలీ జరుపుకుందాం

**- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్) :** సంప్రదాయ పద్ధతుల్లో జరుపుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ప్రజలకు పిలుపునిచ్చారు. హెూలీ పండుగ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు ప్రజలకు పలు సూచనలు చేస్తూ సహజ సిద్ధమైన రంగులను వినియోగిస్తూ హెూలీ పండుగను ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపు కోవాలని సూచించారు. ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, హెూలీ అనంతరం యువత స్నానాల కోసం శివారు ప్రాంతాల్లోని చెరువులు, లోతట్టు ప్రాంతాలకు వెళ్ళవద్దని పేర్కొంటూ ఒక వేళ వెళ్ళాసి వస్తే తగు జాగ్రత్తలను పాటించాలని పేర్కొన్నారు. ఈ క్రమంలో నే బహిరంగ ప్రదేశాలపై, అనుమతి లేకుండా వ్యక్తులపై, మహిళలు, యువతులు, వాహనాలపై రంగులు చల్లడం బైకులపై, కార్లల్లో గుంపులుగా తిరిగి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై చర్యలు తప్ప వని హెచ్చరించారు. హెూలీ పండుగను సజావుగా జరుపు కొనేందుకు వరంగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మర పెట్రోలింగ్ ర్వహించబడుతుందని, ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిపై పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని పోలీస్ కమిషనర్ తెలిపారు

# నందనవనం పార్కు బీఆర్ఎస్ హయాంలోనే కబ్జాకు గురైంది

- కేసులకు భయపడకుండా పార్కును కాపాడింది 'కాంగ్రెస్ పార్టీనే
- మహిళలపై దాడి జరిగినా మాజీ మేయర్ కావ్య స్పందిచకపోవడం దుర్మార్గం'
- బౌన్సర్లతో పార్కుపైకి రావడం కాంగ్రెస్పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది
- కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్



**జవహర్ నగర్, మార్చి 13(నినాదం న్యూస్):** నందనవనం పార్కు బీఆర్ఎస్ హాయంలోనే కబ్జాకు గురైతే కాంగ్రెస్ పార్టీ నాయకులు కొట్లాడి కేసులకు భయపడకుండా కాపాడింది కాంగ్రెస్ పార్టీనేనని, మాజీ మంత్రి మల్లారెడ్డి ప్రోద్బలంతోనే బీఆర్ఎస్ నాయకులు కబ్జాలకు పాల్పడుతున్నారని, ఇంత జరుగుతున్న ఎమ్మెల్యే కిమ్మనకుండా ఉండటంలో ఆంతర్యమేమిటని దుయ్యబట్టారు. జవహర్ నగర్ కార్పొరేషన్ లోనిఆనంద్ నగర్ కాలనీలోని నందనవనం పార్కకబ్జా చేసేందుకు 30మంది బౌన్సర్లతో కబ్జాదారులు రావడంతో గమనించిన స్థానిక మహిళలు అడ్డుకోబోగా వారిపై దాడికి పాల్పడటాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీ కాంత్ యాదవ్ ఆధ్వర్యంలో నందనవనం పార్కులో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ మాట్లాడుతూ నందనవనం పార్కును కబ్జా చేద్దామని బౌన్సర్లు రావడంతో ప్రాణాలకు తెగించి మహిళలు అడ్డుకోబోగా వారిపై దాడి చేయడం దుర్మార్గమని, దాడికి గురైన ఆడ బిడ్డలను జవహర్ నగర్ మాజీ మేయర్ మేకల కావ్య పరామర్శించకపోవడ శోచణీయమని అన్నారు. నందనవనం పార్కకబ్జాకు ఉరికాకుండా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఆనంద నగర్ కాలనీవాసులు అధైర్య పడద్దని మనో ధైర్యం కల్పించారు. బీ ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కబ్జాలకు పాల్పడుతుంటే బి ఆర్ఎస్ పెద్దలు ఏమి చేస్తున్నారని వెంటనే పార్టీ నుంచి సస్పెండ్ చేసి తమ నిజాయితీని నిరూపించుకోవాలని తెలిపారు. నాలుగు ఏళ్లుగా నందనవనం పార్కులో ఆనంద నగర్ కాలనీవాసులు సేద తీరుతుంటే కబ్జా చేద్దామని బౌన్సర్లతో ప్రభుత్వ ప్రాపర్టీలను ధ్వంసం చేయడమే ఉంటాది ప్రశ్నించారు. మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వజ్రష్ యాదవ్ సహకారంతో పార్కును కబ్జాకు గురికాకుండా కాపాడుతామని ఇప్పటికే కాంగ్రెస్ అధినాయకత్వానికి విన్నవించామని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు వినయ్ కుమార్ మెట్టు యాదవ్ ప్రభాకర్ కాలనీవాసులు పుష్పలత ఐరమ్మ లతా జయ రత్న బాలమణి శ్వేత భవాని సరిత మౌనిక ర వీందర్ రెడ్డి సందీప్ రాంబాబు దేవేందర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## కెనరా బ్యాంక్

(భారత ప్రభుత్వ రంగ సంస్థ) Syndicate

రీజనల్ ఆఫీస్ హైదరాబాద్, సౌత్ : నెం.4-1-954, 3వ అంతస్తు, అబిడ్స్, హాలీవుడ్ ఫుట్‌వేర్ ప్రక్కన, హైదరాబాద్-500001 Ph: 8332940061. E-Mail: rohyd3rec@canarabank.com

### అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదవబడు విధంగా స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలము అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా దిగువ తెలిపిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ కుదువ పెట్టగా వాటిని కెనరా బ్యాంక్, క్రింద తెలిపిన బ్రాంచ్ యొక్క అధీకృత అధికారి నిర్మాణాత్మకంగా/ భౌతికంగా స్వాధీనము చేసుకొని, రుణగ్రహీతల నుండి కెనరా బ్యాంక్‌కు బకాయి ఉన్న మొత్తం + దానిపై లెక్కించని వడ్డీ మరియు బ్యాంక్ ఛార్జీలతో వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తులను ఎక్కడ ఎలా వుందో ఏది ఎలా వుందో, ఏదైతే ఎలా వుందో అది అలానే ప్రాతిపదికన అమ్మబడును.

**ఇ-వేలం తేది & సమయం : 29.03.2025న ఉ॥ 11.30గం॥ల నుండి మ॥ 12.30గం॥ల వరకు**
(అమ్మకం ముగిసేంత వరకు ప్రతిసారి 5 ని॥ల వ్యవధి గల అపరిమిత పొడిగింపుతో)
**బయానా డిపాజిట్‌కు ఆఖరు తేది : 28.03.2025న సా॥ 5.00గం॥లకు లేదా ఆలోగా** (portal https://ebkray.in/baanknet.com)

**ఎఎస్ రావు నగర్ బ్రాంచ్:** ఇ.నెం. 1-1262/87, తనిష్కకు ప్రక్క లైన్, శ్రీనివాస నగర్, ఎఎస్‌రావు నగర్, కాప్రా, హైదరాబాద్-500062
**రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/ తనఖాదారు(లు) ల పేరు మరియు చిరునామా : రుణగ్రహీతలు : 1. మెస్సర్స్ లార్విన్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్,** డి.నెం. 1-12-3, ఎల్ఐజి 43, నాల్గవ అంతస్తు ఎ ఎస్ రావు నగర్, హైదరాబాద్: 500062. **2. లేట్ శ్రీ కె. లక్ష్మీనరసింహ మూర్తి (తనఖాదారు & డైరెక్టర్) మరణించినందున ప్రతినిధిగా న్యాయవారసుడు కె. శ్రీనివాసమూర్తి,** ఇ.నెం. 8-8/8/6, విద్యానగర్ కాలనీ, నాగారం రోడ్, సాయిబాబా గుడి దగ్గర, దమ్మాయిగూడ, మేడ్చల్-మల్కాజిగిరి-500083. **3. శ్రీ పి కె వెంకట నరసింహాచార్యులు (డైరెక్టర్) తండ్రి పి కె తిరువెంగళాచార్యులు,** డి.నెం. 1-3-183/40/10, ఎస్‌బిఐ కాలనీ న్యూ బాకారం, గాంధీనగర్ ముషీరాబాద్, హైదరాబాద్: 500080.
**హామీదారులు: 1. లేట్ శ్రీ కె. లక్ష్మీనరసింహ మూర్తి మరణించినందున ప్రతినిధిగా చట్టబద్ధ వారసులు కె. శ్రీనివాసమూర్తి తండ్రి కె. వెంకటేశ్వర్లు,** ఇ.నెం. 8-8/8/6, విద్యానగర్ కాలనీ, నాగారం రోడ్, సాయిబాబా గుడి దగ్గర, దమ్మాయిగూడ, మేడ్చల్-మల్కాజిగిరి-500083. **2. శ్రీ పి కె వెంకట నరసింహాచార్యులు (డైరెక్టర్) తండ్రి పి కె తిరువెంగళాచార్యులు,** డి.నెం. 1-3-183/40/10, ఎస్‌బిఐ కాలనీ న్యూ బాకారం, గాంధీనగర్ ముషీరాబాద్, హైదరాబాద్: 500080.

**ఆస్తి వివరములు మరియు పూర్తి వివరణ:**
గుంటూరు జిల్లా, గుంటూరు ఉప జిల్లా పరిధిలోని మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా గుంటూరు లోని నెహ్రూనగర్ 1వ లేన్, పూర్వపు కొత్తపేట, పాత వార్డు నెం. 5, కొత్త వార్డు నెం. 12, ప్రస్తుత వార్డు నెం. 21, బ్లాక్ నెం. 1, టౌన్ సర్వే నెం. 24లో ఎస్‌వి రంగారావు విగ్రహం దగ్గర, 102.7 చ.గ.లు లేదా 85.813 చ.మీ.ల విస్తీర్ణము గల సైట్‌లో ఇ.నెం. 8-10-210తో గల ఆర్‌సిసి గృహము యావదాస్తి (సదరు ఆస్తికి లేట్ శ్రీ కె. లక్ష్మీనరసింహ మూర్తి యజమానిగా ఉన్నారు) సరిహద్దులు: సేల్ డీడ్ (6815/1996) ప్రకారం ఉత్తరం: నెహ్రూ నగర్ మెయిన్ రోడ్ 1వ లైన్- 33', దక్షిణం: వల్లెపు గురువయ్య యొక్క ఫౌండేషన్ గోడ, టైల్డ్ గృహము-32', తూర్పు: అత్తోట శ్రీరామ మూర్తి యొక్క ఇంటి గోడ-29', పడమర: ఉమ్మడి నడవ సైట్-28.6', అసలైనవి ఉత్తరం: నెహ్రూనగర్ మెయిన్ రోడ్, దక్షిణం: వల్లెపు గురువయ్య యొక్క ఫౌండేషన్ గోడ, టైల్డ్ గృహము-32', తూర్పు: అత్తోట శ్రీరామ మూర్తి ఆస్తి, పడమర: ఉమ్మడి ప్యాసేజ్.

**రిజర్వు ధర: రూ. 75,97,000/-** — **బయానా: రూ. 7,59,700/-**

ముందస్తు అనుమతితో 27.03.2025న ఉ.11.00 గం.లు మరియు మ.3.00 గం.ల మధ్య ఆస్తిని తనిఖీ చేసుకోవచ్చును.

*బ్యాంక్‌కు తెలిసినంత వరకు తాకట్టు రుణభారములు ఏమీ లేవు. సదరు ఆస్తి బ్యాంక్ యొక్క లాంఛన స్వాధీనత క్రింద కలదు

అమ్మకము యొక్క వివరమైన నియమనిబంధనల కోసం కెనరా బ్యాంక్ వారి వెబ్‌సైట్ (www.canarabank.com)లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం' లింక్‌ను రెఫర్ చేయవలెను లేదా సీనియర్ మేనేజర్ బి. రామకృష్ణ శర్మ, ఎ ఎస్ రావు నగర్ బ్రాంచ్, కెనరా బ్యాంక్, ఫోన్ నెం. 9490885218 వారిని ఏ పనిరోజునైనా కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చును మరియు ఇ-మెయిల్ ఐడి: cb13432@canarabank.com or rohyd3rec@canarabank.com

ఇతర నియమ నిబంధనలు : (ఎ) రిజర్వు ధరలో 10% బయానా మొత్తాన్ని E-వ్యాలెట్ of M/s PSB Alliance Private Limited (baanknet) పోర్టల్‌లో నేరుగా డిపాజిట్ చేయవలెను లేదా సదరు చలాన్‌లో పేర్కొన్న ఖాతా వివరాలలో RTGS/ NEFT ద్వారా బయానా డిపాజిట్ చేయుటకు దానిలో చలాన్ జనరేట్ చేయుట ద్వారా లేదా నేరుగా డిపాజిట్ చేయవలెను. (బి) M/s PSB Alliance (baanknet, మొబైల్ నెం. 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com, వెబ్‌సైట్: https://baanknet.com/ (వేలం విధానం: ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్)

తేది: 11.03.2025, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



## HINDUJA HOUSING FINANCE LIMITED

HINDUJA HOUSING FINANCE

రిజిస్టర్డ్ కార్యాలయం:27-ఎ, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032, తమిళనాడు. E-mail: auction@hindujahousingfinance.com

అనుబంధం- IV-A (రూల్ 8 (6)లోని నిబంధనను చూడండి)

### ఇ-వేలం సహిత అమ్మకం కొరకు పబ్లిక్ నోటీసు (అనుబంధం - IV-A) (రూల్ 8(6))

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "చట్టం") క్రింద హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL), కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై- 600 015 మరియు బ్రాంచ్ ఆఫీస్: 8-4-238/6 1వ అంతస్తు, హనుమాన్ నగర్, కరీంనగర్, తెలంగాణ -505001కు తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. అయితే HHF యొక్క అధీకృత అధికారి ("AO") క్రింద తెలిపిన రుణ ఖాతాలు/ప్రాస్పెక్ట్ నంబర్లలో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా దిగువ ఆస్తి/లను స్వాధీనం చేసుకున్నారు. బకాయిల మొత్తం రూ. 52,10,885/- కి సంబంధించి "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే & అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన విక్రయించెదరు. వెబ్‌సైట్: www.bankeauctions.comలో అందించబడిన ఇ-వేలం ప్లాట్‌ఫారమ్ ద్వారా దిగువ సంతకందారుచే విక్రయించబడును.

| రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు) | 30-03-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. | రిజర్వ్ ధర | ఆస్తి తనిఖీ తేదీ |
|---|---|---|---|
| 1. శ్రీ సంతోష్ కుమార్ గుండ.... రుణగ్రహీత 2. శ్రీ రామ కృష్ణ గుండ... సహ-రుణగ్రహీత. ఇం. నెం. 11-10-153, ప్లాట్ నెం. 197, ఎస్‌బిఐ కాలనీ, రోడ్ నెం.05, కల్కి నగర్, కొత్తపేట్ సరూర్‌నగర్, హైదరాబాద్, తెలంగాణ - 500035 | 52,10,885/- | రూ. 47,93,600/- | 15-03-2025 |
| | స్వాధీనం తేదీ 23-01-2025 | బయానా (ఇఎండి) రూ. 4,79,360/- | బిడ్ పెంపుదల మొత్తం రూ. 10,000/- |
| డిమాండ్ నోటీసు తేదీ మరియు మొత్తం 29.10.2024 మరియు రూ.46,94,579/- (రూపాయలు నలభై ఆరు లక్షల తొంభై నాలుగు వేల ఐదు వందల డెబ్బై తొమ్మిది మాత్రమే) | బయానా చివరి తేదీ 14-ఏప్రిల్-2025న సాయంత్రం 5 గం.ల వరకు. | | |
| | ఇ-వేలం తేదీ/సమయం: 15-ఏప్రిల్-2025న 1100 గంటలు-1300 గంటలు. | | |

స్థిరాస్తి వివరణ: పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ క్రింద రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, తట్టిఅన్నారం గ్రామం మాతుగూడ శివారు వద్ద ఉన్న సర్వే నెం. 126లో నిర్మించబడిన 2000 చ.గ.ల విస్తీర్ణము గల మొత్తం భూమిలో 42.6 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు ఒక కార్ పార్కింగ్ మరియు బాల్కనీ మరియు కామన్ ఏరియాలతో కలుపుకొని 1070 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన స్వస్తిక్ హైట్స్‌లోని మూడవ అంతస్తులోని ఫ్లాట్ నెం.305 యావదాస్తి. సరిహద్దులు: ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: కారిడార్ మరియు ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: [illegible]

[illegible] ద్వారా సేల్ సర్టిఫికెట్ జారీ చేయబడుతుంది. 19. రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు మరియు ఇతర అనుషంగిక ఛార్జీల కోసం వర్తించే చట్టపరమైన ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. 20. అధీకృత అధికారి ఎటువంటి కారణం చెప్పకుండానే ఇ-వేలం విక్రయ ప్రక్రియను వాయిదా వేయవచ్చు / రద్దు చేయవచ్చు. షెడ్యూల్ చేయబడిన ఇ-వేలం విక్రయం షెడ్యూల్ చేయబడిన విక్రయ తేదీ నుండి 30 రోజుల ముందు తదుపరి తేదీకి వాయిదా వేయబడినట్లయితే, అది సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్‌లో ప్రదర్శించబడుతుంది. 21. అధీకృత అధికారి నిర్ణయం అంతిమమైనది మరియు కట్టుబడి ఉండవలెను మరియు ప్రశ్నించుటకు వీలులేదు. 22. బిడ్‌లను సమర్పించిన అన్ని బిడ్డర్లు, ఇ-వేలం విక్రయం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి, అర్థం చేసుకున్నట్లు భావించబడతారు మరియు వాటికి కట్టుబడి ఉండాలి. 23. మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌ను సంప్రదించండి: శ్రీ టి.రాఘవ రెడ్డి, మొబైల్ నం. 9701926791 & 9701459981. 24. పైన తెలిపిన తేదీ/ప్రదేశం వద్ద వేలం అమ్మకం నిర్వహించుట గురించి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)ను అనుసరించి పై సదరు రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/తనఖాదారు/హామీదారులకు ఈ ప్రచురణ కూడా 30 (ముప్పై) రోజుల నోటీసుగా ఉంటుంది.

ప్రదేశం: తెలంగాణ, తేదీ: 14-03-2025 — సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


# స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగాలి

- నూతన రెస్టారెంట్ ను ప్రారంభించిన మాజీ ఎంపీ రంజిత్ రెడ్డి, భీమ్ భరత్



**చేవెళ్ల మార్చి13 (నినాదం న్యూస్) :** ప్రతి ఒక్కరూ స్వయం శక్తితో ఆర్థిక రంగాల్లో ఎదగాలని మాజీ పార్లమెంట్ సభ్యుడు రంజిత్ రెడ్డి నియోజవర్గం ఇంచార్జ్ బీమ్ భరత్ అన్నారు. గురువారం చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం అజీజ్ నగర్ జె బి ఐ టీ కాలేజీ ఆవరణంలో షా బాద్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నయ్య, శ్రీరామ్ నూతనంగా ఏర్పాటు చేసిన ఆద్య రెస్టారెంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ళ పార్లమెంటు మాజీ సభ్యుడు గడ్డం రంజిత్ రెడ్డి చేవెళ్ల నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమరత్ పాల్గొని, నూతన రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని రెస్టారెంట్ యజమాన్యం సాదరంగా ఆహ్వానించి శాలువాలతో సత్కరించారు. అనంతరం రెస్టారెంట్ యజమాన్యానికి వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్టమర్లకు నాణ్యమైన పరిశుభ్రమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. కస్టమర్లను మన్ననను పొందుతూ ఆర్థికంగా ఎదగాలని సూచించార. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి గారు, టీ పి సి సి కార్యదర్శులు , డైరెక్టర్స్ , వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ చైర్మన్ , ప్రజా ప్రతినిధులు రాష్ట్ర నాయకులు , పాల్గొన్న సీనియర్ నాయకులు , జిల్లా నాయకులు , మహిళా నాయకురాళ్లు , యూత్ కాంగ్రెస్ నాయకులు, అధ్యక్షులు కార్యకర్తలు అభిమానులు మాజీ సర్పంచ్ లు , మాజీ ఎంపిటిసిలు నాయకులు పాల్గొన్నారు.



# జనాభా పెరుగుదల.. దుర్మార్గపు ఆలోచన !

రాజకీయ నాయకుల ఆలోచనలు..వారి చర్యలు ఎంత ప్రమాదకరంగా ఉంటాయో తాజాగా జరుగుతున్న ఉదంతాలే నిదర్శనం. ముఖ్యంగా తమిళనాట డిఎంకె చేస్తున్న విన్యాసాలు జుగుప్సను కలిగిస్తున్నాయి. దీనికి కొన్ని రాజకీయ పార్టీలు వంతపాడుతున్నాయి. వీరి ఆలోచనలను ప్రథమంగా ప్రజలు పాతరేయాలి. హోళీ సందర్భంగా వీరి దురాలోచలనను తగలబెట్టాలి. వారి దుర్మార్గాలపై రసాయన రంగునీళ్లు చల్లాలి. అవసర మైతే ఎక్కడిక్కడే నిలదీయాలి. రాజకీయ పార్టీలు తమ స్వప్రయోజనాల కోసం ఎంతకైనా తెగిస్తారని గుర్తించాలి. ఇందులో ఒకటి నియోజకవర్గాల పునర్విభజన...మరోటి జనభా పెరుగుదల. వీటితో పాటు హిందీ వ్యతిరేకత. జనాభా పెరుగుదల గురించి రాజకీయ పార్టీలు విపరీత వ్యాఖ్యలు చేస్తున్నాయి. ఇప్పటికే జనవిస్ఫోటనంతో దేశంలో ఆకలి, దరిద్రాలను అనుభవిస్తోంది. ఉన్న జనానికే సౌకర్యలు లేవు. ఉద్యోగాలు లేవు. ఉపాధి లేదు. దేశం వీరిని భరించే స్థితిలో లేదు. ఈ సమయంలో జనాభా నియంత్రణ గురించి మాట్లాడాల్సిన రాజకీయపార్టీలు తమ సీట్ల రాజకీయ కోసం జనాభాను పెంచాలన్న ప్రతిపాదనతో వస్తున్నాయి. విజినరీ చంద్రబాబు కూడా జనాభా గురించి మాట్లాడుతున్నారు. మరి ఆయన తనయుడు ఒక్కరినే ఎందుకు కన్నారో చెప్పాలి. జనాభా కారణగా పార్లమెంట్, అసెంబ్లీ సీట్లు తగ్గుతాయన్న భయంతో జనాభా పెరగాలన్న డిమాండ్‌ను డిఎంకె చేపట్టింది. వీరీ సీట్ల కోసం జనం త్యాగాలు చేయాలి. పిల్లలను కని రోడ్డున పడేయాలి. వారేమైనా ఫర్వాలేదు. వీరికి మాత్రం సీట్లు పెరిగితే, సీట్లతో రాజకీయ పదవులను అనుభవించవచ్చు. ఇదీ వీరి రాజకీయం. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి ఉండదు. జనాభా పెరుగుదల అన్నది భారత్‌ను ఎంతగా దెబ్బతీస్తున్నదో తెలుసుకోలేని మూర్ఖ రాజకీయ నేతలు మనకు దాపురించారు. ఈ విషయాల్లో తమిళనాడులోని డిఎంకె రచ్చ చేస్తోంది.పిల్లలను కనండి అంటూ తండ్రీ కొడుకులు స్టాలిన్, ఉదయనిధులు ఢంకా బజాయిస్తున్నాయి. ఎందుకంటే మరోమారు అధికారంలోకి రావాలంటే రచ్చచేయాలి. అందుకే ఏడాది ముందునుంచే పక్కా ప్రణాళికతో రచ్చను మొదలు పెట్టారు. దానిని డిఎంకె తమిళనాడు నుంచి ఢల్లీవరకు తీసుకుని వెళ్లింది. ప్రధానంగా హిందీ వ్యతిరేకతను పరిశీలిస్తే.. ప్రజలు తమిళం తప్ప ఇతర భాషలు నేర్చుకుంటే ఎక్కడ తమ పీఠాలు కదులుతాయో అన్న భయం ముందు నుంచీ వీరికి ఉంది. తమిళనాడులో హిందీని ప్రవేశించకుండా చేయడంలో వీరి ఉద్దేశం అదే. ప్రజలు హిందీ నేర్చుకుంటే ఎక్కడ జాతీయ రాజకీయాల ప్రభావంలో పడిపోతారో అన్న భయమే వీరి హిందీ వ్యతిరేకతకు కారణం. విద్యార్థి దశ నుంచే ఇంగ్లీష్, హిందీ లాంటి భాషలు నేర్చుకుంటే దేశంతో పాటు, ప్రపంచాన్ని చుట్టి రావాచ్చు. దేశంలో సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకునే వీలుంటుంది. కానీ దీనిని వ్యతిరేకించడం ద్వారా ప్రజలను తమిళానికే పరిమితం చేయాలన్న దుర్మార్గపు ఆలోచన డిఎంకెదని చెప్పడంలో తప్పులేదు. ఎన్ని భాషలు నేర్చుకుంటే అంతమంచిదని తాజాగా రాజ్యసభ ఎంపి సుధామూర్తి చేసిన వ్యాఖ్యలు కనువిప్పు కావాలి. అలాగే ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కూడా పలు సందర్భాల్లో లోక్‌సభ వేదికగా హిందీవ్యతిరేకతపై తమిళ పార్టీలను ఏకిపారేశారు. నియోజకవర్గాల పునర్విభజనకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు ముమ్మరం చేస్తున్న కొద్దీ ఈ పక్రియపై వివాదాలు సృష్టించే పనిలో డిఎంకె పడిరది. కేవలం సీట్ల గురించి మాట్లాడితే బాగోదని జనాభా తగ్గుదల, హిందీ వివాదాన్ని డిఎంకె నెత్తికెత్తుకుంది. ఇప్పటికే 140 కోట్లు దాటిన భారత జనాభా ఇంకా పెరగాలి. సీట్లు పెరగాలి. తాము మాత్రమే అధికారంలో ఉండాలి అన్న ధోరణిలో రాజకీయ పార్టీల విన్యాసాలు ఉన్నాయి. దేశాన్ని కులాల వారీగా విభజించే పనిలో కాంగ్రెస్ పడిరది. జనాభా పేరుతో డిఎంకె, టిడిపిలు విపరీత విన్యాసాలు మొదలు పెట్టాయి. పునర్విభజన వల్ల తీవ్రంగా నష్టపోయే దక్షిణాది రాష్ట్రాలేనని ఓ పసలేని వాదనను తెరపైకి తెచ్చారు స్టాలిన్. అఖిలపక్ష భేటీకి పిలుపునిచ్చారు. అన్ని పార్టీల నేతలకు, ముఖ్యంగా దక్షిణాది నేతలకు లేఖలు రాసారు.ఈ క్రమంలో తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక ముఖ్యమంత్రులు పునర్విభజన విధివిధానాలను తప్పుబడుతూ, జనాభా ప్రాతిపదికన కాకుండా దేశ ఆర్థికాభివృద్ధిలో తమ తమ రాష్ట్రాల భాగస్వామ్యం ఆధారంగా పునర్విభజన జరగాలంటున్నారు. ఇటీవల కేంద్ర హోంమంత్రి.. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాదిన ఒక్క సీటు కూడా తగ్గదని చెప్పారు. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, రాజ్‌నాథ్ సింగ్ కూడా ఇదే చెప్పారు. అయితే వీరి బాధ ఇది కాదు. రచ్చ చేయడం ద్వారా ప్రజల్లో ఇమేజ్ పెంచుకునే ఆలోచనలో డిఎంకె ఉంది. గతంలో రాహుల్ రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని, రాజ్యాంగానికి ముప్పు వాటిల్లిందని ఊరూవాడా తిరిగారు. జనాభా ప్రాతిపదికన జరిగే పునర్విభజన వల్ల తీవ్రంగా నష్టపోయేది దక్షిణాది రాష్ట్రాలే కనుక ఇప్పటినుంచి పిల్లలను కనాలని డిఎంకె ఇచ్చిన పిలుపును టిడిపి కూడా అందుకుంది. ఎపిలో ఉన్న వనరులతో అభిశృద్ధి చేయలేక గతంలోనే జగన్ చతికిల పడ్డారు. ఉన్న డబ్బును పెన్షన్లకే వెచ్చిస్తున్నారు. ఇదే పెద్ద పానా విజయంగా ప్రచారం చేసుకుంటున్నారు. ఈ దశలో జనాభా పెంచాలని చంద్రబాబు లాంటి విజినరీనేత మాట్లాడడం ఆశ్చర్యంగా ఉంది. జనాభా ప్రాతిపదికన ఓ సీటు తగ్గితే కొంపలేం మునుగుతాయి. కుటుంబ నియంత్రణపై గతంలో దక్షిణాది రాష్ట్రాలు చేసిన కృషి వల్ల జనాభా తగ్గిందని అంటున్నారు. ఇదే నిజమైతే..ఉత్తరాదిలో కూడా ఇలాగే చేయాలని డిమాండ్ చేయాలి. ఉత్తరాదిలో కూడా జనాభా నియంత్రణ చర్యలకు చంద్రబాబు సూచనలు చేయవచ్చు. కుటుంబ నియంత్రణపై కేంద్రంలోని పెద్దలు గతంలో ఇచ్చిన ఆదేశాలను తూచ తప్పక పాటించి, జనాభా పెరుగుదలను నియంత్రించేచేలా చేయాలి. ఇప్పుడున్న దేశానికి ఇంత జనాభా అసవరం లేదని గుర్తించాలి. జనాభాతో సీట్లు దక్కించుకునే దుర్మార్గపు ఆలోచన విరమించి జనాభా నియంత్రణకు పూనుకోవాలి. దేశవ్యాప్తంగా ఇది అమలు కావాలి. హిందీ వ్యతిరేకేతను డిఎంకె వీడాలి. ఇలాంటి దుర్మార్గపు ఆలోచనలు చేస్తున్న పార్టీలకు ప్రజలు సమయం చూసి బుద్ధి చెప్పకపోతే నష్టపోయేది మనమేనని గుర్తించాలి.

# మరోమారు ప్రయోగం విఫలం

## - సునీతా విలియమ్స్‌కు విషమ పరీక్ష

వాషింగ్టన్ : అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో చిక్కుకుపోయిన భారత అమెరికన్ వ్యోమగామి సునీతా విలియమ్స్‌కు మరోసారి నిరాశే ఎదురయింది. తొమ్మిది నెలలుగా ఐఎస్ఎస్‌లో ఉంటున్న ఆమె భూమి మీదికి రావడం మరింత ఆలస్యమయ్యేలా ఉంది. ఐఎస్ఎస్ నుంచి సునీతతోపాటు బచ్ విల్మోర్‌ను భూమిపైకి తీసుకొచ్చేందుకు నాసా`స్పేస్ ఎక్స్ సంయుక్తంగా చేపట్టిన క్రూ 10 మిషన్‌లో భాగంగా గురువారం జరగాల్సిన ప్రయోగం వాయిదాపడిరది. అమెరికాలోని ఫ్లోలోరిడా నుంచి నలుగురు వ్యోమగాములతో ఫాల్కన్ 9 రాకెట్ బయలుదేరేందుకు క్రూ 10 మిషన్ సిద్ధమైంది. అయితే చివరి నిమిషంలో సాకేంతిక సమస్య తలెత్తడంతో ప్రయోగం నిలిచిపోయింది. హైడ్రాలిక్ సిస్టమ్‌లో సమస్య రావడంతో దీనిని ఆపేసినట్లు నాసా వెల్లడిరచింది. శుక్ర లేదా శనివారాల్లో ఈ ప్రయోగాన్ని తిరిగి నిర్వహించే అవకాశం ఉన్నట్లు ప్రకటించింది. కాగా, షెడ్యూల్ ప్రకారం ఈ ప్రయోగం మార్చి 25న జగాల్సి ఉంది. అయితే నాసా దానిని ముందుకు జరిపినా.. అది వాయిదాపడిరది. క్రూ`10 ద్వారా కొత్త బృందం ఐఎస్ఎస్‌కు చేరుకోగానే.. స్పేస్ఎక్స్‌కు చెందిన డ్రాగన్ క్యాప్సూల్ ఎండీవర్ ద్వారా సునీత, విల్మోర్‌లు భూమిమీదకు తిరిగి రానున్నారు. టెస్ట్ మిషన్ కోసం బోయింగ్‌కు చెందిన స్టార్‌లైనర్ అంతరిక్ష నౌకలో విలియమ్స్, విల్‌మోర్ 2024, జూన్ 5న అంతరిక్షంలోకి వెళ్లారు. ఎనిమిది రోజుల తర్వాత వారు భూమి మీదకు తిరిగి రావాల్సి ఉంది. అయితే స్టార్‌లైనర్ స్పేస్ క్రాఫ్ట్.. ఐఎస్ఎస్‌ను చేరుకోగానే సమస్యలు తలెత్తాయి. అందులోని ప్రొపల్షన్ సిస్టమ్‌లో లీకులు ఏర్పడటం, థ్రస్టర్స్ మూసుకుపోవడంతోపాటు హీలియం కూడా అయిపోయింది. వ్యోమగాములను ఈ నౌకలో తిరిగి భూమిపైకి తీసుకురావడం సురక్షితం కాదని ఆగస్టు నెలాఖరు నాటికి నాసా ఒక నిర్ణయానికి వచ్చింది. దీంతో వ్యోమగాములు లేకుండా బోయింగ్ స్టార్ లైనర్ 2024, సెప్టెంబర్ 7న క్షేమంగా భూమికి తిరిగి వచ్చింది. అప్పటి నుంచి సునీత, విల్‌మోర్ అంతరిక్ష కేంద్రంలోనే ఉండిపోయారు.

# భారతీయ సంస్కృతిలో అనేక పండుగలు

**హోళీపండగకు ప్రత్యేక స్థానం**
**వసంతాగమన సూచికి**
**కృష్ణుడికి డోలోత్సవ వేడుక !**
**హోళీ పండగకు రకరకాల ఆచారాలు**
**రంగులు చల్లుకోవడలో ఆనందం**
**కృత్రిమ రంగులకు దూరంగా ఉంటే మేలు**
**కామదహనంపై తమిళుల వింత ఆచారం**
**మధురలో ప్రత్యేక పూజలు**

హోళీ పండుగ భారతీయ సంస్కృతిలో ప్రత్యేకమైన స్థానం కలిగి ఉంది. ఇది రంగుల పండుగ మాత్రమే కాకుండా.. అనేక పురాణ కథలతో ముడిపడి ఉంది. కామదహనం, హోళికా దహనం, రాధాకృష్ణుల రంగుల ఆటలు ఈ పండుగకు ప్రాముఖ్యతను పెంచాయి. హోళీ సామాజిక ఐక్యత, ఆనందం, సంప్రదాయాలను వ్యక్తపరిచే పండుగగా నిలుస్తుంది. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగల్లో మరో ముఖ్యమైన పండుగ. హోళీ అంటే రంగుల పండుగ. ఫాల్గుణ మాసం శుక్లపక్ష పౌర్ణమి నాడు హోళీ పండుగను జరుపుకుంటారు. పౌర్ణమి రాత్రి హోలికా దహనం చేస్తారు. మరునా ఒకరిపై ఒకరు రంగులు జల్లుకుంటూ ఉత్సాహంగా హోళీ వేడుకలను ఆస్వాదిస్తారు. దీనిని ధూలేడి పండుగ అని అంటారు. హోళీ పండుగ అంటేనే ఉత్సాహభరితమైన పండుగ. 'రంగుల పండుగ'. చిన్నా పెద్దా అంతా దేశవ్యాప్తంగా ఎంతో ఘనంగా జరుపుకునే పండుగల్లో హోళీ కూడా. వసంతం రాకను తెలియ చెప్పే పండుగ. భారతదేశం వ్యాప్తంగా హోళీని గొప్పగా జరుపుకుంటారు. స్నేహితులకు, పరిచయం లేని వారికి కూడా ఈ రంగులు చల్లవచ్చు. పర్యావరణానికి, మన చర్మానికి ఎలాంటి హాని జరగకుండా ఉండాలంటే సేంద్రీయ, సహజమైన రంగులు ఎంచుకోవడం ఉత్తమం. అలాగే స్నేహితులతో హోళీ ఆడేటపుడు అప్రమత్తంగా ఉండాలి.

### కృత్రిమ రంగులకు దూరంగా ఉంటే మేలు

వసంతం మొదలయ్యే ముందు జరుపుకునే హోళీ పండుగకు చాలా ప్రాధాన్యత ఉంది. హిందువులు, నేపాల్ దేశస్థులు ఈ హోళీని జరుపుకుంటారు. హిందూ కేలండర్ ప్రకారం ఫాల్గుణ పౌర్ణిమ రోజున ఈ రంగుల పండుగను హోళీగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. హిందూ పురాణాల ప్రకారం ఈ హోళీ జరుపుకోవడం వెనుక ఓ బలమైన కారణమే ఉంది. రాక్షసుల రాజు హిరణ్యకశిపుడి సోదరే ఈ హోలికా. బ్రహ్మ దేవుడు ఇచ్చిన వరంతో హిరణ్యకశిపుడిని చంపడం దాదాపు అసాధ్యంగా మారడంతో అతడు అహంభావిగా మారతాడు. ఆ అహంకారంతోనే స్వర్గంతోపాటు భూమిపై కూడా దాడులు చేస్తుంటాడు. అయితే హిరణ్యకశిపుడి తనయుడు ప్రహ్లాదుడు మాత్రం విష్ణు భక్తుడు. దేవుడిని పూజించడం మానుకోవాలని ప్రహ్లాదునికి ఎన్నిసార్లు చెప్పినా వినకపోవడంతో అతన్ని చంపడానికి హిరణ్యకశిపుడు ఎన్నోసార్లు ప్రయత్నించి విఫలమవుతాడు. చివరగా తన సోదరి హోలికా ఒడిలో కూర్చోవాల్సిందిగా ప్రహ్లాదుడిని హిరణ్యకశిపుడు ఆదేశిస్తాడు. అగ్ని దహించకుండా హోలికా ఓ వరాన్ని పొందుతుంది. ఆమె ఒడిలో ప్రహ్లాదున్ని కూర్చోబెట్టి అగ్నికి ఆహుతి చేయాలని హిరణ్యకశిపుడు భావిస్తాడు. అయితే ఆ ప్రయత్నమూ విఫలమవుతుంది. ఆ మంటల్లో హోలికా పూర్తిగా కాలిపోయి మరణిస్తుంది. ప్రహ్లాదుడు పొందిన ఈ మోక్షాన్ని, హోలికా దహనమవడాన్ని హోలీగా జరుపుకుంటారు. అందుకే హోలీకి ముందు రోజు హోలికాను దహనం చేయడం ఆనవాయితీగా వస్తున్నది. అయితే దక్షిణ భారతదేశంలో దీనినే కామదహనంగా వ్యవహరిస్తున్నారు. కృష్ణుడు జన్మించిన మధురలో ఈ హోళీ పండుగను 16 రోజుల పాటు జరుపుకుంటారు. ఉత్తర భారతంలో హోలీ నాడు భంగు అనే మత్తు పానీయాన్ని సేవించడం కూడా ఆనవాయితీగా వస్తున్నది. మన్మధుడి మరణాన్ని కూడా కామదమనంగా భావిస్తారు. మొత్తంగా రకరకాలుగా ఆనవాయితీలు ప్రాంతాన్ని బట్టి ఉన్నాయి.




### కామదహనంపై తమిళుల వింత ఆచారం

మనిషిని మహానీయుడిగా మార్చే మహ 'కామ దహనం' మహత్తరశక్తి మనస్సుకు ఉంటుంది,ఆ మనస్సుని అధీనంలో పెట్టుకోవడం కేవలం మనిషికే ఉంటుంది'. మనిషి మనస్సును,శరీరాన్ని ఆధీనంలో పెట్టుకోగలిగిన వారు మనుషులలో మహానీయులౌతారు. ఫాల్గుణ శుద్ధ పూర్ణిమను దక్షిణాదిలో 'కామ దహనం' అనీ, మన తెలుగువాళ్లు 'కాముని పున్నమ' అనీ అంటారు. తమిళులు 'కామన పండక్కయ్' అంటారు. అలాగే, 'పంగుని ఉత్తిరమ్' అని కూడా పిలుస్తారు. వాళ్లు అలా పిలవడం వెనుక ఒక కారణం ఉంది. ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ నాడు చంద్రుడు ఉత్తర ఫల్గుణీ నక్షత్రంలో ఉంటాడు. తమిళంలో ఫల్గుణి కాస్తా 'పంగుని' అయింది. ఉత్తర ఏమో 'ఉత్తిరమ్' అయింది. అలా అక్కడ ఈ పండుగను 'పంగుని ఉత్తిరమ్' అని పిలుస్తారు. వివాహిత స్త్రీలు తమ కుటుంబ సుఖసంతోషాల కోసం, పున్నమి చంద్రుణ్ణి ('రాకా' అంటారు) ఆరాధించడం ఈ పండుగకు మూలం.. ఏటా ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ నాడు 'హోళీ'. ఈ పండుగ ఉత్తరాదిలో ఎక్కువ అని చాలామంది అనుకుంటూ ఉంటారు. కానీ, మన తమిళనాడులోని మధురైకీ, హోలీకీ కూడా సంబంధం ఉంది. ఎలాగంటే, మధుర మీనాక్షీ దేవి తపస్సు చేసి, సుందరేశ్వర స్వామిని ఈ ఫాల్గుణ శుద్ధ పూర్ణిమ నాడే వివాహం చేసుకుందట. అందుకే, ఆ రోజున తమిళనాట దేవాలయాల్లో 'కల్యాణవ్రతం' చేస్తారు. అలాగే.. చెన్నై సమీపంలోని కంచి (కాంజీవరం) పుణ్యక్షేత్రంలో ఫాల్గుణ పూర్ణిమా ఉత్సవం జరుపుతారు. కంచిలో శివుడి పేరు ఏకామ్రనాథుడు. అక్కడ శివుడి అనుగ్రహం కోసం పార్వతీదేవి మామిడిచెట్టు (ఆమ్ర వృక్షం) కింద కూర్చొని తపస్సు చేసిందట. చివరకు శివుడు ప్రసన్నుడయ్యాడని ప్రతీతి. అందుకే ఉత్సవం. ఆ పూర్ణిమ మరునాడైన ఫాల్గుణ కృష్ణ పాడ్యమి నాడు ఆమ్ర పుష్ప భక్షణం (మామిడిపూత తినడం) ఒక ఆచారం. దీని గురించి ధర్మశాస్త్ర గ్రంథం 'స్మృతి కౌస్తుభం' ప్రస్తావించింది.

### కృష్ణుడికి డోలోత్సవ వేడుక !

ఫాల్గుణ పౌర్ణమిని మహా ఫాల్గుని, డోలికా పూర్ణిమ అని హోలికా పూర్ణిమ అని కూడా అంటారు. ఈ రోజున లక్ష్మీ నారాయణ వ్రతం చేసి స్వామిని ఊయలలో ఉంచి జోలపడతారు. కాబట్టి దీనిని డోలికా పూర్ణిమ అంటారు. కృష్ణ భగవానున్ని ఊయల్లో వేసిన వేడుకకు గుర్తుగా బెంగాల్‌లో డోలికోత్సవాన్ని జరుపుకుంటారు. ఉత్తర భారతదేశంలో రాక్షస పీడ తొలగిపోవడం కోసం హోలికా అనే శక్తిని ఆరాధిస్తారు. ఆ మర్నాడు బహుళ పాడ్యమి వసంతోత్సవం పేరుతో ఒకరి పై ఒకరు రంగులు చల్లుకొని సంబరాలు జరుపుకొంటారు.పాల్గుణ పౌర్ణమి మరుసటి రోజు నుండే వసంత మాసం ప్రారంభమవుతుంది. ఈ రోజు చందనంతో సహా మామిడి పూతను తిన్నవారు సంవత్సరమంతా సుఖంగా ఉంటారు.ప్రకృతిలో సరికొత్త సొగసు కనుల విందు చేస్తుందంటే అది వసంత రుతువు ఆగమనానికి గుర్తింపు మాత్రమే కాదు.. మనుషుల్లో ఉత్సాహానికి కారణం కూడా. ఎందుకంటే ఆ రుతువులోనే ఎండిన చెట్లు, కొమ్మలు, రెమ్మలు చిగురిస్తాయి. అంతేనా ఆ కొమ్మలపైన కుహు.. కుహు.. అంటూ మనసు పులకరించేలా కోయిలమ్మ మధురగానాలతో వీనుల విందు చేస్తుంది. మరోవైపు ఆ పచ్చదనపు ప్రకృతి సోయగాలు పుష్ప పరిమళ వికాసాలు అన్నీ ఏకమై ఆవిష్కృతమవుతాయి. ఆ ఆనందభరిత సమయాన చిన్న, పెద్ద, ఆడ, మగ తేడాలు లేకుండా కులమతాలకు అతీతంగా దేశ వ్యాప్తంగా జరుపుకునే తొలి వేడుక హోళీ..

# నిన్నటి నుంచి నేర్చుకో, ఈరోజు జీవించు, రేపటిని ఆశించు

**మార్చ్ 14 ' పై ' దినం మరియు ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ జన్మ దినోత్సవం సందర్భంగా...**


**వృత్తాకారంలో ఉన్న చక్రం కనుగొన్న తరువాత మానవ పురోగతిలో మార్పులు చాలా వేగంగా చేసుకున్నాయి. ఐతే ఈ వృత్తానికి సంబంధించిన ఒక విలువను ఇప్పటికీ కనుగొన లేకపోతున్నాం. అదే ' పై ' అనే సంఖ్య. వృత్తం చుట్టకొలతను వృత్త పరిధి అంటారు. వృత్త పరిధి, వ్యాసాల నిష్పత్తిని ' పై ' అని పిలుస్తారు. ఈ విలువ స్థిరంగా ఉంటూ అంతమూ కాదు, అలాగని ఆవర్తనం కాదు. గణితంలో ఇటువంటి సంఖ్యలను ' కరణీయ సంఖ్యలు ' అని అంటారు. కంప్యూటర్ల సహాయంతో దీని విలువను ట్రిలియన్ దశాంశ స్థానాలకు లెక్కించారు. కానీ ఇది అంతమూ లేదా ఆవర్తనం కాలేదు. గణితంలో సౌలభ్యం కోసం ' పై ' విలువను సుమారుగా 3.14 గా తీసుకుంటారు. అందుకే ' మార్చ్ పద్నాలుగు ' ను ' పై ' దినంగా తీసుకుంటారు. ప్రతి సంవత్సరం మార్చి 14న ప్రపంచవ్యాప్తంగా నిర్వహించబడే ఒక అంతర్జాతీయ కార్యక్రమం. ' పై ' అనేది గణిత ఔత్సాహికుల అనంతమైన అంకెలను పఠించడానికి ఒక వార్షిక అవకాశం. ఇది వినోదం, విద్యను మిళితం చేసే రోజు. 3,1,4 ' పై ' మొదటి మూడు ముఖ్యమైన అంకెలు కాబట్టి మార్చి 14 ను ' పై ' దినంగా తీసుకుంటారు. ఈ సంఖ్య గణిత సూత్రాలలో, జ్యామితి, భౌతిక శాస్త్రం, ఖగోళ శాస్త్రం, ఇంజనీరింగ్లో దాదాపు ప్రతి గణనలో పై ప్రాథమిక పాత్రను పోషిస్తూ వివిధ అనువర్తనాలను కలిగి ఉంది.**

### ' పై ' దినం చరిత్ర:

అమెరికన్ భౌతిక శాస్త్రవేత్త లారీ షా 1988లో శాన్ ఫ్రాన్సిస్కో ఎక్స్‌ప్లోరేటోరియంలో మొదటి దినోత్సవాన్ని నిర్వహించారు. 2009లో యుఎస్ ప్రతినిధుల సభ మార్చి 14ని నేషనల్ పై డేగా గుర్తించడానికి తీర్మానాన్ని ఆమోదించింది. ఐక్యరాజ్యసమితి విద్యా, శాస్త్రీయ, సాంస్కృతిక సంస్థ (యునెస్కో) 2019 నవంబర్‌లో జరిగిన 40వ సర్వసభ్య సమావేశంలో పై దినోత్సవాన్ని (మార్చి 14) అంతర్జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకోవాలని నిర్ణయించింది.


### ప్రసిద్ధ శాస్త్రవేత్త జన్మదినం:

కాకతాళీయంగా ఈ రోజు ప్రపంచ ప్రసిద్ధ శాస్త్రవేత్త జన్మ దినం. 'తెలివితేటలకు నిజమైన సంకేతం జ్ఞానం కాదు! ఊహ! నిన్నటి నుంచి నేర్చుకో, ఈరోజు జీవించు, రేపటిని ఆశించు. అంతే తప్ప ప్రశ్నించడం మాత్రం ఆపకండి. జీవితం సైకిల్ తొక్కడం లాంటిది, బ్యాలెన్సుగా ఉండడానికి కదులుతూ ఉండాలి.' అని ఆయన తెలిపారు. ఈయన చిన్నప్పుడు మాట్లాడటం నేర్చుకోవడంలో కూడా చాలా ఇబ్బందిపడి తల్లిదండ్రులుకి ఆందోళన కలిగించి, యువకునిగా ఉన్నప్పుడు భౌతిక శాస్త్రంలో శతాబ్దాల నాటి నుండి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను సాధించి, అప్పటి శాస్త్రవేత్తలకు కూడా తన సిద్ధాంతాలతో ఆశ్చర్యపరిచిన ఓ ప్రపంచ మేధావి, భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని అందుకున్నారు. ఆయనే ' ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ' ఇంత వరకూ అంతటి తెలివైన వ్యక్తి పుట్టలేదు. ఐన్‌స్టీన్ 1879 మార్చి 14న జర్మనీలోని ఉల్మ్‌లో జన్మించారు. 1895లో స్విట్జర్లాండ్‌కు వెళ్లారు. పదిహేడు ఏళ్ల వయస్సులో స్విస్ ఫెడరల్ పాలిటెక్నిక్ స్కూల్‌లో గణితం, భౌతిక శాస్త్రంలో డిప్లమాలో చేరి 1901లో పూర్తి చేసి స్విస్ పౌరసత్వం పొందారు. అక్కడ చాలా నెలలగా నిరుద్యోగిగా ఉన్నారు. చాలా కష్టమైన ఆర్థిక పరిస్థితిని అనుభవించారు. 1902లో బెర్న్ పేటెంట్ కార్యాలయంలో ఉద్యోగం పొందాదరు. అక్కడ చదవడానికి తగినంత ఖాళీ సమయం దొరికింది. ఆయన జీవితంలో 1905 సంవత్సరం ముఖ్యమైనది. ఎందుకంటే ఈ సంవత్సరంలోనే అతను భౌతిక శాస్త్రంలో నాలుగు విప్లవాత్మక పత్రాలను సమర్పించారు. అవి 'ఫోటోఎలెక్ట్రిక్ ప్రభావం, బ్రౌనియన్ చలనం, ద్రవ్యరాశి శక్తి సమానత్వం, ప్రత్యేక సాపేక్షత సిద్ధాంతాలు.' జ్యూరిచ్ విశ్వవిద్యాలయం నుండి పిహెచ్‌డిని పొందారు. 1916 నుండి 1918 వరకు జర్మన్ ఫిజికల్ సొసైటీకి అధ్యక్షుడిగా పనిచేశారు. 1922లో సైద్ధాంతిక భౌతికశాస్త్రంలో ఫోటోఎలెక్ట్రిక్ ఎఫెక్ట్ సిద్ధాంతాన్ని కనుగొన్నందుకు గానూ 1921లో భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతిని అందుకున్నారు. అంతకంటే ఆయనకు ప్రపంచంలోనే ఒక ప్రసిద్ధ వ్యక్తిగా నిలబెట్టింది ' సాపేక్ష సిద్ధాంతం '. ప్రత్యేక సాపేక్షత, సాధారణ సాపేక్షత సిద్ధాంతాలతో ఐన్‌స్టీన్ మునుపటి భౌతిక సిద్ధాంతాలకు అంతర్లీనంగా ఉన్న అనేక ఊహలను పొందుపరిచారు. ఇంకా క్వాంటం మెకానిక్స్‌తో పాటు ఆధునిక భౌతిక శాస్త్రంలో దీని ఉపయోగాలు ఉన్నాయి. ప్రత్యేకించి సాపేక్షత విశ్వ ప్రక్రియలను, విశ్వ జ్యామితిని అర్థం చేసుకోవడానికి ఆధారాన్ని అ ందించింది. ఇప్పటికీ దీనిని అర్థం చేసుకోలేక పోతున్నారు అంటే ఇది ప్రత్యేకమైనదో ! 1933లో హిట్లర్ జర్మనీలో అధికారంలోకి వచ్చాక అమెరికా వెళ్లారు. అతను జ్యూయిష్ జాతికి చెందినందున తిరిగి జర్మనీ వెళ్ళలేదు. అమెరికాలో బెర్లిన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్లో ఆచార్యునిగా పనిచేశారు. 1940లో అమెరికన్ పౌరసత్వం లభించడంతో అక్కడే స్థిరపడిపోయారు. రెండో ప్రపంచ యుద్ధం సందర్భంగా అత్యంత శక్తివంతమైన బాంబులపై పరిశోధన జరుగుతోందనీ, ఇది అణుబాంబు తయారీకి దారితీస్తుందని వివరిస్తూ అప్పటి అమెరికా అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ డి. రూసెవెల్ట్ కు ఉత్తరం రాశారు. కొత్తగా కనుగొన్న అణుబాంబు ప్రయోగానికి తాను పూర్తి వ్యతిరేకమనీ స్పష్టంచేశారు. అణు ఆయుధాలను ఉపయోగించకూడదంటూ బ్రిటన్ కు చెందిన తత్త్వవేత్త బెర్ట్రాండ్ రుసెల్ తో కలసి రుసెల్‌– ఐన్‌స్టీన్ మానిఫెస్టోపై సంతకం చేశారు.




### ఇతర సిద్ధాంతాలు:

అవగాడ్రో సంఖ్యపై ఐన్‌స్టీన్ చేసిన పని ఆవర్తన పట్టికలోని ప్రతి మూలకానికి పరమాణు, మోలార్ ద్రవ్యరాశిని నిర్ణయించడానికి పునాది వేసింది. బ్రౌనియన్ చలనం ఐన్‌స్టీన్ యొక్క మరో ముఖ్యమైన సిద్ధాంతం. ఇది ద్రవం లేదా వాయువులోని కణాల యాదృచ్ఛిక కదలికను వివరిస్తుంది. ఈ సిద్ధాంతం అణువులు, పరమాణువుల ఉనికిని నిరూపించడంలో కీలకపాత్ర పోషించింది. 1905లో ఐన్‌స్టీన్ ప్రతిపాదించిన ఫోటోఎలెక్ట్రిక్ ప్రభావం అనేది విద్యుదయస్కాంత వికిరణాలను గ్రహించినపుడు పదార్థం విద్యుత్ చార్జ్ చేయబడిన కణాలను విడుదల చేసే ఒక దృగ్విషయం. లోహపు పలకపై కాంతి పడినపుడు వాటి నుండి వెలువడే ఎలక్ట్రాన్‌లను ఫోటోఎలక్ట్రాన్‌లు అంటారు.



**ఐన్‌స్టీన్ 300కు పైగా శాస్త్రీయ పత్రికలు, 150 శాస్త్రీయేతర పత్రికలు ప్రచురించారు.**

డిసెంబరు 2014న విశ్వవిద్యాలయాల్లోని ఐన్‌స్టీన్ కు చెందిన 30,000 శాస్త్రీయ పత్రాలను విడుదల చేసారు. చాలా రంగాల్లో అతను చేసిన కృషికి తెలివితేటలకు అతను పేరు మారుపేరుగా మారింది.1955 ఏప్రిల్ 17 న ఐన్‌స్టీన్ ఉదర బృహద్ధమని సంబంధ చీలిక వలన అంతర్గత రక్తస్రావం సంభవించింది. ఆయన ఐన్‌స్టీన్ శస్త్రచికిత్సను తిరస్కరించారు, " నేను కోరుకున్నప్పుడు నేను వెళ్లాలనుకుంటున్నాను. జీవితాన్ని కృత్రిమంగా పొడిగించడం నాకు ఇష్టం లేదు. నేను నా వాటాను చేసాను, వెళ్ళడానికి సమయం ఆసన్నమైంది." అని చెప్పిన మరుసటి రోజు ఉదయం 76 సంవత్సరాల వయస్సులో ప్రిన్స్టన్ ఆసుపత్రిలో మరణించారు. చనిపోయేంతవరకూ న్యూజెర్సీలోని ప్రిన్స్ టన్ ఇన్స్టిట్యూట్ ఫర్ అడ్వాన్స్‌డ్ స్టడీ సంస్థలో పనిచేశారు.

**-జనక మోహన రావు దుంగ**
**యం.యస్సీ ( మ్యాథ్స్ & ఫిజిక్స్ )**
**ఫోన్: 8247045230**

# రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కూటమి పాలన

- గవర్నర్ జోక్యం చేసుకుని చర్యలు తీసుకోవాలి
- గవర్నర్ నజీర్‌ను కలిసి విన్నవించిన వైకాపా నేతలు



**విజయవాడ,మార్చి13(నినాదం న్యూస్):** రాష్ట్రంలో రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కూటమి పాలన సాగుతున్న నేపథ్యంలో తక్షణం గవర్నర్ జోక్యం చేసుకోవాలని వైకాపా కోరింది. ఈ మేరకు రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిణామాలపై రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను వైఎస్సార్‌సీపీ ప్రతినిధి బృందం రాజ్‌భ వన్‌లో కలిసి వినతిపత్రం సమర్పించింది. అనం తరం రాజ్‌భవన్ బయట పలువురు మాజీ మంత్రు లు, వైఎస్సార్‌సీపీ నేతలతో కలిసి శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడారు. ఇటీవల గంగాధర నెల్లూరులో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ అన్ని పనులు తెలుగుదేశం వారికే చేయాలి.. వైఎస్సార్‌సీపీ వారికి ఏ పనీ చేయకూడదు.. అలా చేస్తే పాముకు పాలుపోసినట్లేనంటూ చేసిన తీవ్ర వ్యాఖ్యలను గవర్నర్ దృష్టికి తీసుకువచ్చామని తెలిపారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే సందర్భంలో ఎటువంటి వివక్ష లేకుండా ప్రజలందరికీ సమదృష్టితో పాలనను అందిస్తానంటూ రాజ్యాంగంపై ప్రమాణం చేసిన చంద్రబాబు, దానికి విరుద్ధంగా చేసిన వ్యాఖ్యలపై తక్షణం గవర్నర్ చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి ప్రజాస్వామిక స్ఫూర్తికి వ్యతిరేకంగా పాలన సాగిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వంలో సంక్షేమాన్ని అందుకునే లబ్ధిదారులకు పార్టీలు, వర్గాలు ఉండవని అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలతో అర్హతను బట్టి పథకాలను వర్తింపచేస్తారని, కానీ చంద్రబాబు మాత్రం ఒక వర్గానికి మాత్రమే మేలు చేయాలని, కొందరి పట్ల వివక్ష చూపించాలంటూ చేసిన వ్యాఖ్యలు దారుణమని అన్నారు. స్వాతంత్రం వచ్చిన తరువాత ఇప్పటి వరకు ఏ రాజకీయ నాయకుడు చంద్రబాబులా మాట్లాడలేదన్నారు. రాష్ట్రంలోని ఏ రాజకీయపార్టీ అయినా వారి సిద్ధాంతాలు, విధానాల ప్రకారం పనిచేస్తుందని, రాష్ట్రంలోని మొత్తం ప్రజలకు మేలు చేసేలా పనిచేయాలన్నదే వారి లక్ష్యంగా పెట్టుకుంటారని అన్నారు. ఏ పార్టీ అయినా వ్యక్తిగత ఏజెండాతో పనిచేయవని, కానీ ముఖ్యమంత్రి పదవిలో ఉన్న చంద్రబాబు దానికి భిన్నంగా చేసిన వ్యాఖ్యలు, ఆయన అనుసరిస్తున్న విధానాలపై తక్షణం స్పందించాలని గవర్నర్‌ను కోరామని తెలిపారు. సామాన్యుల అవసరాలకు కూడా రాజకీయ పార్టీ రంగు పులమడం దారుణమన్నారు. ప్రతిపక్ష పార్టీగా ప్రజల ప్రయోజనాల కోసమే వైఎస్సార్‌సీపీ.. ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తూనే ఉంటుందని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వ మెడలు వంచి ప్రజలకు ప్రయోజనాలు కలిగించేలా వ్యవహరిస్తామని తెలిపారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా యాక్టివీస్ట్‌లు, చివరికి జర్నలిస్ట్‌లపైన కూడా తప్పుడు కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిని కూడా గవర్నర్ దృష్టికి తీసుకువచ్చామని బొత్స సత్యనారాయణ తెలిపారు. గవర్నర్‌ను కలిసిన వారిలో మాజీ మంత్రులు వెల్లంపల్లి శ్రీనివాసరావు, మేరుగు నాగార్జున, విడదల రజనీ, కారుమూరు వెంకట నాగేశ్వరరావు, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు వున్నారు.

## అందరం కలిసి
# పిల్లలను బాగుచేద్దాం

**అమరావతి,మార్చి 13(నినాదం న్యూస్):** విజయనగరం జిల్లాలో ఓ హెడ్మాస్టర్ విద్యార్థులకు స్టేజ్ పై నుంచి సాష్టాంగ నమస్కారం చేసి గుంజీలు తీసి.. క్షమాపణలు చెప్పిన వీడియో సోషల్ మీడి యాలో వైరల్‌గా మారిపోయింది.. దీనిపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా స్పందించారు.. హెడ్మాస్టర్ చింత రమణ గారు పిల్లల విద్యా పురోగతి అంతంత మాత్రంగా ఉందని, చెప్పిన మాట వినడంలేదని.. విద్యార్థులను దండించకుండా, గుంజీలు తీసిన వీడియో సోషల్ మీడియా ద్వారా నా దృష్టికి వచ్చింది. హెడ్మాస్టరు గారూ! అంతా కలిసి పనిచేసి, ప్రోత్సాహం అందిస్తే మన ప్రభుత్వ పాఠశాలల పిల్లలు అద్భుతాలు సృష్టి స్తారు. వారిని దండించకుండా అర్థం చేసుకునేలా మీ స్వీయక్రమశిక్షణ చర్య ఆలోచన బాగుంది, అభినందనలు. అందరం కలిసి విద్యాప్రమాణాలు పెంచుదాం. పిల్లల విద్య, శారీరక, మానసిక వికాసానికి కృషిచేసి, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేద్దాం.. అంటూ మంత్రి నారా లోకేష్.. ట్వీట్ చేశారు. కాగా, విజయనగరం జిల్లా బొబ్బిలి



మండలం పెంటగ్రామలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు రమణ ఆవేదన ఇప్పుడు వైరల్‌గా మారిపోయిన విషయం విదితమే.. పిల్లలు ఏమీ చదవడం లేదని.. అక్షరం ముక్క కూడా రావట్లేదని ఆవేదన వ్యక్తం చేసిన ఆ ప్రభుత్వ టీచర్.. మీకు మేము ఏమీ చేయలేకపోతున్నందుకు నాకు నేనుశిక్షించు కుంటున్నానంటూ.. పిల్లలను క్షమాపణ కోరుతూ గుంఈలు తీసారు.

# మహిళా ఎస్సైపై దాడి అమానుషం

**అమరావతి,మార్చి13 (నినాదం న్యూస్):** విజయనగరం జిల్లాలో మహిళా ఎస్సై పట్ల ఆకతాయిల దాడి ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. మద్యం మత్తులో హద్దులు మీరి ప్రవర్తించిన దుండగులపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. కాగా.. వేపాడ మండలం గుడివాడ గ్రామంలో డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమంలో నృత్యం చేస్తున్న మహిళలపై తాగుబోతులు అసభ్యంగా ప్రవర్తించారు. ఈ క్రమంలో.. అడ్డుకోబోయిన మహిళా ఎస్సై పైనా దురుసుగా ప్రవర్తించారు. ఇది క్షమించరాని నేరమని హోంమంత్రి అనిత పేర్కొన్నారు. విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌తో ఫోన్‌లో మాట్లాడి అనిత వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే ఈ ఘటనలో 9 మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ వెల్లడించారు. జాతర పేరుతో మహిళలపట్ల పోకిరీ వేషాలు వేస్తే సహించబోమని హోంమంత్రి అనిత హెచ్చరించారు. మరోవైపు.. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో శక్తి యాప్÷–పై హోమంత్రి వంగలపూడి అనిత సమీక్ష చేపట్టారు. ఈ



సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళల భద్రతే తమకు ప్రధానం అని పేర్కొన్నారు. శక్తి యాప్?ను ఇప్పటికే చాలామంది డౌన్‌లోడ్‌చేసుకున్నారని.. ఇంకా మెరుగ్గా అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పారు. ఈ యాప్‌లో పది సేవలు ఉన్నాయని తెలిపారు. గృహహింస, అత్యాచారం, లైంగిక దాడులు, ఈవ్ టీజింగ్, యాసిడ్ దాడులు, మానవ అక్రమ రవాణా, బలవంతపు వివాహాలు, బాల్య వివాహాలు, కిడ్నాప్, సైబర్ బుల్లీయింగ్, ఫొటో మార్ఫింగ్ తదితర నేరాలపై ఫిర్యాదు చేయవచ్చని హోంమంత్రి పేర్కొన్నారు.

# తిరుమల లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారం

- టిటిడి ఉద్యోగుల అవినీతిపై సిట్ దృష్టి
- కేసును ఎసిబికి బదిలీ చేయాలని సిట్ దరఖాస్తు



**తిరుమల,మార్చి13(నినాదం న్యూస్):** తిరుమల శ్రీ వారి భక్తులు పవిత్రంగా భావించే.. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారం కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది.. ఈ ఘటనలో టీటీడీ ఉద్యోగుల అవినీతిపై సిట్ దృష్టి సారించింది. ఇక, కల్తీ నెయ్యి కేసును ఏసీబీ కోర్టుకు బదిలీ చేయాలని సిట్ బృందం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది .. అయితే, సిట్ నిర్ణయంతో టీటీడీ అధికారులో ఆందోళన మొదలైంది.. మార్కెటింగ్ విభాగంలో పనిచేసి అక్రమాలుకు పాల్పడిన అధికారులుపై చర్యలకు సిద్ధం అవుతోంది సిట్.. కల్తీ నెయ్యి కేసు విచారణను నెల్లూరు ఏసీబీ ప్రత్యేక కోర్టుకు బదిలీ చేయాలంటూ సిట్ అధికారులు తిరుపతి 2వ ఏడీఎం కోర్టులో పిటిషన్ వేశారు..తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)కి నెయ్యి సరఫరా టెండర్లు దక్కించుకున్న ఏఆర్ డెయిరీ నాణ్యత లేని నెయ్యిని సరఫరా చేసిందన్న ఆరోపణలపై తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన క్రిమినల్ కేసులో స్థానిక 2వ ఏడీఎం కోర్టులో విచారణ జరుగుతున్న విషయం తెలిసిందే కాగా..సిట్ అధికారులు ఈ కేసును నెల్లూరులోని ఏసీబీ కోర్టుకు బదిలీ చేయాలని కోరుతూ పిటిషన్్గ÷ల్ చేశారు. అయితే, నెయ్యి వినియోగం, నాణ్యత పరీక్షల అంశంలో టీటీడీ పరిస్థితి కాస్త ఇబ్బందిగా మారింది. ఇటీవల ల్యాబ్‌లో ఏర్పాటు చేసిన ఆధునిక పరికరాలతో పరీక్షకు ఎక్కువ సమయం పడుతుండటంతో, ప్రసాదాల తయారీకి సకాలంలో నెయ్యి అందించలేకపోతోంది. తిరుమల ల్యాబ్‌లోనే నెయ్యి నాణ్యతను వంద శాతం పరీక్షించే పరికరాలను ఏర్పాటు చేసుకోవాలని టీటీడీ భావించింది. నూతన పరికరాలు కావడంతో సూక్ష్మస్థాయిలో పరీక్షించేందుకు అధిక సమయం పడుతున్నట్టు తెలిసింది. అయితే, కల్తీ నెయ్యి కేసు ఏసీబీ కోర్టుకు బదిలీ చేయాలని సిట్ పిటిషన్ దాఖలు చేయగా.. వాదనలు విన్న కోర్టు.. తీర్పును రిజర్వ్ చేసింది..

# నేడు జనసేన విజయకేతన సభ

- భారీగా ఏర్పాట్లు చేసిన పార్టీనేతలు
- దగ్గరుండి పర్యవేక్షించిన మంత్రి నాదెండ్ల



**కాకినాడ,మార్చి13(నినాదం న్యూస్):** జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవ సభను శుక్రవారం పిఠాపురంలో జరుగనుంది. దీనికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అంచనాలకు మించి విజయవంతం చేసేందుకు ఆ పార్టీ ఎక్కడికక్కడ పక్కా ఏర్పాట్లు చేసారు. పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడలోని ఓ ప్రైవేటు లేఅవుట్‌లో రెండు లక్షల మంది కూర్చునేలా ఏర్పాట్లు సిద్ధంచేస్తోంది. రాష్ట్రంతోపాటు తెలంగాణ, బెంగళూరు, చెన్నై తదితర రాష్ట్రాల నుంచి లక్షల మంది సభకు వస్తారని అంచనా. దీంతో స్వయంగా మంత్రి నాదెండ్ల మనోహర్ కాకినాడ లోనే మకాం వేసి ఏర్పాట్లు పర్యవేక్షించారు. సభకు వచ్చే వీరికి ఎక్కడా ఏ ఇబ్బంది ఎదురు కాకుండా వేలాదిమంది పోలీసులు, అంబులెన్స్‌లు, భోజన వసతి కల్పిస్తున్నారు. ఉమ్మ డి తూర్పుగోదావరి జిల్లా రాజకీయంగా సెంటి మెంట్‌గా మారిన నేపథ్యంలో ఇక్కడి నుంచే తన విజయకేతన సభను నిర్వహించాలని నిర్ణ యించింది. దీంతో పవన్ సైతం సభావేదికకు విజయకేతన సభ అని స్వయంగా నామకరణం చేశారు. అలాగే సభకు మూడు ప్రవేశ ద్వారా లు ఏర్పాటుచేయగా, వాటికి పిఠాపురం రాజా శ్రీరాజా సూర్యారావు బహుదూర్, విద్యాదాత మల్లాడి సత్యలింగం నాయకర్, అపర అన్న పూర్ణ డొక్కా సీతమ్మల పేర్లు పెట్టడం ద్వారా ఉమ్మడి జిల్లాకు తగిన ప్రాధాన్యం కల్పించారు. రాజకీయంగా ఇన్నేళ్లల్లో ఎన్నో ఆటుపోట్లను చూసిన జనసేనకు 2024 ఎన్నికలు కనివినీ ఎరుగని విజయాన్ని కట్టబెట్టడం, తొలిసారి అధికారంలోకి రావడంతో సాకారమైన కలను అచ్చొచ్చిన గోదావరి జిల్లా నుంచే పంచుకోవాలనే ఉద్దేశంతో ఇక్కడే సభ నిర్వహిస్తున్నారు. దీంతో ఇప్పుడు రాష్ట్రంలో అందరి దృష్టి పిఠాపురంపైనే పడింది. తనకు రాజకీయంగా అండగా నిలబడుతోన్న గోదావరి జిల్లాలోని పిఠాపురం నుంచే 2024లో బరిలోకి దిగారు. అఖండ మెజార్టీతో విజయం సాధించి తొలి సారి ఎమ్మెల్యేగా గెలిచి డిప్యూటీ సీఎం అయ్యా రు. ఈ నేపథ్యంలో రాజకీయంగా తిరుగులేని విజయం సాధించిపెట్టడంతో గోదావరి జిల్లా పై మరింత ప్రేమతో ఇక్కడి నుంచే తన విజయ ప్రస్థానం పంచుకోవాలని పవన్ భావిస్తు న్నారు. అటు సభలో పిఠాపురంలో తనను గెలి పించిన ప్రజలకు పవన్ ధన్యవాదాలు తెలప నున్నారు. మరోపక్క సభ సాయంత్రం నాలుగు గంటలకు ప్రారంభం కానుంది. మొత్తం ఐదు గంటలపాటు కార్యక్రమాలు నిర్వహిస్తారు. పవన్‌కల్యాణ్ ప్రసంగంతో సభ ముగుస్తుంది. జనసేన పార్టీ పుట్టిందే ప్రజాసమస్యలపై పోరుకోసం. పార్టీ ఆవిర్భావం నుంచి అధికారంలోకి వచ్చిన వరకు ఇన్నేళ్లలో ఎన్నో సమ స్యలపై జనంకోసం జనసేన పోరాటాలు చేసింది. స్వయంగా పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ అనేక సమస్యలపై పోరాటాలను తూర్పు గోదావరి జిల్లా నుంచే ప్రారంబించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అరాచకాలు, అక్ర మాలపై ప్రత్యక్షంగాను, పరోక్షంగాను కదిలి అప్పటి సర్కారు వెన్నులో వణుకు పుట్టించారు. దీంతో జనం తమ సమస్యల కోసం ఎన్నోసార్లు జనసేనవైపు చూశారు. ప్రజల కోసం ప్రభుత్వాలపై ఎంత వరకు అయినా పోరాడుతుందని చేసి చూపించారు. దీంతో గడచిన అయిదేళ్లలో గోదావరి జిల్లా ప్రజల గుండెల్లో మరింతగా నాటుకుపో యింది. దీని ఫలితంగా పంచాయతీ, జడ్పీ, మున్సిపల్ ఎన్నికల్లో చిన్నచిన్న విజయాలతో జిల్లాలో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించింది. గతేడాది అసెంబ్లీ ఎన్నికల సమయంలో జనసేనకు టీడీపీతో పొత్తు కుదరడంతో ఆ కలయిక గోదావరి జిల్లాలో ఓట్ల సునామీ సృష్టించింది.

# జగన్‌తో పిన్నెల్లి గ్రామస్థుల భేటీ

**తాడేపల్లి,మార్చి13(నినాదం న్యూస్):** గ్రామ బహిష్కరణకు గురైన బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని వైయస్ జగన్ హామీ ఇచ్చారు. వైసీపీ సానుభూతిపరులన్న కారణంతో గ్రామం నుంచి బహిష్కరించారని.. గ్రామంలోకి వస్తే చంపేస్తామని కూటమి నేతలు బెదిరిస్తున్నారని బాధిత కుటుంబ సభ్యులు జగన్‌కు చెప్పుకున్నారు. ఈ సందర్భంగా వారికి అండగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉంటుందని జగన్ భరోసానిచ్చారు. తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ అధినేత వైయస్ జగన్‌ను గురజాల నియోజకవర్గం మాచవరం మండలం పిన్నెల్లి గ్రామస్తులు కలిశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే.. దాదాపు 400 వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతిపరుల కుటుంబాలపై గ్రామ బహిష్కరణ వేటు వేసింది. బహిష్కరణకు గురైన కుటుంబాలు మైనారిటీ, ఎస్సీ, బీసీలకు చెందినవే కావడం గమనార్హం. గురజాల మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో పిన్నెల్లి గ్రామస్తులు వైయస్ జగన్‌ను కలిశారు. వీరితో పాటు తురకపాలెం, మాదెనపాడు, చెన్నాయపాలెం గ్రామాలకు చెందిన మరికొంత మంది కూడా జగన్‌ను కలిశారు. పిన్నెల్లి గ్రామ బహిష్కరణ విషయంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ న్యాయపరంగా హైకోర్టులో కూడా పోరాడుతుంది. వచ్చే రెండు నెలల్లో ఛలో పిన్నెల్లి కార్యక్రమానికి ఆపార్టీ సిద్దమవుతుందని సమాచారం.

# ఎపిలో ఐదుగురు ఎమ్మెల్సీలు ఏకగ్రీవ ఎన్నిక

**అమరావతి,మార్చి13(నినాదం న్యూస్):** ఏపీలో ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీలు ఐదుగురు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధికార పార్టీలో ఉన్న కూటమి పార్టీలకు చెందిన ఐదుగురు ఎన్నికయ్యారు. టీడీపీ తరుపున కావలి గ్రీష్మ, తిరుమల నాయుడు, బీద రవిచంద్ర, బీజేపీ నుంచి సోము వీర్రాజు , జనసేన పార్టీ నుంచి కొణిదెల నాగబాబు ఎన్నికయ్యారు. వైసిపికి 11 మంది మాత్రమే సభ్యులు ఉండడంతో పోటీ చేసినా గెలుపొందే అవకాశాలు లేకపోవడంతో రంగంలోకి దిగలేదు. దీంతో 5 పోస్టులకు ఐదుగురు మాత్రమే కూటమి సభ్యులు నామినేషన్ వేయడంతో వారంతా ఏకగ్రీవమైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్ వనితా రాణి ప్రకటించారు. ఎన్నికైన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఐదు స్థానాలకు ఐదుగురు అభ్యర్థులు మాత్రమే నామినేషన్లు వేయడంతో ఎన్నికైనట్టు రిటర్నింగ్ అధికారి ఆర్.వనితా రాణి ప్రకటించారు. ఎన్నికైన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కాగా.. మార్చి 10న నలుగురు ఎమ్మెల్సీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా.. అంతకు ముందే జనసేన పార్టీ అభ్యర్థి నాగబాబు నామినేషన్ దాఖలు చేశారు.

# ఇంటర్ విద్యలో సమూల మార్పులు

- మ్యాథ్స్ ఎబి ఇక ఒకే సబ్జక్టుగా పరిగణన
- బాటనీ,జువాలజీ సబ్జక్టుల విలీనం
- ఏటా ఫిబ్రవరి చివరి వారంలోనే ఇంటర్ పరీక్షలు
- ఏప్రిల్ 7నుంచే ఇంటర్ తరగతులు ప్రారంభం
- ఇంటర్ బోర్డు సమావేశంలో మంత్రి లోకేశ్ ప్రకటన



**అమరావతి,మార్చి13(నినాదం న్యూస్):** ఇంటర్మీడియట్ విద్యలో కీలక సంస్కరణలకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ శ్రీకారం చుట్టారు. మంత్రి లోకేశ్ అధ్యక్షతన జరిగిన ఇంటర్ బోర్డు సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఇంటర్ మ్యాథ్స్ ఎ-బి ఒకే సబ్జెక్ట్‌గా, బోటనీ, జువాలజీ ఒకే సబ్జెక్ట్‌గా పరిగణించాలని నిర్ణయించారు. ఇకపై ఏటా ఫిబ్రవరి చివరి వారం నుంచే ఇంటర్ పరీక్షలు నిర్వహించనున్నారు. జూనియర్ కాలేజీల్లో ఎం బైపీసీ కోర్సుకు అనుమతిచ్చారు. ప్రైవేటు కళాశాలలకు దీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థులను తయారు చేసేందుకు 2025-26 విద్యా సంవత్సరం నుంచి క్యాలెండర్‌లో మార్పులు చేశారు. ఈ విద్యా సంవత్సరం నుంచి.. జూన్ 1వ తేదీకి బదులుగా ఏప్రిల్ 1 నుంచే ప్రభుత్వ కళాశాలలు ప్రారంభమవుతాయని లోకేశ్ తెలిపారు. జూన్ 1కి బదులుగా ఏప్రిల్ 7 నుంచి ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రవేశాలు జరగనున్నాయని చెప్పారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థులకు వార్షిక పరీక్షలు మార్చి 2026కి బదులుగా ఫిబ్రవరి చివరి వారం నుంచే నిర్వహించనున్నట్లు వెల్లడించారు. విస్తృత ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం ఇంటర్మీడియట్ బోర్డులో సంస్కరణలకు మంత్రి నారా లోకేష్ పచ్చజెండా ఊపారు. బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ 77వ సమావేశం అమరావతి అసెంబ్లీలోని పేషిలో మంత్రి లోకేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఇంటర్మీడియట్‌లో విద్యలో నాణ్యత ప్రమాణాలను పెంపొందించి విద్యార్థులను ప్రభుత్వ జూనియర్ కాలేజీల వైపు ఆకర్షించేలా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రైవేటు కళాశాలలకు ధీటుగా ప్రభుత్వ జూనియర్ కాలేజీల విద్యార్థులను తయారు చేసేందుకు 2025-26 విద్యాసంవత్సరం నుంచి క్యాలెండర్‌లో మార్పులు చేపట్టారు. 2025-26 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదివే విద్యార్థులకు వార్షిక పరీక్షలను మార్చి 2026కి బదులుగా ఫిబ్రవరి చివరి వారం నుంచే నిర్వహిస్తారు. ట్యాబులేషన్ రిజిస్టర్లను పూర్తిస్థాయిలో డిజిటలైజ్ చేయాలని నిర్ణయించారు. డిజిలాకర్, వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా సజావుగా ఆన్‌లైన్ యాక్సెస్ ఉండేలా 1973 నుండి 2003 వరకు ఇంటర్మీడియట్ బోర్డు ఫలితాల డేటాను డిజిటలైజ్ చేస్తారు. విద్యార్థులకు సబ్జెక్టుల ఎంపికలో సౌలభ్యాన్ని పెంచి, బహుళవిభాగ అభ్యాసాలను ప్రోత్సహించడానికి ఈ విద్యాసంవత్సరం నుంచే మొదటి సంవత్సరం విద్యార్థులకు ఎలక్టివ్ సబ్జెక్టులను 2వ సబ్జెక్టుగా ప్రవేశపెట్టనున్నారు. లాంగ్వేజెస్, సైన్స్, హ్యూమానిటీస్ విభాగాల్లోని 24 ఆప్షన్స్‌లో ఒక సబ్జెక్టును 2వ సబ్జెక్టుగా ఎంపిక చేసుకోవచ్చు. జూనియర్ కళాశాలల్లో ఎంబైపీసీ ప్రవేశపెట్టాలనే ప్రజల డిమాండ్‌కు అనుగుణంగా ఈ విద్యాసంవత్సరం నుంచి మ్యాథ్స్, బయాలజీ సబ్జెక్టులు అంతర్భాగాలుగా 6 సబ్జెక్టులతో ఎంబైపీసీ కోర్సును ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులకు 14 సబ్జెక్టులకు (సైన్స్, హ్యూమానిటీస్, లాంగ్వేజెస్ సహా) సవరించిన సిలబస్‌తో కొత్త పాఠ్యపుస్తకాలు ఈ విద్యా సంవత్సరం నుంచే అమలులోకి వస్తాయి. ఇంటర్మీడియట్‌లో ఇప్పటివరకు రెండు సబ్జెక్టులుగా పరిగణిస్తున్న మ్యాథ్స్ ఏ, బీ లను ఇకపై ఒకే సబ్జెక్టుగా విలీనం చేశారు. అలాగే బైపీసీ విద్యార్థులకు బాటనీ, జువాలజీలు కలిపి ఒకే సబ్జెక్టు ఉండేలా విలీనం చేశారు. ఈ విలీనం వల్ల ఆయా సబ్జెక్టులకు సమాన వెయిటేజీ లభిస్తుంది. ఈఏపీసెట్, జేఈఈ, నీట్ వంటి పరీక్షలకు ప్రభుత్వ కళాశాలల విద్యార్థులను సన్నద్ధం చేయడానికి సమగ్ర పోటీ పరీక్షల కోచింగ్ మెటీరియల్‌ను ఇంటర్మీడియట్ బోర్డు తయారు చేస్తుంది. ఈ మెటీరియల్ బోర్డు పోర్టల్‌లో అందుబాటులో ఉంచుతారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల విద్యార్థులకు మెటీరియల్ ను ఉచితంగా అందజేస్తారు.కాంపిటీటివ్ బేస్డ్ ఎసెస్‌మెంట్ కోసం ఇంటర్మీడియట్, సైన్స్, హ్యూమనిటీస్ విభాగాల ప్రశ్నల్లో 10 శాతం తప్పనిసరిగా బహుళ-ఎంపిక ప్రశ్నలు (ఓఅఖిలు), ఖాళీలను పూరించే రూపంలో ఒక మార్కు ప్రశ్నలు ఉండేలా కొశ్చన్ పేపర్ రూపొందించాలని నిర్ణయించారు. ఔఃూఖిఈ స్థాయి ప్రకారం సిలబస్ సవరణ, వృత్తి విద్యార్థుల కోసం డ్యుయల్ సర్టిఫికేషన్‌ను ప్రవేశపెట్టనున్నారు. నైపుణ్య పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచడానికి వీలుగా ప్రమాణాలను నిర్ణయించారు. సమగ్ర నిబంధనలను అభివృద్ధి చేయడం, ఔఃూఖిఈ స్థాయి ప్రకారం వృత్తిపరమైన సిలబస్‌ను మెరుగుపరచడం కోసం భారత ప్రభుత్వ జాతీయ మండలితో సహకరించేలా ప్రణాళిక రూపొందించారు. వృత్తిపరమైన కోర్సుల పాఠ్యాంశాలను ఎప్పటికప్పుడు పరిశ్రమలకు అవసరాలకు తగ్గట్టుగా సవరించడానికి వీలుగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటయ్యే పరిశ్రమలతో ఒప్పందాలు చేసుకోవాలని నిర్ణయించారు.

# ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో దుర్మార్గాలను ఎదుర్కొన్నం

**హైదరాబాద్,మార్చి13(నినాదం న్యూస్):** ఉమ్మడి రాష్ట్రం నుంచి ఎన్నో దుర్మార్గాలను ఎదుర్కొని వచ్చామని.. ఈ సస్పెన్షన్ తనను ఏమాత్రం భయపెట్టలేదని సూర్యాపేట ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ నేత జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్ సభ్యులతో కలిసి అంబేద్కర్ భారీ విగ్రహం ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ రోజు రాష్ట్రంలో ఏం జరుగుతుందో.. శాసనసభలో ఏం జరుగుతుందో ప్రజలంతా చూశారు. మేం మాట్లాడుతున్న సందర్భంలో దురదృష్టవశాత్తు.. శాసనసభలో ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన సభ్యులు మాట్లాడుతున్న దాన్ని లైవ్ కూడా ఇవ్వడం లేదని ప్రజలు మాకు చెబుతున్నరు. అయినప్పటికీ ఈ ప్రభుత్వం నిజాలు దాచిపెడుతామనుకుంటే సాధ్యం కాదని అన్నారు. శాసనసభలో ఒక్కరోజు కూడా అన్‌పార్లమెంటరీ వర్డ్ కానీ, ఇతరులను కించపరిచేవిధంగా, శాసనసభ హుందా తనాన్ని తగ్గించే విధంగా కానీ నేను ఎప్పుడూ మాట్లాడలేదు. ప్రత్యేకించి చైర్‌కు సంబంధించి.. స్పీకర్ అధికారాలు ఏందో.. స్పీకర్ విధులు ఏంటో అన్నీ నాకు తెలుసు. ఎక్కడా కూడా స్పీకర్ గౌరవానికి భంగం కలిగించే పద్ధతుల్లో మాట్లాడలేదు. ఇది కేవలం ప్రభుత్వ కుట్ర. ఈ చర్యకు స్పీకర్ సమ్మతిస్తరని నేను అనుకోవడం లేదు. ఎంత దురదృష్టకరమంటే.. జరిగింది చర్చ నాకు, కాంగ్రెస్ పార్టీకి మధ్యన.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### -మండల విద్యాధికారి ఆరేపల్లి రాజయ్య



**సుల్తానాబాద్, మార్చి 13 (నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లోనే అనుభవం కలిగిన అధ్యా పకులచే నాణ్యమైన విద్య బోధన లభిస్తుందని మండల విద్యాధికారిఆరేపల్లి రాజయ్య విద్యార్థు లకు పిలుపునిచ్చారు. గురువారం సుల్తానాబాద్ మండలంగర్రెపల్లి జడ్. పి.హెచ్.ఎస్ నందు స్కూల్ కాంప్లెక్స్ నందు ట్విని0గ్ ఆఫ్ స్కూల్ ప్రోగ్రాం ని ర్వహించారు. ఈ కార్యక్రమానికి గర్రెపల్లి కాంప్లెక్స్ పరిధిలోని యుపి ఎస్ నారాయణ రావుపల్లి, గొ ల్లపల్లి, ఐతరాజ్ పల్లి,కాట్నపల్లి పాఠశాలలోని 5, 6,7 వ తరగతి పిల్లలు పాల్గొని గర్రెపల్లి పాఠశాల లోని మౌలిక వసతులు విద్యాబోధనలను తిలకిం చినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మం డల విద్యాధికారి రాజయ్య హాజరై మాట్లాడారు, పాఠశాలలో ఉన్న ఐ ఎఫ్ పి పానెల్, ల్యాబ్, స్పో ర్ట్స్, డైనింగ్ హాల్, లైబ్రరీ మొదలగు వసతులను గూర్చి తెలియజేస్తూ తెలంగాణ ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతంచేయడానికి మౌలిక వసతు లు కల్పిస్తుందన్నారు. విద్యార్థులు అందరూ ప్రభు త్వ పాఠశాలల్లోనే చదువుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గర్రెపల్లి హెచ్ఎం వి. కవిత, యుపిఎస్ పాఠశాలల హెచ్ఎంలు పి లచ్చయ్య, అంజయ్య, చంద్రమౌళి, తిరుపతిరెడ్డి, మహిపాల్ రెడ్డి, రాజయ్య, సి అర్ పి కిరణ్ తదితరులు పాల్గొ న్నారు.

## సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలి

### -సిపిఎం పార్టీ నాయకుల డిమాండ్



**మంథని టౌన్ మార్చి 13 (నినాదం న్యూస్):** మంథని మున్సిపాలిటీ పరిధిలోని శ్రీపాద కాలనీలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేశారు . ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ 20 సంవత్సరాలుగా పేదలు శ్రీపాద కాలనీలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని ఇక్కడ కనీసం మట్టి రోడ్లు కూడ లేవని వర్షాకాలంలో మోకాళ్ళ మంటి బురదలో నడవాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. అదే మంథని పట్టణంలో భవంతులు, ధనవంతులు వున్న చోట రోడ్డుమీద రోడ్డు వేస్తూ ప్రైవేట్ వెంచర్లలో రోడ్లు వేస్తూ కోట్లాది రూపాయలు ఖర్చు పెడుతున్న పాలకులకు అత్యంత పేదలు ఉండే శ్రీపాద కాలనీ ప్రజలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారిన ప్రజల సమస్యలు మారడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు .ఇప్పటికైనా పాలకులు ,అధికారులు స్పందించి శ్రీపాద కాలంలో సిసి రోడ్లు వేసి స్థానిక సమస్యలనుపరిష్కరించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో పేదలను కలుపుకొని ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామనిహెచ్చరించారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు గొర్రెంకల సురేష్ , బావు ,రవి , విరుగురాల ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ చెలిమల సుగుణకుమారి



**మంథని టౌన్ మార్చి 13 (నినాదం న్యూస్):** మంథని పట్టణం లో మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ తండ్రి ఇనుముల శంకరయ్య ఇటీవల మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని గురు వారం మాజీ ఎంపీ చెలిమెల సుగుణ కుమారి పరామర్శించి ప్రాగాఢ సానుభూతితెలియపరిచారు. సతీష్ తండ్రి ఇనుముల శంకరయ్య మృతి చెందడం కలత చెందిందని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆమె ఓదార్చారు. మృతుని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించారు. ఆమెతోపాటు డాక్టర్ మార్వాక రాజేంద్ర ప్రసాద్, మంథని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పట్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సుల్తానాబాద్‌లో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలు



**సుల్తానాబాద్, మార్చి 13 (నినాదం న్యూస్):** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వ కుంట్ల కవిత జన్మదిన వేడుకలు మండల బి ఆ ర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించా రు.గురువారం సుల్తానాబాద్ మండల కేంద్రం లో ని నెహ్రూ విగ్రహం వద్ద సుల్తానాబాద్ మండల బిఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీ ట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బి ఆర్ఎస్ శ్రేణులు ఎమ్మెల్సీ కవితకు జన్మదిన శుభా కాంక్ష లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, గర్రెపల్లి సింగిల్ విండో ఛైర్మన్ జూపల్లి సందీప్ రావు, మాజీ ఎంపిటిసి సూర శ్యామ్, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, బోయ రాజ మల్లయ్య, మోల్గూరి అంజయ్య, తిప్పారపు దయాకర్, పురం రమణ, గందే.మల్లికార్జున్,సర్వేష్ తదితరులు పా ల్గొన్నారు.

## 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

### -జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్



**సుల్తానాబాద్, మార్చి 13 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండలంలో అక్రమంగా తరలిస్తు న్న 30 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నామని జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ తె లిపారు. గురువారం జిల్లా పౌరసరఫరాల శాఖ అ ధికారి రాజేందర్ పక్కసమాచారంతో సుల్తానాబాద్ మండలం దేవునిపల్లి గ్రామంలో ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది తో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భం గా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ మాట్లాడుతూ, సుల్తానాబాద్ మండలం దేవుని ప ల్లి గ్రామంలో అక్రమంగా నిల్వ ఉన్న 30 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తనిఖీల్లో పట్టుకోవడం జరిగింద ని అన్నారు.సీజ్ చేసిన రేషన్ బియ్యాన్ని ఎం. ఎ ల్.ఎస్ పాయింట్ కు తరలించామని, ఆటోను పో లీస్ స్టేషన్లో అప్పగించడం జరిగిందని పౌరసరఫ రాల అధికారి తెలిపారు.ఈ తనిఖీలలో డిప్యూటీ తహసిల్దారులు రవీందర్, మహేష్ కుమార్, ఎ న్ఫోర్స్మెంట్ సంబంధిత అధికారులు, తదితరులు జిల్లా పౌర సరఫరాల అధికారి వెంట ఉన్నారు.

## మాంసం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు




**మంథని మార్చి 13 (నినాదం న్యూస్):** ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామనికి చెందిన కేతిరి అంజి అడవి జంతువుల మాం సాన్ని విక్రయిస్తు న్నాడని సమాచారం మేరకు మంథని ఫారెస్ట్ అధికారులు తనిఖీలు చేయగా రెండు కొండ గొర్రెల మాంసాలను విక్రయించి వాటి తలలు, కాళ్ళను ఫ్రిజ్లో భద్రపరచగా అంజిని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరిచారు. అడవి జంతువులను వేటాడితె చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని ఫారెస్ట్ రేంజ్ అధికారి రమేష్ తెలిపారు.

# గంజాయి విక్రయాలపై పోలీసులు ఉక్కు పాదం

### -గంజాయి విక్రయ దారులు అరెస్టు : డిసిపి భాస్కర్



**చెన్నూర్ మార్చి13 (నినాదం న్యూస్) :** నిషేధిత గంజాయి విక్రయదారులపై పోలీసులు ఉక్కు పాదం మోపుతున్నారు. గురువారం గంజాయి విక్రయిస్తున్న పలువురుని భీమారం పోలీసులు అరెస్ట్ చేశారు. మంచిర్యాల డిసిపి భాస్కర్ గురువారం వివరాలు వెల్లడించారు. భీమారం ఎస్.ఐ శ్వేత కచ్చితమైన సమాచారం మేరకు గ్రామ శివారలో నేషనల్ హైవే రోడ్డు పక్కన్న, కర్త డిపో ఎదురుగా పలువురు నిందితులను పట్టుకున్నారు. విచారించగ, దుర్గం సందీప్ మరియు దుర్గం సంజయ్ అనువారు మహారాష్ట్ర లోని చంద్రాపూర్ కి వెళ్ళి అక్కడ రైల్వే స్టేషన్ దగ్గర గుర్తుతెలియని వ్యక్తుల వద్ద గంజాయి కొనుక్కొని వచ్చి, ఇక్కడ చుట్టుపక్కల ప్రాంతాలలో గంజాయి తాగే వారికి తక్కువ మొత్తం లో అమ్మి వచ్చిన డబ్బులని వారి చెడు వ్యాసనాలకి వాడుకుంటారు. ఇదే క్రమంలో ఈనెల 11న వారిద్దరూ చంద్రాపూర్ కి వెళ్ళి అక్కడ రైల్వే స్టేషన్ దగ్గర గుర్తుతెలియని వ్యక్తి వద్దనుండి సుమారు ఒక కిలోన్నర గంజాయిని కొనుక్కొని వచ్చి, ఈరోజు ఉదయం భీమారం గ్రామశివారులో వనపర్తి కరుణ సాగర్ మరియు రావుల ఆదర్శ్ లకు అమ్ముతుండగా భీమారం ఎస్.ఐ తన సిబ్బంది. తో కలిసి నిందితులను పట్టుకున్నారు. పంచుల సమక్షంలో నేరాంగీకార సాంగ్మూలాలను నమోదు చేసిన తర్వాత, నిందితులు దుర్గం సందీప్, దుర్గం సంజయ్, కరుణ సాగర్ మరియు రావుల అధర్శ ల యొక్క నేర అంగీకారం మేరకు భీమారం బస్ స్టాండ్ వద్ద నిందితులు రామటింకీ స్వస్తిక్ కుమార్ మరియు జునేరి శ్రీనివాస్ లను పట్టుకుని అదుపులోకి తీసుకుని, పంచుల సమక్షంలో నేరాంగీకార వాంగ్మూలాలను నమోదు చేసిన నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండుకు పంపుతున్నామని పేర్కొన్నారు.నిందితుల వద్ద నుండి గంజాయి, నగదు స్వాధీనం చేసుకున్నారు చాకచక్యంగా వ్యవహరించిన అధికారులందరినీ మంచిర్యాల డిసిపి అభినందించారు.

### అంబరాన్నంటిన పారమిత

## పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు సంబరాలు



**కరీంనగర్, మర్చి 13(నినాదం న్యూస్):** స్థానికనగరంలోని మంకమ్మతోటలోని పారమిత ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థుల విగమ (వీడ్కోలు)అనే పేరు తో సంబరాలు ఆనందంగా అట్టహాసంగా నిర్వహించారు. ఇట్టి వేడుకలను పారమిత విద్యా సంస్థల డైరెక్టర్స్ అనుకర్ రావు, వినోద రావు జ్యోతి ప్రజ్వలన చేసి వీడ్కోలు కార్యక్రమన్ని ప్రారంభించారు. కార్యక్రమాన్ని ముఖ్య అతిది గా విచేసిన పారమిత విద్యా సంస్థ అధినేత ఇ ప్రసాద్ రావు ప్రసంగిస్తూ పలు సూచనలు చేశారు. భవిష్యత్తులో ఏ విధంగా సమాజంలో ప్రత్యేక స్థానం ఏర్పరుచుకోవాలో తెలిపారు. సుమారు పదకొండు సంవత్సరాలుగా పారమిత విద్యాసంస్థల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు ఇక ముందు మెదిలే తీరులో పారమిత పాఠశాల క్రమశిక్షణ ప్రతిబింబించాలని తెలియజేశారు. విద్యార్థులు వారి పాఠశాల విద్యను పారమిత విద్యాసంస్థలో అభ్యసించి ఉన్నత విద్యాభ్యాస నిమిత్తము పాఠశాలను వదిలి వెళ్తున్నందుకు వారి జ్ఞాపకాల మధురాను భవాలను నెమరు వేసుకుంటూ ఒకింత బాధ పడ్డారు, అత్యుత్తమ ప్రతిభ గల ఉపాధ్యాయ బృందం బోధనతో విషయ పరిజ్ఞానం నైతిక విలువలు అలవర్చుకొని వారిని ఆదర్శంగా తీసుకుంటూ జీవితంలో మరో అడుగు ముందుకు వేసి, రాబోయే బోర్డు పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విద్యాసంస్థకు, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. వీడ్కోలు కార్యక్రమము ఆధ్యంతము ఆనందభరితంగా ఉల్లాసంగా కొనసాగింది. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన డ్యాన్సులు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల ఛైర్మన్ డా.ఇనుగంటి ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, రాకేష్, అనుకర్ రావు , టి యస్వి.రమణ, వినోదరావు, వి.యు.యం ప్రసాద్, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.


## యోగా చాంపియన్‌కు సన్మానం



**కరీంనగర్, మర్చి 13(నినాదం న్యూస్):** సీనియర్ నేషనల్ యోగాసన చాంపియన్షిప్ లో ఐదవ స్థానం కైవసం చేసుకున్న ఆమని పటేల్ జాపతిను జిల్లా కలెక్టర్ పమేల సత్పతి ఘనంగా సన్మానించారు. జాపతి ఆమని గత నెలలో కేరళలోని త్రివేంద్రంలో జరిగిన జాతీయ సీనియర్స్ యోగాసన ఛాంపియన్షిప్లో అద్వితీయంగా రాణించి ఐదవ స్థానం సాధించింది.ఈ సందర్భంగా గురువారం కలెక్టరేట్లో తెలంగాణ యోగ అసోసియేషన్ , కరీంనగర్ జిల్లా యోగ అసోసియేషన్ బాధ్యుల సమక్షంలో ఆమనిని ఘనంగా సన్మానిం చారు. భవిష్యత్తులో మరిన్ని పతకాలు సాధించి అంతర్జాతీ య స్థాయికి ఎంపి కవ్వాలని కలెక్టర్ ఆకాంక్షించారు. కరీం నగర్ జిల్లా యోగా క్రీడాకారు లు గత కొన్ని నెలలుగా అద్భుత మైన ప్రదర్శనతో జాతీయ, అంత ర్జాతీయ వేదికలపై రాణించడం సంతోషదాయ కమన్నారు. ప్రతిభావంతులకు ప్రభుత్వం పక్షానప్రోత్సాహించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన శాఖ అధికారి వి శ్రీనివాస్, తెలంగాణ యోగ అసోసియేషన్ ఛైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి సిద్ధారెడ్డి జిల్లా యోగా అసోసియేషన్ ఉపాధ్యక్షులు కన్న కృష్ణ, యోగా కోచ్ లు వి. కిష్టయ్య, గుంటి రామకృష్ణ , పి మల్లేశ్వరి, జె రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో దొంగల హల్ చల్

### -పట్టపగలే దొంగతనం
### -వరుస దొంగతనాలతో ప్రజలు బెంబేలు



**కోరుట్ల నినాదం న్యూస్ (మార్చ్ 13 ):** కోరుట్ల పట్టణంలో వరుస దొంగతనాలతో ప్రజలు బెంబేలెత్తున్నారు. పట్టణంలోని రాంనగర్ ప్రాంతం లో పట్టపగలే ఐలాపూర్ పద్మా రాణి భర్త శేఖర్ ఇంటిలో బుధవారం ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో ఇంటి తాళం పగలగొట్టి బెడ్ రూం లో ఉన్న 4లక్షల రూపాయలు, 2 తులాల బంగారం ఎట్టుకుపోయారు. పద్మా రాణి బట్టల వ్యాపారం చేస్తూ జీవిస్తారు. ఆమె ఉదయం 11 గంటలకు ఇంటి కి తాళం వేసి 12 గంటలకు వచ్చే సరికి దొంగలు తాళం పగలగొట్టి నగదు, బంగారం ఎత్తుకొని పోయారు. రామ్ నగర్ లో గత రెండు నెలలుగా 3 దొంగతనాలు జరిగాయి. దొంగలు తాళం వేసిన ఇల్లని టార్గెట్ చేసుకొని వాటిని రెక్కి నిర్వహించి దొంగతనాలు చేస్తున్నారు. దాంతో ప్రజలు ఎప్పుడు ఏం జరుగుతుందో భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇంటికి తాళం వేసి మార్కెట్ కు వెలిదామన్న బయపడుతున్నారు. ఇప్పటికైనా పోలీసులు చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## హోలీ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

### -శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవు
### -హుజురాబాద్ సిఐ తిరుమల్ గౌడ్



**జమ్మికుంట, మార్చి 13 (నినాదం న్యూస్):** హోలీ పండుగ సందర్భంగా నిబంధనలు ఉల్లంఘిస్తూ శాంతి భద్రతలకు విగాథం కలిగిస్తే చర్యలు తప్పవని హుజురాబాద్ టౌన్ సిఐ తిరుమల్ గౌడ్ హెచ్చరించారు. హోలీ పండుగని పురస్కరించుకుని గురువారం వాహన తనిఖీల్లో భాగంగా ఆయన మాట్లాడారు. హోలీని సాంప్రదాయబద్దంగా జరుపుకోవాలని సూచించారు. మద్యం సేవించి రోడ్లపై హంగామా సృష్టిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. హోలీ పూర్తి అయిన అనంతరం కాలువలోకి బావుల ,లోతుగా ఉన్న కెనాల వద్దకి వెళ్లకూడదని ఆయన సూచించారు. పోలీస్ యంత్రాంగం హోలీకి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ద్విచక్ర వాహనాలపై ట్రిపుల్ రైడ్ చేస్తే కేసులు నమోదు చేస్తామని మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## ఉత్తమ ఫలితాలు సాధించాలి



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 13(నినాదం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు విలువలు కలిగిన గుణాత్మక విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతి బాపూలే, తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయం, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా సందర్శించి తరగతి గదులు, వంట శాల, హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున విద్యార్థులకు ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు సన్నద్ధం చేయాలని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నూతన మెనూ ప్రకారం సకాలంలో విద్యార్థులకు పౌష్టికాహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వేసవికాలంలో వడదెబ్బకు గురి కాకుండా పాటించవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది సమయపాలన పాటిం చాలని, విధుల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులు పఠనా సామర్థ్యాలను పరీక్షించి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.

## సిఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**కరీంనగర్, మర్చి 13(నినాదం న్యూస్):** ప్రతిపక్షాలను ఎదుర్కొనే దమ్ము లేక ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ని సస్పెండ్ చేయడం సిగ్గుచేటు రైతుల గురించి మాట్లాడితే సస్పెండ్ చేయడమా.మీరు చెప్పే అబద్ధాలను మీ దొంగ ఆరు గ్యారంటీల పైనా ప్రజల గొంతుకగా నిలదీసినందుకు సస్పెండ్ చేస్తారాఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి పైన ఉన్న సస్పెన్షన్ ఎత్తివేయాలి మాజీ జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్ జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేసినందుకు నిరసనగా మానకొండూరు మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాళ్లపల్లి శేఖర్ గౌడ్, శాతరాజు యాదగిరి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## జల్సాల కోసం దొంగతనాలు

### -అంతర్ జిల్లా దొంగ అరెస్టు



**చెన్నూరు మార్చి13(నినాదం న్యూస్) :** జల్సాల కోసం చోరీలకు పాల్పడుతున్న దొంగను చెన్నూరు పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. అల్లెపు కృష్ణ ( 47) సిద్దిపేట్ టౌన్ నివాసి. ఈనెల 10న చెన్నూర్ పట్టనంకు చెందిన జంగ మనెమ్మ ఆమె తన పని నిమిత్తం పాత బస్ స్టాండ్ ఏరియాకు రాగా ఒంటరిగా ఉన్న ఆమెను గమనించి ఆమెను వెంబడించి తన వద్దకు వచ్చి మాటలు కలిపి ఆమెను గ్రోమోర్ షాప్ పక్కన గల నిర్మానుష్య ప్రదేశంకు తీసుకొని వెళ్ళి అక్కడ వృద్దురాలిని తన మెడలో ఉన్న బంగారు గొలుసు ఇవ్వమని లేకపోతే గొంతు నులిమి చంపుతానని బెదిరించి బలవంతంగా వృద్దురాలి మెడలో ఉన్న 2 తులాల బంగారు గొలుసును లాక్కొని అక్కడి నుండి పారిపోయినాడు. అనంతరం జంగ మనెమ్మ ఫిర్యాదు మేరకు ఎస్సై వెంకటేశ్వర్ రావు గారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తూ. అట్టి దొంగని పట్టుకోవడానికి స్పెషల్ టీమ్ ఏర్పాటు చేసి గాలిస్తుండగా గురువారం ఉదయం 8 గంటలకు ఎస్సై వెంకటేశ్వర్ రావు తన సిబ్బందితో కలిసి కొత్త బస్ స్టాండ్ సమీపంలో పెట్రోలింగ్ చేస్తుండగా నిందితుడు పోలీసు వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా అతన్ని పట్టుకున్నారు. అతని వద్ద ఉన్న 2 తులాల బంగారు గొలుసు స్వాధీనం చేసుకున్నారు. అతను జల్సాలకు, మద్యానికి అలవాటు పడి కూలి పనులు చేయడం ద్వారా వచ్చిన డబ్బులు జల్సాలకు, మద్యం తాగడానికి సరిపోక దొంగతనలు చేస్తున్నాడు. అ అతని పై గతంలో పలు పోలీసు స్టేషన్ లో పలు కేసులు నమోదు అయ్యాయి. పలమార్లు జైలుకు వెళ్లి వచ్చి మళ్లీ దొంగతనాలకు పాల్పడినాడు. అతన్ని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులను సిబ్బందిని రామగుండం సిపి మంచిర్యాల్ డిసిపి జైపూర్ ఏసిపి అభినందించారు.

## విజేత.. శ్రీరాంపూర్ జట్టు

### బహుమతులు అందజేసిన జిఎం



**మంచిర్యాల ప్రతినిధి, మార్చి 13 (నినాదం న్యూస్):** క్రీడల్లో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని శ్రీరాంపూర్ జిఎం శ్రీనివాస్ పేర్కొన్నారు. శ్రీరాంపూర్ లోని ప్రగతి స్టేడియంలో ఈనెల 11, 12,13 తేదీలలో సింగరేణి ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్స్ క్రికెట్ టోర్నమెంట్ జరిగింది. తొమ్మిది డివిజన్ లు పోటీలో పాల్గొనగా గురువారం ఫైనల్ మ్యాచ్ లో శ్రీరాంపూర్ ఏరియా జట్టు కొత్తగూడెం కార్పొరేట్ గట్టుపై విజయం సాధించింది. జనరల్ మేనేజర్ శ్రీనివాస్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల మధ్య స్నేహపూర్వక వాతావరణం నెలకొల్పడానికి ఇలాంటి టోర్నమెంట్ లు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ కిషన్ రావు ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ జెట్టి శంకర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలి

**చేవెళ్ల మార్చి 13(నినాదం న్యూస్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలోని భూ పోరాట కేంద్రం సిపిఐ కాలనీ పేస్ 2 లో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల హాజరై మాట్లాడుతూ మహిళలు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని తెలిపారు. దేశ జనాభాలో సగభాగం మహిళలు ఉన్న 33 శాతం రిజర్వేషన్ కూడా అమల్లోకి రాకపోవడం చాలా బాధాకరంగా ఉందని ప్రభుత్వాలు ప్రకటనలకే తప్ప మహిళలను ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అభివృద్ధి చెందడం కోసము చర్యలు చేపట్టడం




లేదని ఆవేదన వ్యక్తం చేశారు నిర్భయ దిశ లాంటి ఎంతో కఠినమైన చట్టాలు వచ్చినా దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని చట్టాలు పకడ్బందీగా అమలు చేయవలసిన బాధ్యత ప్రభుత్వాలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు ఆదిమ కాలము నుండి ఈనాటి వరకు ఏదో రకంగా మహిళలు హింసకు గురవుతూనే ఉన్నారని ఆడపిల్లలు చదువులో రాణించి ఈ సమాజాన్ని సమాజంలో మహిళలపై ఉన్న రుగ్మతలను రూపుమాపాలని తెలిపారు దేశవ్యాప్తంగా 20 శాతం మహిళలు పౌష్టిక ఆహార లోపం వల్ల రక్తహీనతతో బాధపడుతున్నారని ప్రభుత్వాలేమో నిత్యవసర వస్తువులు ధరలను పెంచుతూ పోతూ ఉంటే చాలీచాలని జీతాలతో కూలీలతో పేద ప్రజలు పేద మహిళలు పౌష్టికాహారాన్ని ఎలా తీసుకుంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు ఈ సందర్భంగా మహిళలు అందరు కలిసి కేకు కట్ చేసి ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకున్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ మండల పార్టీ కార్యదర్శి సత్తిరెడ్డి బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య మండల మహిళా సమాఖ్య నాయకురాలు వెంకటమ్మ లలిత విజయమ్మ రమాదేవి వినోద సుగుణమ్మ అంజమ్మ జయమ్మ యాదమ్మ రాములమ్మ చంద్రకళ బాబురావు యాదగిరి శ్రీకాంత్ పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సంప్రదాయ పద్ధతుల్లో హెూలీ జరుపుకోవాలి



**భీమదేవరపల్లి మార్చి 13 (నినాదం న్యూస్):** సంప్రదాయ పద్ధతుల్లో జరుపుకోవాలి అనివరంగల్ పోలీస్ కమిషనర్ ప్రజలకు పిలుపునిచ్చారు. హెూలీ పండుగ సందర్భంగా హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు వంగర ఎస్సై దివ్య సూచనలు చేస్తూ సహజ సిద్ధమైన రంగులను వినియోగిస్తూ హెూలీ పండుగను ప్రశాంతవంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, ముఖ్యంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, హెూలీ అనంతరం యువత స్నానాల కోసం శివారు ప్రాంతాల్లోని చెరువులు, లోతట్టు ప్రాంతాలకు వెళ్ళవద్దని, ఒక వేళ వెళ్ళాల్సి వస్తే తగు జాగ్రత్తలను పాటించాలని, బహిరంగ ప్రదేశాలపై, అనుమతి లేకుండా వ్యక్తులపై, మహిళలు, వాహనాలపై రంగులు చల్లడం బైకులపై, కార్లల్లో గుం పులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై చర్యలు తప్పవని. హెూలీ పండుగను సజావుగా జరుపుకొ నేందుకు వరంగల్ పోలీస్ స్టేషన్పరిధిలోముమ్మర పెట్రోలింగ్ నిర్వహించబడుతుందని, ప్రజలను ఇబ్బందులకు గురి చేసే వారిపై పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారని తెలిపారు.

## స్వయం ఉపాధి రంగాలలో రాణించాలి

**బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి**



**చేవెళ్ల మార్చి13 (నినాదం న్యూస్):** యువత స్వయం స్వయం శక్తితో ఆర్థిక రంగాలలో రాణించాలని బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవరెడ్డి అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపాలిటీ కేంద్రంలో యాక్సిస్ బ్యాంకన శ్రీధర్ గౌడ్ గుర్రాల బాల్ రెడ్డి నూతన ఆద్య చికెన్ సెంటర్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి యువ నాయకుడు డాక్టర్ వైభవ్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు కస్టమర్లకు నాణ్యమైన పరిశుభ్రమైన చికెన్ అందిస్తూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ దీక్షకు మాజీ జడ్పీ చైర్మన్ సంఘీభావం



**భీమదేవరపల్లి మార్చి 13 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లో గత నాలుగు రోజులుగా ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు చేసిన తర్వాతనే తెలంగాణ రాష్ట్రంలో గ్రూప్ 1,2 ఉద్యోగాలను భర్తీ చేయాలన్న డిమాండ్ తో భీమదేవరపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కడారి ప్రభాస్ ఆధ్వర్యంలో దీక్ష 4వ రోజు కొనసాగుతుంది. గురువారం హనుమకొండ జిల్లా మాజీ జడ్పీ చైర్మన్ డాక్టర్ మారపల్లి సుధీర్ కుమార్ ఈ దీక్ష స్థలికి చేరుకొని దీక్షకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మండల సురేందర్ మాడుగుల అశోక్ రేణుకుంట్ల బిక్షపతి, మాట్ల వెంకటస్వామి, అంబాల చక్రపాణి, తాడూరి చిరంజీవి తాళ్లపల్లి ఆశీర్వాదం, బొక్క రాజు,తదితరులు పాల్గొన్నారు.



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, మార్చి14,(నినాదం న్యూస్)** మల్కాజిగిరి సర్కిల్ మౌలాలీ డివిజన్ పరిధి ప్రగతి నగర్ కాలనీలో గురువారం కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో కాలనీ నాయకులు సంపత్ కుమార్ తో పాటు సీనియర్ నాయకుడు గున్నాల చంద్రశేఖర్ యాదవ్. తదితరులు ఉన్నారు.

# ఇక నీరాకేఫ్ కల్లు గీత ఆర్థిక సహకార సంస్థకు

**- టూరిజం శాఖ నుండి బదిలీ చేస్తూ ప్రభుత్వ నిర్ణయం**

**-తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం హర్షం**

**- బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ధన్యవాదాలు**

**- సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు వెంకట నరసయ్య**



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, మార్చి14,(నినాదం న్యూస్):** హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులో ఉన్న నీరాకేఫ్ టూరిజం శాఖ పరిధిలో ఉండడంతో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో పలు మార్లు చర్చలు జరిపి నీరాకేఫ్ భవనం దాని పరిధిలో ఉన్న ఆస్తులను తెలంగాణ కల్లు గీత ఆర్థిక సహకార సంస్థకు బదిలీ చేస్తూ గురువారం ఇరు శాఖల మంత్రులు ఒప్పందాల పై సంతకాలు చేయడం జరి గింది. ఇప్పటి దాకా టూరిజం శాఖ పరిధిలో ఉన్న నీరాకేఫ్ ఇక నుండి కల్లు గీత ఆర్థిక సహకార సంస్థ ఆధ్వర్యంలో నడవనుంది. నీరా కేఫ్ ను టాడి కార్పొరేషన్ కు అప్పగించాలని డిమాండ్ చేస్తూ కల్లుగీత కార్మిక సంఘం ఇతర సంఘాలను కలుపుకొని 2023 సెప్టెంబర్ నుండి ఆందోళన చేపట్టింది. సంబంధిత అధికారులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. ఫలితంగా ఈరోజు నిర్ణయం తీసుకోవడం సంతోషకరం.. అందుకు కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ జూపల్లి కృష్ణారావు కు , సంబంధిత అధికారులకు తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ అధ్యక్షులు వెంకట నరసయ్య గౌడ్, కార్యదర్శి కప్పల లింగంగౌడ్ ధన్యవాదాలు తెలిపారు.

# పంట ఎండిపోందని బోరు వేస్తుంటే అడ్డుకుంటున్నారు

**ఓ ఎస్ఐ కటుంబ సభ్యులు దౌర్జన్యం చేస్తున్నారని వృద్ధ దంపతుల ఆవేదన**



**భీమదేవరపల్లి మార్చి 13 (నినాదం న్యూస్):** బావిలో నీరు అడుగంటడంతో వరి పంట ఎండిపోతుందని బోరు వేస్తుంటే ఓ ఎస్ఐ అండతో వారి కుటుంబం అడ్డుకుంటున్నారని వృద్ధ దంపతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. గురువారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం మల్లారం గ్రామానికి చెందిన గుండెల్లి సుదర్శన్ సులోచన దంపతులు మీడియాతో మాట్లాడారు. వారు తెలిపిన వివరాల మేరకు వీరికి గ్రామ శివారులో 201, 204 సర్వే నంబర్లలో సుమారు 30 గుంటల వ్యవసాయ భూమి ఉంది. అందులో వరిపంట వేయగా, బావిలో నీరు అడుగంటిపోయింది. పంట ఎండిపోతుండటంతో వేరే మార్గం లేక బోరు వేయాలని నిర్ణయించుకున్నారు. బోరు వేస్తుంటే కొంత దూరంలో భూమి గల ఓ ఎస్ఐ కుటుంబ సభ్యులు అడ్డుకుని దౌర్జన్యం చేస్తున్నారని వాపోయారు. గతంలో వీరి బావి సమీపం లోనే సదరు ఎస్ఐ కుటుంబీకులు మూడు బోర్లు వేసుకున్నారని తెలిపారు. అప్పుడు మేము అభ్యంతం తెలుపలేదని, మేము బోరు వేస్తుంటే ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఈ అంశంపై తహశీల్దార్ ప్రవీణ్ కు పిర్యాదు చేయగా రెవెన్యూ సిబ్బందితో వచ్చి విచారణ చేపడుతానని చెప్పినట్లు తెలిపారు.

# ఘోర రోడ్డు ప్రమాదం రెండు బైకులు ఢీ

**- ఒకరు మృతి, ఇద్దరి పరిస్థితి విషమం**




**చేవెళ్ల మార్చి 13 (నినాదం న్యూస్):** రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొని ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన షాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గురువారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలోని బోడం పహాడ్ రైతువేదిక దగ్గర బోడం పహాడ్ గ్రామానికి చెందిన బైకులు ఎదురు ఎదురుగా ఢీకొన్నారు. ఈ రోడ్డు ప్రమాదంలో ఎం సుధాకర్ వయస్సు 45 సంవత్సరాలు, వృత్తి పరిగి ఆర్టీసీ బస్ డిపోలో బస్సు డ్రైవర్ గా విధులు నిర్వహించే సుధాకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. అదే గ్రామానికి చెందిన బాలయ్య వయసు 60 సంవత్సరాలు రజనీకాంత్ 35 సంవత్సరాలు తీవ్ర గాయాల పాలయ్యారు. 108 సహాయంతో షాద్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వీరి పరిస్థితి విషమంగా ఉందని శంషాబాద్ లోని హాస్పిటల్ కి తరలించారు. ఇద్దరి పరిస్థితి విషమంగానే ఉంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సిఐ కాంత రెడ్డి తెలిపారు.

# సరస్వతి పుష్కరాల పనుల్లో వేగం పెంచండి

**గడువులోగా పనులు పూర్తి చేయాలి**

**భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**మహాదేవపూర్ మార్చి 13, ( నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా దక్షిణ కాశి శైవ క్షేత్రమైన కాళేశ్వరం సరస్వతి పుష్కరాల పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులకు ఆదేశించారు. గురువారం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి కాళేశ్వరంలోని ఈవో కార్యాలయంలో పలు శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే నెలలో జరిగే పుష్కరాల అభివృద్ధి పనులు ఏప్రిల్ 25 వరకే అన్ని పనులు పూర్తి చేయాలని స్నాన ఘాట్లు, శానిటేషన్, త్రాగునీటి సదుపాయాల పనులు గడువులోగా పూర్తిచేసే చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుండా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడం ముఖ్యమని అన్నారు. పనుల పురోగతిపై ప్రతివారం సమీక్షించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ వాచ్ టవర్ ఏర్పాటు చేయాలని వాహనాల పార్కింగ్ స్థలాలు గుర్తించి వెంటనే నివేదిక అందజేయాలని తెలిపారు. వీఐపీ ఘాట్ నుంచి స్నాన ఘట్టాల వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణం, సరస్వతి మాత విగ్రహ ఏర్పాటు స్థలాలను పరిశీలించారు.అనంతరం ఆర్కిటెక్చర్ ఏజెన్సీ సరస్వతి పుష్కరాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఇరిగేషన్ ఈ ఈ తిరుపతి, పి ఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మధుసూదన్, డిపిఓ నారాయణరావు, విద్యుత్ డి ఈ రామిరెడ్డి, కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి , డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ,మహదేవపూర్ సిఐ రామచంద్ర రావు, కాలేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి ,దేవస్థానం ఈవో మహేష్, ఆర్కిటెక్చర్ సూర్యనారాయణ తో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కస్టమర్లకు బహుమతుల అందజేత




**మహాదేవపూర్ మార్చి 13, ( నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని భారత్ పెట్రోలియం బంకులో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఫ్యూలింగ్ మహా ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా డ్రా ద్వారా ఎంపికైన పదిమంది కస్టమర్లకు గురువారం సీఐ రామచంద్రరావు చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా బిపిసిఎల్ డీలర్ చల్లా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా భారత్ పెట్రోలియం బంకుల్లో డీజిల్ పెట్రోల్ పోయించుకున్న కస్టమర్లకు టోకెన్లు ఇచ్చామని వాటిని భారత్ పెట్రోలియం కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన డ్రాలలో ఎంపికైన వారికి ఈ బహుమతులు అందజేశామని వివరించారు. ఈ కార్యక్రమంలో బంకు మేనేజర్ కిరణ్, సిబ్బంది కస్టమర్లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సోలిస్ ఐ హాస్పిటల్ ఆధ్వర్యంలో గ్లోకోమా వాక్

**- పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు**




**కాప్రా మార్చి 13 ( నినాదం న్యూస్):** ప్రపంచ గ్లకోమా వారోత్సవాల్లో భాగంగా గ్లకోమా వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈసీఐఎల్ చౌరస్తా నుండి రాధికా చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు గురువారం సోలిస్ ఐ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రపంచ గ్లకోమా వాక్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కుషాయిగూడ లయన్స్ హాస్పిటల్ చైర్మన్ కొత్త రామారావు, సంస్థ డైరెక్టర్ మహేష్ తదితరులు అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్త రామారావు మాట్లాడుతూ ప్రపంచ గ్లకోమా వారోత్సవాల్లో భాగంగా ప్రజల్లో గ్లకోమా వ్యాధిపై అవగాహన కోసమే ఈ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశమని ప్రతి ఒక్కరూ కంటి జబ్బు పై అవగాహన పెంపొందించుకోవాలని, సర్వేంద్రియానం నయనం ప్రధానమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నేత్ర వైద్యులు అశోక్ పాల్గొని మాట్లాడుతూ అప్పుడే పుట్టిన శిశువు నుంచి అన్ని వయసుల వారికి గ్లకోమా వ్యాధి వచ్చే అవకాశం ఉందన్నారు. భారతదేశంలో ప్రతి పదిమందిలో ఒకరు గ్లాకోమతో బాధపడుతున్నారని వారిలో అవగాహన లేకపోవడంలోనే ఆలస్యంగా వైద్యులను సంప్రదిస్తున్నారు. ప్రారంభ దశలో గుర్తించగలిగితే చికిత్స సాధ్యమన్నారు. కంటిలో వచ్చే రోగాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. డాక్టర్ సందీప్ హాస్పిటల్స్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## సైలెన్సర్ లేకుండా తిరుగుతున్న వాహనాలను సీజ్ చేయండి



**కుత్బుల్లాపూర్, మార్చి 13 (నినాదం న్యూస్)** పర్యావరణ ప్రేమికుడు,సామాజిక కార్యాకర్త కోలా రవీందర్ ముదిరాజ్ గురువారం సూరారం ట్రాఫిక్ సిఐ శ్రీనివాసులు మర్యాదపూర్వకంగా కలిశారు. సూరారం కాలనీ మెయిన్ రోడ్లపై ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్ లేకుండా యువకులు ఓవర్ స్పీడ్తో వెళుతు ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నానరని సిఐ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భాలలో చిన్నపిల్లలు భయపడి నిద్ర లు లేకుండా ఆసుపత్రి పాలవుతున్నారు. ద్విచక్ర వాహనాలకు శబ్దాలు రాకుండా ఉండే సైలెన్సర్లను తొలగించి రోడ్లపై హిస్టార్ ఎత్తిన అతివేగంగా వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి వాహనాలను సీజ్ చేసి వాటి కారకులను అరెస్టు చేయాలని వినతిపత్రం ఇస్తూ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమములో సూరారం ట్రాఫిక్ సిఐ శ్రీని వాస్ స్పందిస్తూ త్వరలోనే దీనిపై స్పెషల్ రీలు పెట్టించి ఆరెస్టే చేస్తామని, కోర్టుకు పంపిస్తామని హామీ ఇచ్చినట్లు కోల రవీందర్ ముదిరాజ్ ప్రకటనలో తెలిపారు. ప్రజలను ఇబ్బందుల గురిచేస్తున్న సైలెన్సర్ లేకుండా ద్విచక్ర వాహనాలను నడుపుతున్న యువత, విద్యార్థుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తామని, ఎవరైనా ఇటువంటి వాహనాలను కనబడితే ట్రాఫిక్ పోలీసులకు తెలియజేయాలని వెంటనే వారి ని, కోర్టుకు పంపీస్తమని సి ఐ వివరించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రవి చారి పాల్గొన్నారు.

## హెూలీ పండుగ ప్రశాంతంగా జరుపుకోండి



**మల్లాపూర్, మార్చి 13, (నినాదం న్యూస్) :** మల్లాపూర్ మండల ప్రజలకు ఎస్సై కే రాజు హెూలీ పండుగ ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎస్సై కె రాజు మాట్లాడుతూ హెూలీ రోజున వాహనాలపై ఇద్దరి కంటే ఎక్కువ వెళ్లకూడదని, రోడ్లపై ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఉండాలని, సహజమైన రంగులతో హెూలీ ఆడుకోవాలని కోరారు. వాహనాలపై వెళ్లే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా ఉండాలని ఇబ్బంది కలిగిస్తే నిందితులు ఎంతటి వారైనా వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రశాంత వాతావరణంలో వారి వారి ఇంటి వద్ద హెూలీ సంబరాలు జరుపుకోవాలని తెలియని వ్యక్తులపై రంగులు చల్లితే చర్యలు తీసుకోబడతాయని ప్రజలకు సూచించారు. మండల ప్రజలకు ఎస్సై కే రాజు హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

## జూనియర్ కాలేజీ లెక్చరర్గా ఎంపికైన నవ్యకి ఘన సన్మానం



**మల్లాపూర్, మార్చి 13, (నినాదం న్యూస్) :** మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన సుంచుల నవ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ గా ఎంపిక కాగా, గురువారం స్థానిక నాయకులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్ననాటి నుంచి చదువులో రాణిస్తూ పట్టుదల, నిరంతరం కృషి తోనే నవ్య ప్రభుత్వ కళాశాల అధ్యాపకురాలిగా గెజిటెడ్ ఉద్యోగం సాధించిందని కొనియాడారు. విధుల్లో అంకితభావంతో పని చేస్తూ నవ్య భవిష్యత్తు లో ఉన్నతమైన స్థానానికి చేరుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, సీడీసీ మాజీ చైర్మన్ అల్లూరి ఆదిరెడ్డి, నాయకులు నాయిని సురేష్ గౌడ్, ఎగ్యారపు వెంకటేశ్వర్లు, సయ్యద్ ఖాజా ముస్తక్ హుస్సేన్, బట్టు గంగాధర్, నవ్య తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం

**మంగపేట, మార్చి 13 ( నినాదం ):** మండలంలోని అకినేపల్లి మల్లారం లో నాసిరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి జ్ఞాపకార్థం నిర్మించిన అభయాంజనేయ స్వామి ఆలయం ద్వితీయ వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. అర్చకులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో నాసిరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి వెంకటరమణ దంపతులు, జాతీయ మిర్చి టాస్క్ ఫోర్స్ డైరెక్టర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, కృష్ణారెడ్డి, భార్గవ్, దాట్ల సుబ్బరాజు, భూమా రంగారావు, గుమ్మడి బాపయ్య, గంగాధర్ రెడ్డి, మాధవరెడ్డి,అకినేపల్లి మల్లారం,టి కొత్తగూడెం గ్రామాల భక్తులు పాల్గొన్నారు.

# ఖమ్మం రైల్వే స్టేషన్ కొత్త శోభ

- రూ.25.41 కోట్ల మంజూరు చేసిన కేంద్రం.
- అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద పునరాభివృద్ధి
- రైలు వినియోగదారులకు అందించడానికి శర వేగంగా కొనసాగుతున్న పనులు

**ఖమ్మం, మార్చి 13( నినాదం న్యూస్):** భారతీయ రైల్వేలో ప్రయాణీకులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలను అందించాలనే దృక్పథంతో భారీ స్థాయిలో రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి పనులు చేపట్టడం ద్వారా గొప్ప పరివర్తన దిశగా పురోగమిస్తుంది. " అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్" (ఏ.బి.ఎస్.ఎస్.) కింద, తెలంగాణ వ్యాప్తంగా 40 రైల్వే స్టేషన్‌లను రూ. 2,737 కోట్ల అంచనా వ్యయంతో, ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలను అందించడానికి మరియు వాటిని ప్రాంతీయ జనాభాకు వృద్ధి కేంద్రాలుగా మార్చడానికి పునరాభివృద్ధిచేయబడుతున్నాయి. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆగస్టు 2023 మరియు ఫిబ్రవరి, 2024లో తెలంగాణ రాష్ట్రంలో స్టేషన్ల పునరాభివృద్ధికి శంకుస్థాపన చేయడంతో ఈ పథకానికి మరింత ప్రోత్సాహం లభించింది. ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా పెద్ద ఎత్తున చేపట్టిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులను ఈ జాబితాలో చేర్చారు. వాటితో పాటుగా జంట నగరాల ప్రాంతంలో ఇప్పటికే ఉన్న ఇతర రైలు టెర్మినళ్లలో రద్దీని తగ్గించడానికి చర్లపల్లి స్టేషన్ సకల సౌకర్యాలతో అభివృద్ధి చేయబడింది మరియు నగర ప్రజల సౌకర్యార్థం ప్రత్యామ్నాయ టెర్మినల్‌గా అవతరించింది.

రైల్వే మంత్రిత్వ శాఖ రైల్వే స్టేషన్‌లను ఆధునీకరించడం, దీర్ఘకాలిక దృష్టితో నిరంతర ప్రాతిపదికన అభివృద్ధిని చేయడం లక్ష్యంగా పెట్టుకుని అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ విధానాన్ని రూపొందించింది. ఈ ఆలోచన ఎప్పటికప్పుడు పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా మరియు రైల్వే స్టేషన్‌ల ప్రోత్సాహాన్ని పెంచే మాస్టర్ ప్లాన్ ప్రకారం వివిధ కీలక అంశాల అమలుపై ఆధారపడింది

ఖమ్మం రైల్వే స్టేషన్ ఢిల్లీ - చెన్నై మరియు హైదరాబాద్ - విజయవాడ రైల్వే లైన్ల కూడలిలో వ్యూహాత్మకంగా ఉండి ఉత్తర మరియు దక్షిణ




భారతదేశం మధ్య ప్రయాణించే రైళ్లకు కీలక పాత్రను పోషిస్తుంది. ఈ స్టేషన్ సమీపంలోనున్న సింగరేణి కాలరీలు ఉండడము వలన బొగ్గుకు ప్రధాన రవాణా కేంద్రంగా పనిచేస్తూ సిమెంట్, ఉక్కు మరియు కాగితపు పరిశ్రమలు వంటి అనేక పరిశ్రమలతో స్థానిక ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి గణనీయంగా దోహదపడుతుంది. ప్రస్తుతం ఖమ్మం రైల్వే స్టేషన్ దాదాపు రూ. 25.41 కోట్ల అంచనా వ్యయంతో ఎయిర్ కండిషన్డ్ వేచియుండు గదులు , ఎస్కలేటర్లు మరియు మెరుగైన ఆధునిక ప్రయాణీకుల సౌకర్యాలతో మరింత పునరాభివృద్ధి చెందుతోంది. నాన్-సబర్బన్ గ్రేడ్-3 (ఎన్.ఎస్.జి-3)గా వర్గీకరించబడిన ఖమ్మం రైల్వే స్టేషన్ సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోకి వస్తుంది. ఇప్పటివరకు మొత్తం 45 శాతం పైగా పనులు పూర్తయ్యాయి. అన్ని పనులు ఏకకాలంలో పురోగతిలో ఉన్నాయి మరియు రాబోయే కొన్ని నెలలలో పనులు పూర్తి చేయడంపై దృష్టి సారించారు.

# ముస్లింలకు ఈద్గా స్థలం కేటాయించాలి

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కు వినతిపత్రం అందజేత



**వైరా మార్చ్ 13 (నినాదం న్యూస్)** వైరా మసీద్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజుముల్లా ఖాన్ వినతిపత్రం అందించారు. తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎండార్స్ చేసిన లెటర్ ను కలెక్టర్కు అందించారు వైరాలో ముస్లింల కొరకు నిజాం కాలంలో (స్మశాన వాటిక) ఈద్గా పండుగ లకు ప్రార్థన చేసుకోవడానికి ఐదుఎకరాల స్థలం కేటాయించారని 1975 సంవత్సరంలో ముస్లిం జనాభా తక్కువ ఉండటం వలన అప్పటి జిల్లా కలెక్టర్ పార్థసారధి స్మశానవాటిక స్థలాన్ని ఫిషరీస్ కాలనీకి ఇచ్చారని వినతి పత్రంలో పేర్కొన్నారు. వైరా మున్సిపాలిటీగా ఏర్పడినందున అదేవిధంగా ముస్లిం జనాభా కూడా పెరిగిందని కావునా ఈద్గా పండుగలకు ప్రార్థన స్థలం లేక ఇబ్బందులు పడుతున్నామని జిల్లా కలెక్టర్ అయిన తమరు దరఖాస్తు ను పరిశీలించి స్థలం కేటాయించాలని విన్నవించారు కలెక్టర్ సానుకూలంగా స్పందించి పరిశీలిస్తానని మసీద్ కమిటీ పెద్దలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ సొందు సాహెబ్, సయ్యద్ అన్వర్ మసీదు కమిటీ అధ్యక్షులు షేక్ రసూల్, షేక్ మీరా, షేక్ మీరా(కొండా) షేక్ రహిమాన్, గౌసుద్దీన్, సయ్యద్ అతావుల్లా, షేక్ గౌస్, రఫీ, తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ఖానాపురంలో వినియోగదారుల వారోత్సవం

**నర్సంపేట, మార్చి 13(నినాదం ):** నర్సంపేట నియోజకవర్గంలోని ఖానాపూరం మండలం అయినపల్లి లోని మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ వెనకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల వారోత్సవం గురువారం జరిగింది. పాఠశాల ప్రిన్సిపల్ జయశ్రీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర వినియోగదారుల సంఘాల ఉపాధ్యక్షులు రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఠాకూర్ రతన్ సింగ్ పాల్గొని ప్రశాంగించారు. సమాజంలో మోసాలు, దగాలు, అన్యాయాలు లేకుండా మనం ఏ వస్తువు అయినా సేవలైన ,స్థలాలు అయినా పొందాలనుకుంటే ప్రభుత్వం ద్వారా చట్ట ప్రకారం రిజిస్ట్రేషన్ అయిన సంస్థలనే ఉపయోగించుకోవాలని అన్నారు.

రియల్ ఎస్టేట్ రంగంలో భూమి కొనాలంటే రెరా (రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీ)లో రిజిస్టర్ అయిన భూమిని కొనాలన్నారు. అదే విధంగా బీ ఐ ఎస్(బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్), హాల్ మార్కు ఉన్న బంగారాన్ని మాత్రమే కొనుగోలు చేయాలన్నారు.వస్తువులు కొనాలంటే ఐఎస్ఐ మార్క్ ఉన్న వాటినే కొనాలని,అదేవిధంగా ఆహార పదార్థాలు కొనాలంటే ఎఫ్ ఎస్ యస్ ఏ ఐ(ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా) మార్క్ ఉన్న పదార్థాలనే చూసి కొనాలన్నారు. ఈ కార్యక్రమములో స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్, పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు. వారం దరికీ 2019 వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం కరపత్రాలను అందజేసినారు.



ఖానాపూరం మండలం అయినపల్లిలోని మహాత్మా జ్యోతిరావు పూలే తెలంగాణ వెనకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలలో జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం ఆధ్వర్యంలో ప్రపంచ వినియోగదారుల వారోత్సవం గురువారం జరిగింది. పాఠశాల ప్రిన్సిపల్ జయశ్రీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర వినియోగదారుల సంఘాల ఉపాధ్యక్షులు రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఠాకూర్ రతన్ సింగ్ పాల్గొని ప్రశాంగించారు. సమాజంలో మోసాలు, దగాలు, అన్యాయాలు లేకుండా మనం ఏ వస్తువు అయినా సేవలైన ,స్థలాలు అయినా పొందాలనుకుంటే ప్రభుత్వం ద్వారా చట్ట ప్రకారం రిజిస్ట్రేషన్ అయిన సంస్థలనే ఉపయోగించుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమములో స్వయంకృషి స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు బెజ్జంకిప్రభాకర్,పాఠశాలఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు. వారందరికీ 2019 వినియోగదారుల హక్కుల రక్షణ చట్టం కరపత్రాలను అందజేసినారు.

# కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు

## 651 మంది విద్యార్థుల గైర్హాజర్

**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 13 (నినాదం న్యూస్) :** ఇంటర్మీడియట్ పరీక్షలు గురువారం మొదటి సంవత్సరం మ్యాథ్స్ 1 బీ, హిస్టరీ, జూవలజి పరీక్ష ప్రశాంతంగా జరిగాయి. జిల్లాలో మొత్తం 18,197మంది విద్యార్థులకు గాను 17,546 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారని , మొత్తం 651 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. మొత్తం 96.4 శాతం విద్యార్థులు పరీక్షలు రాయగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షలు నిర్వహించామని జిల్లా ఇంటర్ విద్య అధికారి శ్రీ తిరుమలపుడి రవికుమార్ తెలిపారు. జిల్లాలో మొత్తం 57 పరీక్ష కేంద్రాలకు గాను 53 పరీక్ష కేంద్రాలను తనిఖీలు చేశారు. జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపూడి రవికుమార్ నిజామాబాద్ పట్టణంలోని వెక్టార్ జూనియర్ కళాశాల, నిజామాబాద్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల రెండు పరీక్ష కేంద్రాలను, జూనియర్ కళాశాల, రెండు ఎస్ ఆర్ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాలను, అల్ఫోర్స్ జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు. హై పవర్ కమిటీ శ్రీనాథ్ ఆధ్వర్యంలో 5 జూనియర్ కళాశాలలు, పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు చిన్నయ్య, రజీయుదిన్ అస్లాం, కనకమహాలక్ష్మి 16 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. మూడు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నర్సయ్య, బాలాజీ, యమున బృందం 16 పరీక్ష కేంద్రాలను, సిటింగ్ స్కాడ్ బృందాలు ఆరు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. బల్క్ అధికారి బుద్ధిరాజ్ ఐదు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసి సమీక్షించారు.

# గెలుపొందిన జట్టుకు ట్రోఫీ అందజేసిన బిజెపి నాయకులు



**చేవెళ్ల మార్చి 13(నినాదం న్యూస్):** చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలోని కెవిఆర్ గ్రౌండ్లో పరమన్న ట్రస్ట్ పెద్దోళ్ల దయాకర్ గారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పరమన్న మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ లో నేడు మల్కాపూర్ టీమ్ తో ఇబ్రహీంపల్లి టీమ్ తలపడ్డాయి. ఈ టోర్నమెంట్లో మల్కాపూర్ టీమ్ విజయం సాధించగా మాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన ఉమర్‌కి ట్రోఫీ అందించిన బిజెపి మండల అధ్యక్షుడు అత్తిలి అనంతరెడ్డి మాల్గారి డాక్టర్ వైభవ్ రెడ్డి పెద్దోళ్ల దయాకర్ ట్రోఫీని అందజేశారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# మూత్ర పిండాలను నిర్లక్ష్యం చేయొద్దు: డాక్టర్ అజయ్ కుమార్ విశ్వంత్ పాటిల్



**నిజామాబాద్ ప్రతినిధి, మార్చి 13 (నినాదం న్యూస్) :** ఇటీవల కాలంలో ఎక్కువగా దీర్ఘకాలిక మూత్రపిండా వ్యాధి భారిన పడుతూ ప్రాణాలు కోల్పోతున్నారని ప్రముఖ మూత్రపిండాల వైద్య నిపుణులు డాక్టర్ అజయ్ కుమార్ విశ్వంత్ పాటిల్ ఆవేదన వ్యక్తం చేశారు. ఏదైనా మూత్ర పిండానికి సంబంధించిన చిన్నపాటి సమస్యలు తలెత్తిన నిర్లక్ష్యం వహించకుండా సంబంధిత వైద్యులను సంప్రదించాలని సూచించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని హైదరాబాదు రోడ్డు ఎల్లమ్మ గుట్టలో గల మెడికవర్ హాస్పిటల్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ప్రపంచ మూత్రపిండాల దినోత్సవాన్ని పురస్కరించుకొని మూత్రపిండ వ్యాధి బారిన పడ్డవారికి, రోగులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ మూత్రపిండాల వైద్య నిపుణులు డాక్టర్ అజయ్ కుమార్ విశ్వంత్ పాటిల్ మాట్లాడుతూ నిత్యం రోజురోజుకు తీసుకునే ఆహారపు అలవాట్లు మధుమేహం, రక్తపోటు, అధికంగా పెయిన్ కిల్లర్ మందులు వాడడం, సరైన ఆహారం అలాగే నీటి శాతం తక్కువ తీసుకోవడం డిహైడ్రేషన్, ఇతర అనారోగ్య సమస్యలకు అధికంగా ఇష్టారీతిన వైద్యుల సలహాలు లేకుండా మందులు వాడడం వల్ల మూత్రపిండాల వ్యాధి బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మూత్రపిండాల వ్యాధి నా బారిన పడి డయాలసిస్ అనేది నిరంతరంగా చేయించుకోవడం జరుగుతుందన్నారు. కొన్ని సందర్భాల్లో ఎక్కువమంది మూత్రపిండాల వల్ల నిర్లక్ష్యం వహించడం ద్వారా ప్రాణాలు సైతం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మూత్ర పిండాల విషయంలో చిన్న చిన్నగా మూత్రం సరిగ్గా రాకపోవడం, కిడ్నీలో రాళ్లు లాంటివి రావడం అలాగే కొన్ని రకాల ఫంగస్ ఇన్ఫెక్షన్లు, కొన్నిచోట్ల తీవ్రమైన నొప్పి రావడం అనేది కూడా వస్తూ ఉంటాయి. వీటిని నిర్లక్ష్యం వహించకుండా సరైన సమయంలో వైద్యుల్ని సంప్రదించినట్లయితే వైద్యుల సలహాలతో వారు చెప్పిన విధంగా ఆహారపు అలవాట్లు, మందుల వాడడం ద్వారా ఈ మూత్రపిండాల వ్యాధి బారిన పడకుండా మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో మూత్రపిండాల వ్యాధి బారిన పడిన వారిలో డయాలసిస్ తో బాధపడుతున్న వారికి మనోధైర్యం కల్పించారు. అనంతరం ప్రపంచ మూత్ర పిండాల వ్యాధి దినోత్సవం పురస్కరించుకొని మెడికవర్ హాస్పిటల్స్ వైద్య నిపుణులు సిబ్బంది , వ్యాధిగ్రస్తులతో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్ అసిస్టెంట్ సూపరిండెంట్ డాక్టర్ యజ్ఞ, యూరాలజిస్ట్ డాక్టర్ ఏ సతీష్, మెడికవర్ హాస్పిటల్స్ సెంటర్ హెడ్ స్వామి, మార్కెటింగ్ మేనేజర్ వినయ్ కుమార్, మెడికవర్ హాస్పిటల్స్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల తల్లిదండ్రులకు ఆటల పోటీలు



**కోదాడ,మార్చి 13(నినాదం న్యూస్):** కోదాడ పట్టణంలోని 17వ వార్డు నయా నగర్ లో గల కిడ్జీ పాఠశాలలో ఘనంగా తల్లిదండ్రుల క్రీడా పోటీలు నిర్వహించారు. పోటీలకు ముఖ్యఅతిథిగా మాజీ వార్డ్ కౌన్సిలర్ బత్తినేని హనుమంతరావు పాల్గొని ఆటల పోటీలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఒడిదుడుకులు నిత్యజీవితంలో వంటగదికే పరిమితమైన తల్లిదండ్రులకు ఆటల పోటీలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు మనం ఒక నాడు చిన్న పిల్లలమే మేము మీలానే ఆడుకున్నాము ఇవి మా తీపి జ్ఞాపకాలు అని పిల్లలకు చెబుతూ ఆటలలో చక్కని ప్రతిభ కనబరిచారని అన్నారు. ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన పాఠశాల యాజమాన్యాన్ని పిల్లల తల్లిదండ్రులు అభినందించారు. అనంతరం కౌన్సిలర్ ఆటలు వాడి తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం గులామ్ మంజూర్,పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**చౌటుప్పల్ మార్చి 13(నినాదం న్యూస్ )** మండలంలోని ఆరెగూడెం ప్రాథమిక పాఠశాలలో గురువారం వార్షికోత్సవం, స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రధానమంత్రిగా జి. సాయి చరణ్, ముఖ్యమంత్రిగా పి.విక్రమ్,ఉప ముఖ్యమంత్రిగా పి.భరత్ చంద్ర, విద్యా శాఖ మంత్రిగా కే.సహస్ర, కలెక్టర్ గా జీ. విజ్ఞశ్రీ, డీఈవో గా జి.దయాకర్, సీఈవో గా ఎస్.సాయిచరణ్, ఎంపీడీవో గా ఎం.రిషిత, ఎమ్మార్వో గా ఏ.హర్షిత, ఎంఈఓ గా బి.అద్విత, ఏఏపీసి చైర్మన్ గా ఎం.కీర్తన, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా ఎం.మైథిలి, సర్పంచ్ గా జి.శివ సాయి, ఎంపీపీగా జి.మోక్షజ్ఞ ఉపాధ్యాయులుగా ఎస్.సోను, కే.హేమశ్రీ, పి.రోహిత్,బి. మనస్విని, ఏ. తనుశ్రీ, టి. ప్రణవి, జి. పూజిత, ఆర్.చరణ్, ఎన్ .సాత్విక్,సిహెచ్. జై , ప్రీతి సాకేత్,ఎన్.సాత్విక్ గౌడ్, టీ.సుశాంత్ మొదలైన వారు పాత్రను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి గురువారావు హాజరై విద్యార్థులు అందరూ కష్టపడి చక్కగా చదువుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. కవిత, ఉపాధ్యాయులు యం.లింగస్వామి, పార్వతి, భాగ్యరేఖ ,భాగ్యలక్ష్మి, స్వాతి, చందన, విద్యార్థిని విద్యార్థులతల్లిదండ్రులు,విద్యాభిమానులు,విద్యార్థినివిద్యార్థులు పాల్గొన్నారు.

# భరత్ నగర్ మహాలక్ష్మీ దేవి ఆలయ ప్రధమ వార్షికోత్సవం



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి14,(నినాదం న్యూస్):** ఉప్పల్ డివిజన్ పరిధి న్యూ భరత్ నగర్ లో గల మహా లక్ష్మీ దేవి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ మహా లక్ష్మీ కటాక్షం అందరి మీద వుండాలని ఆయన కోరుకున్నారు. ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా ఇసుక రవాణా....!

## రైతుల ఇక్కట్లు... పట్టించుకోని యంత్రాంగం

**మహదేవపూర్ మార్చి 13, ( నినాదం న్యూస్ ):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని గోదావరి తీర ప్రాంతంలో ట్రాక్టర్ల ద్వారా యదేచ్ఛగా ఇసుక రవాణా చేస్తున్నారు. రాత్రి పగలు అనే సమయం సందర్భం లేకుండా ఇసుక ట్రాక్టర్ల ద్వారా గోదావరి నుండి ఇసుకను తరలిస్తున్న తీరు పలువురు రైతుల కంట కన్నీరు పెట్టిస్తుంది. మండల కేంద్రంలోని గోదావరి నది , కుదురుపల్లి వద్ద నుండి ట్రాక్టర్లలో ఇసుకను నింపుకొని వస్తుండటంతో ఆ దుమ్ము కాస్త మిర్చి రైతు పంట చేలపై, కల్లాలపై పడుతుండటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటు ఇసుక లారీల దుమ్ము ఇటు ఇసుక ట్రాక్టర్ల దుమ్ముతో తాము వ్యవసాయం చేసుకోవటమే కష్టతరంగా మారిందని కనీసం ఏ అధికారి సైతం పట్టించుకున్న పాపాన పోవడం లేదని ఆందోళన చెందుతున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి వ్యవసాయం చేసుకుంటున్నామని పంట చేతి కొచ్చిన సమయంలో పంటలపై దుమ్ము పడి రాము తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నామని, ఆరు కాలం కష్టపడి పండించిన పంట కాస్త దుమ్ము పాలై తాము ఆర్థికంగా మానసికంగా ఆవేదన చెందుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటు రెవెన్యూ అధికారులు కానీ పోలీసులు కానీ చూసి చూడనట్లు వ్యవహరిస్తుండటం వల్లనే ఇసుక ట్రాక్టర్లు యదేచ్ఛగా ఇసుకను సరఫరా చేసి అమ్ముకుంటున్నారని ఆరోపిస్తున్నారు. రైతుల కల్లాల పేరిట ఇసుకను తోడుకొని వచ్చి గ్రామాల్లో అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక ట్రాక్టర్ల అక్రమ ఇసుక రవాణాలను అడ్డుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.



# అంబేద్కర్ విగ్రహం, అమరవీరుల స్థూపం సెట్ బ్యాక్ చేస్తాం

## రోడ్డు నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

## నిర్మాణ పనులను పరిశీలించిన డి ఈ మనోహర్, తహసిల్దార్ ప్రవీణ్



**భీమదేవరపల్లి మార్చి 13 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో జరుగుతున్న జాతీయ రహదారి నిర్మాణ పనులను ఎమ్మార్వో తో కలిసి పరిశీలించిన డిఈ మనోహర్ విద్యుత్ టవర్ పాయింట్లును ప్రత్యక్షంగా చూసి పరిశీలించారు.ఈ సందర్భంగా రోడ్డు విస్తరణ పనుల్లో విద్యుత్ శాఖ ఏర్పాటు చేసే విద్యుత్ టవర్లకు, నిర్మాణాలకు మధ్య గ్యాప్ ఉండాలని విద్యుత్ ఏఈ లక్ష్మణ్ నాయక్ సూచించారు. విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్న నిర్మాణాలను త్వరగా తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే స్థానిక, సంబంధిత అధికారులతో కలిసి ముందుకెళ్లాలన్నారు. డ్రైనేజీ నిర్మాణం త్వరగా చేపట్టాలని, రోడ్డు విస్తరణ పనులను వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. అమరవీరుల స్తూపం, అంబేద్కర్ విగ్రహం సెట్ బ్యాక్ చేస్తామన్నారు.వాహనదారులకు ఇబ్బందులు తలెత్తకుండా పనులు కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఈ మనోహర్, భీమదేవరపల్లి తహసిల్దార్ ప్రవీణ్ కుమార్, విద్యుత్ ఏఈ లక్ష్మణ్ నాయక్ ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ ముల్కనూర్ ఎస్సై సాయిబాబా పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్ సర్వేయర్ విజయభాస్కర్ విద్యుత్ సిబ్బంది తదితరులు.

# పిడిఎస్ రైస్ పట్టుకున్న పోలీసులు

## ముల్కనూర్ ఎస్సై సాయిబాబు



**భీమదేవరపల్లి మార్చి 13 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కొప్పూరు గంగిరెద్దుల కాలనీలో ముల్కనూర్ పోలీసులు అక్రమంగా నిలువ ఉంచిన రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. గంగిరెద్దుల కాలనీలో బత్తుల రాజయ్య ఇంటిదగ్గర 15 క్వింటాన్లో పిడిఎస్ రైస్ పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు. ఎవరైనా అక్రమంగా పిడిఎస్ రైస్ సరఫరా చేస్తే చట్టబడమైన చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు.

# నూతన బస్సు సర్వీస్ ప్రారంభించిన భీమ్ భరత్

## టంగటూర్‌కు బస్సు సౌకర్యం

**చేవెళ్ల మార్చి13(నినాదం న్యూస్):** గ్రామాలలోని ప్రజలు సులువైన రవాణా సౌకర్యం కోసం, రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ పామేన భీమ్ భరత్ పేర్కొన్నారు. గురువారం చేవెళ్ల నియోజకవర్గం శంకర్ పల్లీ మండలం టంగుటూర్ గ్రామంలో నూతనంగా ఆర్ టి సి బస్సు ను, టంగుటూరు టు మైదిపట్నం ను చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల ప్రజల బస్సు సద్వినియోగం చేసుకోవాలని, మహిళలు రైతులు విద్యార్థులు సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కృష్ణ రెడ్డి, రాజీ రెడ్డి , శ్రీనాథ్ గౌడ్ , ప్రజా ప్రతినిధులు మొయినాబాద్ మండల అధ్యక్షులు మానయ్య గారు, ఆయా గ్రామ అధ్యక్షులు సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు మాజీ సర్పంచ్ లు ,తదితర నాయకులు పాల్గొన్నారు.



# తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్..







**చెన్నూరు, మార్చు 12 (నినాదం న్యూస్)** వేసవికాలంలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 6,7 వార్డులలో త్రాగునీటి సరఫరా ప్రక్రియను మున్సిపల్ కమీషనర్ మురళీకృష్ణతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా శుద్ధమైన త్రాగునీటిని అందించాలనితెలిపారు. మిషన్ భగీరథ పథకంలో ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా అందించే శుద్ధ జలాన్ని క్రమం తప్పకుండా అందించాలని, నీటి ట్యాంక్లు, పైప్లైన్ల లీకేజీ సమస్యలను తక్షణమే పరిష్కరించి నీటి సరఫరా పునఃరుద్ధరించేలా చర్యలు

### ప్రభుత్వ ఆసుపత్రిని, సీసీఐ జిన్నింగ్ మిల్లులను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

చేపట్టాలనితెలిపారు. పట్టణంలోని జిన్నింగ్ మిలులో ఏర్పాటు చేసిన సి.సి.ఐ.పత్తి కొనుగోలు కేంద్రాన్నిసందర్శించారు. ప్రభుత్వం రైతుసంక్షేమంలో భాగంగా సి.సి.ఐ.ద్వారా కొనుగోలు కేంద్రాలుఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి మద్దతు ధర చెల్లించి పత్తి కొనుగోలుచేయడం జరుగుతుందని,రైతులుదళారులనునమ్మిమోసపోకుండా కొనుగోలు కేంద్రాలలో పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని తెలిపారు. కొనుగోలుకేంద్రాలలోనిలిచినపత్తి,పత్తివిత్తనాలను తక్షణమే తరలించే విధంగా చర్యలుతీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం చెన్నూర్లో గల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి వార్డులు,రిజిస్టర్లు, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా క్షయ,మొండి క్షయ కేసులను పరీక్షలు చేసి గుర్తించేందుకు ట్రూ-నాట్ "టీబీ"యంత్రాన్ని ప్రారంభించడం జరిగిందని, ప్రజలు ఈపరికరాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలుఅందించాలని,వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూవిధులపట్ల బాధ్యతగా వ్యవహరించాలనితెలిపారు. అసుపత్రిలోని వార్డులు,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుద్ధ్యం పకడ్బంధీగా నిర్వహించాలని,రోగులకు సకాలంలో ఆహారం, మందులు అందించాలని తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి రిజిస్టర్లు పరిశీలించారు. మున్సిపల్ పరిధిలోని ఆస్తి పన్ను 100 శాతం వసూలు చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. భూముల క్రమబద్ధీకరణలో భాగంగా ఎల్.ఆర్.ఎస్. 2020 పథకంలోఅందిన దరఖాస్తులనుత్వరితగతినపరిష్కరించాలని, రుసుము చెల్లించవలసిన అభ్యర్థులకు వివరాలు తెలియజేసి త్వరగా చెల్లించే విధంగా చర్యలుతీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్షయ ప్రోగ్రామ్ సమన్వయకర్త సురేందర్, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ అశోక్, ల్యాబ్ సూపర్వైజర్ వేణు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక దోపిడీకి పూనుకోబోతున్న బహిష్కృత నేతలు

**ఎంసిపిఐ పార్టీ పేరుతో ఆర్థిక దోపిడీకి పూనుకోబోతున్న బహిష్కృత నేతలు.**



**నర్సంపేట, మార్చి 13(నినాదం ):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మద్దికాయల ఓంకార్,బి. ఎన్. రెడ్డి ల పేర్లను ఉపయోగిస్తూ పార్టీ బహిష్కృత ఆరాచక వాదులు ఎం సి పి ఐ పేరుతో చేస్తున్న అరాచక ఆగడాలను చూస్తూ ఉపేక్షించేది లేదని ఎం సి పి ఐ(యు)నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ హెచ్చరించారు. నర్సంపేట పట్టణం లోని పార్టీ కార్యాలయం ఓంకార్ భవన్ లో పార్టీ సీనియర్ నాయకులు నాగెల్లి కొమురయ్య అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసిన డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో డివిజన్ కార్యదర్శి రాజా సాహెబ్ హాజరై ప్రశాంగించారు. మాజీ ఎమ్మెల్యే ఓంకార్ నాయకత్వంలో 1984 నుండి 2006 మధ్యకాలంలో మొదటగా ఎంసీపీఐ గా వరంగల్ జిల్లాలో నర్సంపేట కేంద్రంగా ఏర్పడి, అనతి కాలంలోనే ఓంకార్ గారి ఉద్యమ సహచరులతో కలసి ఎం సి పి ఐ గా దేశవ్యాప్తంగా విస్తృతం చేయడంలో సఫలీకృతులుఅయ్యారనన్నారు. సైదాంతిక విభేదాలతో చీలిన కమ్యూనిస్టు నాయకులను ఏకం చేసి వామపక్ష ఉద్యమాలను దేశంలో బలోపేతం చేయడానికి పార్టీ చివరన యూనిటీ(యూనిటీ ) అనే పదాన్ని జోడించారన్నారు. పార్టీ నుండి బహిష్కరణకు గురైన పానుగంటి నర్సయ్య,సింగతి సాంబయ్య, మొగిలిచర్ల సందీప్ తదితర ఆర్థిక అరాచవాదులు పార్టీ ఎదుగుదలను జీర్ణించుకోలేక పార్టీ అధినాయకత్వంపై ఎం సి పి ఐ పేరుతో నర్సంపేటలో ఏకమై తీవ్రమైన ఆరోపణలు చేయడం వారి దివాలా కోరు రాజకీయ రాక్షసత్వానికి నిదర్శనమనమన్నారు. ఓంకార్, బి ఎన్ రెడ్డి ల పేర్లను వాడే నైతిక హక్కు లేదని, ఆ మహానుభావుల నిజమైన వారసులు ఎవరనేది సరైన సమయంలో సరైన గుణపాఠం ప్రజలే చెబుతారని, అందుకు ఓంకార్, బి ఎన్ రెడ్డి ల నిజమైన వారసులు సిద్ధంగా ఉన్నారన్నారు. త్యాగాల పునాదులపై ఏర్పడిన పార్టీని, పార్టీ నాయకత్వాన్ని అసత్య ఆరోపణలతో ప్రచారం చేసి పబ్బం గడుపుకోవాలని చూస్తే ప్రజాక్షేత్రంలో శిక్షలు తప్పవని రాజా సాహెబ్ హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాపురావు, వంగల రాగసుధ, డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, మండల కార్యదర్శులు సింగతి మల్లికార్జున్, కలకొట్ల యాదగిరి, దామ సాంబయ్య, మార్త నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ...

### ఎస్ ఎస్ వి ఎం స్కూల్లో సెల్ఫ్ గవర్నమెంట్ డే సెలబ్రేషన్స్







**మహదేవపూర్ మార్చి13, ( నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం సూరారం లోని ఎస్ ఎస్ వి ఎం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గురువారం సెల్ఫ్ గవర్నమెంట్ డే సెలబ్రేషన్ జరిపారు. విద్యార్థులే ఉపాధ్యాయులై విద్యార్థులకు పాఠాలు చెప్పారు. తమ తోటి విద్యార్థులే పాఠశాల గదిలో పాఠాలు చెప్పడం తో పిల్లలు ఆనందంతో కేరింతలు కొట్టారు. బుద్ధిగా పాఠాలు విని ఆనందించారు. పాఠశాల హెచ్ఎం గా వ్యవహరించిన వడ్లకొండ ప్రణోజ్ఞ ప్రతి తరగతి గదిని పర్యవేక్షించి ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ సెల్ఫ్ గవర్నమెంట్ డే నిర్వహణ వల్ల విద్యార్థులలో కాన్ఫిడెంట్ లెవెల్స్ పెరుగుతాయని అన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠాలు బోధించే సమయంలో ఎదురయ్యే సమస్యలు ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు నేర్చుకున్నారని అన్నారు. కార్యక్రమానంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతి ప్రధానం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీలత తోపాటు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు





**శేరిలింగంపల్లి, నినాదం (న్యూస్):** చందానగర్ సర్కిల్ ఆర్ పీస్‌కు (రిజర్వ్ సోర్స్) చందానగర్ లో అంబేద్కర్ కళ్యాణ మండపంలో స్థానిక శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ అరికపూడి గాంధీ ఆదేశాలు మేరకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అరికపూడి గాంధీ డీసీ మోహన్ రెడ్డి కార్పొరేటర్ మంజులరఘునాథ రెడ్డి కలిసి ఆర్ పీ లకు చీరలు(డ్రెస్ కోడ్ ) పంపిణీ చేశారు. అనంతరం మహిళలు అన్ని రంగాల్లో రాణించి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో Dpo ఉషారాణి, సహ-లక్ష్మి గౌడ్, రుకుమిణి, వర్సెస్ లక్ష్మి,మాజీ కార్పొరేటర్ అశోక్ గౌడ్ రఘునాథ్ రెడ్డి కరుణాకర్‌గౌడ్ లక్ష్మారెడ్డి పవన్గౌడ్ మల్లేష్ గౌడ్, భగత్, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్ గౌడ్, శ్రవణ్, బల్లాల, సాయి, ముఖేందర్ రావు, పుష్ప, కళ్యాణి, ఆశా, సువర్ణ, ప్రవీణ్సుల్తానా ప్రవృతి, లత, అప్రాణ, అంజలి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే మార్నింగ్ వాక్







**-ప్రయాణికుల దాహార్తిపై ధ్యాస లేని ఆర్టీసి అధికారులు**

**-మార్కెట్ గోదాం ప్రమాద నిందితులెవరో తెలిసినా ఎందుకు పట్టుకుంటలేరు?**

**-ప్రభుత్వ ఆస్తి కాబట్టి డబ్బులు రావని మట్టుగున్నారా?**

**-బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ ఛైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**

**వనపర్తి ప్రతినిధి, మార్చి13 (నినాదం న్యూస్)** ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకే మార్నింగ్ వాక్ చేస్తున్నామని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ ఛైర్మన్ రాచాల యుగం ధర్ గౌడ్ అన్నారు. మార్నింగ్ వాక్ లో భాగంగా గురువారం పెబ్బేరు పట్టణానికి విచ్చేసిన ఆయనకు స్థానిక ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో పూజలు చేసి మార్నింగ్ వాక్ ప్రారంభించారు.

సుభాష్ చౌరస్తాలో సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుంచి పెబ్బేరు మార్కెట్ యార్డులో ఏడాది క్రితం కాలిపోయిన గోదాంను పరిశీలించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండును సందర్శించి ప్రయాణికులతో మాట్లాడి తాగునీటిని పరిశీలించారు. అక్కడి నుంచి సర్వే నంబర్లు 455, 456లలో బీసీలు వేసుకున్న ప్లాట్ల రాళ్లను పట్టణానికి చెందిన ఇద్దరు రెడ్డి సామాజిక వర్గం వారు పీకేస్తున్నారని ఫిర్యాదులు అందడంతో ఆ ప్లాట్లను ఆయన పరిశీలించి రాళ్లు పాతించారు. అనంతరం రాచాల మాట్లాడుతూ మార్కెట్ యార్డు గోదాంలు కాలిపోయి సంవత్సరం కావస్తున్నా పెబ్బేరు పోలీసులు ఎందుకు పట్టుకోవడం లేదని ప్రశ్నించారు. కాలిపోయింది ప్రభుత్వ ఆస్తి కనుక డబ్బులు రావని, ప్రైవేటు ఆస్తులైతే నేరస్థుల వద్ద, బాధితుల వద్ద రెండు వైపుల నుంచి లంచం తీసుకోవచ్చు.. దీనికైతే ఎవరూ లంచం ఇవ్వరని పెబ్బేరు ఎస్సై నిందితులను పట్టుకోవడం లేదని ఆరోపించారు. చాలా కేసుల్లో విదేశాల్లో ఉన్న నిందితులను పట్టుకుంటున్న పోలీసులు...నిందితులెవరో ప్రాథమికంగా తెలిసినా ఇంతవరకు ఎందుకు పట్టుకోవడంలేదని, నిందితులకు అండగా ఉంటున్న నాయకులు ఎవరు? ఆ నేతలెవరో తేల్చాలని డిమాండు చేశారు. దీనిపై కొత్తకోట సీఐ, వనపర్తి డీఎస్పీ, ఎస్పీలు నోరు మెదపడం లేదని, అందుకే పెబ్బేరు ఎస్సైపై రాష్ట్ర డీజీపీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేసుకోవడానికే గోదాంలను కాల్చారని, ఇన్సూరెన్స్ క్లెయిమ్ చేయవద్దని కోరారు. అదేవిధంగా లంచావతారి అయిన పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డిపై విచారణ జరిపి ఆయనను సస్పెండ్ చేయాలని కోరారు. పెబ్బేరు ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఆర్టీసీ అధికారులపై ప్రయాణికుల భద్రతపై ధ్యాస లేదని, వారికి ఎదురవుతున్న ఇబ్బందులపై దృష్టి పెట్టడం లేదన్నారు. పెబ్బేరు బస్టాండులో ప్రయాణికులకు తాగడానికి గుక్కెడు మంచినీరు దొరకడం లేదని, ఆర్టీసి ఏర్పాటు చేసిన నల్లా నుంచి ఉప్పు నీరు వస్తోందని అన్నారు. అలంకార ప్రాయంగా నల్లాలు ఏర్పాటు చేశారని, మంచి నీరు వస్తున్నాయా ఉప్పు నీరు వస్తున్నాయా అని చూసేవారే లేరని ఫైర్ అయ్యారు.

అదేవిధంగా ఏపీబస్సులు రాత్రి సమయాల్లో పెబ్బేరు గుండా వెళ్లకుండా బైపాస్ మీదుగా వెళ్తుండటంతో మన ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి మన రాష్ట్ర రోడ్ల మీద తిరిగి ప్రయాణికుల నుంచి వచ్చే ఆదాయం కావాలి కాని, ఇలా రాత్రి సమయాల్లో పెబ్బేరు, కొత్తకోట అంటేనే చీదరించుకుంటున్నారని, దీనిపై ఆర్టీసీ అధికారులు ఏపీ వాళ్లతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

పెబ్బేరు మున్సిపా టీలోని సర్వే నంబర్లు 455, 456లలో ప్లాట్లు కొన్న యజమానులు రాళ్లు పాతుకుంటే వాటిని పెబ్బేరుకు చెందిన నరసింహా రెడ్డి, వర్ధన్ రెడ్డి(సచివాలయంలో హెూంశాఖ ఉద్యోగి) తొలగించగా వాటిని స్వయంగా యజమానులతో రాచాల యుగంధర్ గౌడ్ పాతించారు. అధికారం చేతిలో ఉందని వర్ధన్ రెడ్డి అనే వ్యక్తి మాటిమాటికి ప్లాట్ల యజమానుల జోలికి వస్తే ఊరుకునేది లేదని, అతనిపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి చర్యలు తీసుకునేలా చూస్తా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు స్వప్న, నరసింహ, బత్తుల జితేందర్, రాఘవేందర్ గౌడ్, అంజన్న యాదవ్, మహిందర్ నాయుడు, దేవర శివ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

**బహదూర్ పల్లి ప్రైమార్కు హైరైజ్ టవర్లు సందర్శించిన**

## హైడ్రా కమిషనర్ రంగనాథ్.



**కుత్బుల్లాపూర్, మార్చి 13 (నినాదం న్యూస్) :** దుండిగల్ గండిమైసమ్మ మండలం బహుదూర్‌పల్లి బాబూఖాన్ లేక్ఐడి 2856 చెరువు నాలాపై ప్రైమార్క్ హైరైజ్ టవర్‌లు "ఎ"-బ్లాకులో 88 ప్లాట్‌లు(అపార్ట్‌మెంట్‌లో) ఉన్నట్లు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు సర్వేలో గుర్తించారు. 17 గుంటల నాలా కబ్జాతో 95 విల్లాలు వరద విపత్తుకు గురైనట్లు సర్వే నివేదికను సహచట్టం కింద రెవెన్యూ అధికారులు బాధితులకు అందజేసిన విషయాన్ని మరిచి అక్రమార్కులకు హైకోర్టులో సమర్పించడానికి కొత్త నివేదికను ఇరిగేషన్ అధికారులు సృష్టించి అందజేశారు. హైకోర్టును ఆశ్రయించిన విల్లాల బాధితులు హైకోర్టు ఫిబ్రవరి 5న సమస్యను పరిష్కరించి నివేదిక పంపించాలని హైడ్రాకు ఉత్తర్వులు జారీ చేశారు. హైకోర్టు ఉత్తర్వులతో గురువారం బహుదూర్‌పల్లి గ్రామానికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ సందర్శించి పరిశీలించారు.

## విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలి


**ఫీజు రివర్స్మెంట్ పెండింగ్ బకాయిలు చెల్లించాలి**

**ఏబీవీపీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కి వినతి పత్రం**



**చేవెళ్ల మార్చ్ 13 (నినాదం న్యూస్):** బడ్జెట్లో విద్య రంగానికి 15% నిధులను కేటాయించాలని ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహిపాల్ యాదవ్ అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ పట్టణ కేంద్రంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ శంషాబాద్ జిల్లా చేవెళ్ల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం లో తాసిల్దారుని కలిసి బడ్జెట్ లో విద్యారంగానికి 15% నిధులు కేటాయించాలని వినతి పత్రం అందజేశారు. పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి,ఖాళీగా ఉన్న బోధన సిబ్బందిని వెంటనే భర్తీ చేయాలి, విశ్వవిద్యాలయాలకు బడ్జెట్ మేరకు బ్లాక్ గ్రాండ్ కేటాయించాల. టిఏఎఫ్ఆర్‌సి తన ఫీజుల పెంపు ప్రతిపాదనలను వెనక్కి తీసుకోవాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కుర్వ మహిపాల్ , కిషోర్ , ప్రేమ్, ఆకాష్, శివకుమార్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు.





**చెన్నూరు, మార్చి 13 (నినాదం న్యూస్)** : విద్యుత్ వినియోగ దారులకు మెరుగైన సేవలు అందిస్తామని విద్యుత్ శాఖ ఏస్ ఈ గంగాధర్ పేర్కొన్నారు. గురువారం చెన్నూరు సబ్ స్టేషన్ లో 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ప్రజల అవసరాల దృష్ట్యా రూ. 98 లక్షలతో 5 ఎంవీఏ పవర్ ట్రాన్స్ఫర్ ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు అలాగే అన్ని వినాగాదారులకు తక్కువ వోల్టేజ్ ను నివారించ డానికి అన్ని ప్రాంతాలలో అదనపు డిటిఆర్‌లు అందించబడతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో SE V. గంగాధర్ ఖ్ససర్ బాలకృష్ణ శరత్ చెన్నూర్ AE. కె శ్రీనివాస్ లైన్మెన్ లు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల ర్యాలీ




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి,మార్చి13(నినాదం న్యూస్)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని భట్టుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఎకో క్లబ్(ఎన్జిసి) ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ప్రజలకు పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించడం, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అనే నినాదాలతో చెట్ల ఉపయోగాలు, ప్లాస్టిక్ వినియోగం పెరగడం వల్ల మానవాళికి జరిగే అనర్థాల గురించి అవగాహన కల్పించినట్లు ఎకో క్లబ్ ఇన్చార్జి శాంతి కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భట్టుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి . అనురాధ బాయి, మరియు నర్మదా, సీనియర్ ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కవయిత్రి మొల్ల జన్మదిన వేడుకలు



**మహాదేవపూర్ మార్చి 13, ( నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో కవయిత్రి మొల్ల జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి కవయిత్రి మొల్ల చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బన్సోడ రామారావు, కుమ్మరి తిరుపతి, సందీప్, నాగరాజు తోపాటు పలువురు పాల్గొన్నారు





# హోలీ రంగుల కేళీ

## పాశ్చాత్యం వద్దు
## ప్రకృతి సిద్ధమే ముద్దు
## పల్లెల్లో రంగుల పండుగ సందడి
### నేడు 'హోలీ' పండుగ

రంగుల కేళీ హోలీ వచ్చేసింది. నేడు హోలీ ఆటలతో జనాలు ఎంజాయ్ చేయనున్నారు. జాజిరి, చుట్టుకాముడు ఆటలు నేటితో పూర్తి కానున్నాయి. హిందు సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా హోలీ నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. స్నేహితులు పరిచయస్తులు, పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ హోలి వేడుకల్లో పాల్గొంటారు. ఉత్సాహంగా కేరింతలు కొడుతూ ఉంటారు. హోలి పుట్టుక గురించి అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి. ఒకరిపై మరొకరు రంగులు చల్లుకుంటూ సంబురాలు జరుపుకోవడం హోలీ పండుగ ప్రత్యేకత. హోలిక అనే రాక్షసి తాను నివసించే పరిసర ప్రాంతాల్లో ఉండే పిల్లలను చంపి తింటుండగా ప్రజలు ఏకమై పట్టుకొని బంధించి ఫాల్గుణ పౌర్ణమి నాడు కాల్చేస్తారు. దీనికి గుర్తుగా అదే రోజు హోలీ పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది.

- జయశంకర్
భూపాలపల్లి బ్యూరో, (నినాదం)



### హోలీ పండుగ వేళ పోలీసుల ఆంక్షలు..

కులమతాలు, ప్రాంతాలు అనే తేడా లేకుండా నిర్వహించుకునే పండుగల్లో ఒకటైన హోలీ సందర్భంగా పోలీసులు ఆంక్షలు విధించారు. ఉత్సాహంగా చిన్నా పెద్దా తేడా లేకుండా రంగులు చల్లుకుని ఆనందంగా గడుపే హోలీ రోజున పోలీస్‌శాఖ కఠినంగా వ్యవహరించనుంది. ఈ నెల 14న జరుపుకునే హోలీ పండుగ రోజున ఉదయం 6 గంటల నుంచి 15వ తేదీ 6 గంటల వరకు హైదరాబాద్ నగరంలో పోలీసులు ఆంక్షలు విధించారు. రోడ్డు మీద వెళ్లేవారిపై రంగులు చల్లితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రోడ్లపై గుంపులుగా ర్యాలీలు నిర్వహించొద్దని, నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని సీపీ అవినాష్ మహంతి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అయితే ప్రస్తుతం రంజాన్ మాసం కావడం హోలీ పండుగ శుక్రవారం రావడంతో పోలీసులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. హోలీ వేళ రోడ్ల మీద తిరిగే వారిపై రంగులు చల్లడం కామన్.. అయితే. రంజాన్ మాసం.. పైగా శుక్రవారం కావడంతో ఆరోజున ముస్లింలు చాలా నిష్టగా ఉంటారు. ఈ క్రమంలోనే ఎలాంటి ఉద్రిక్తతలు చోటు చేసుకోకుండా పోలీసులు ఆంక్షలు విధించినట్లు తెలుస్తోంది.

### హోలీ పండుగ నేపథ్యం..

వర్ణ రంజితమైన రంగుల పండుగ వెనక ప్రాచీన నేపథ్యం ఉంది. పరమేశ్వరుడికి తపోభంగం కలిగించి ప్రణయ భావం వైపు మరల్చేందుకు మన్మధుడు తన వీరి శరాలను సంధిస్తాడు. సుమ బాణాల తాకిడికి తోడు వసంత రుతువు సృష్టి కూడా జరగడంతో శివునికి తపోభంగం కలుగుతుంది. కోపోద్రిక్తుడైన శివుడు త్రినేత్రంతో కాముడిని చేస్తాడు. దుఃఖ హేతువైన కామాన్ని అణిచి వేసుకోవడమే పరామర్శ అనుసరించి కామ దహనం చేయడం తదుపరి రోజు హోలీ వేడుకలు జరుపు కోవడం చేస్తారు. హోలీ పండుగకు పదిరోజుల ముందు నుంచే పిల్లలు కర్రలు కొడుతూ మహిళలు చప్పట్లు కొడుతూ ఇంటింటికి తిరుగుతూ హోలీ పాటలు పాడుతూ చందాలు పోగుచేస్తారు. అనం తరం కామ దహనం నిర్వహించుకుంటారు.

### నేడు రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాలు బంద్

రంగుల హోలీ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మద్యం దుకాణాల తెరుచుకోవు. శుక్రవారం ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూసి వేయాలని పోలీస్ కమిషనర్లు ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే హోలీ రోజు బలవంతంగా రంగులు చల్లడం, రహదారులపై ప్రజలను ఇబ్బంది పెట్టడం వంటివి చేస్తే చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించింది. అలాగే హోలీ సందర్భంగా బీఫ్ దుకాణాలను సైతం మూసి వేయాలని నిర్వాహకులను బల్దియా అధికారులు ఆదేశించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్ప వని పోలీస్ శాఖ వెల్లడించింది.

రసాయనక రంగులు
## ప్రాణాంతకరమే

- డాక్టర్ ఎల్ వర్షి,
సైకియాట్రీ సుమ హాస్పిటల్
కరీంనగర్



సరదాగా జరుపుకునే హోలీ పండుగ ప్రమాదకరంగా మారవద్దు. హోలీ సందర్భంగా చల్లుకునే రసాయనాల రంగులతో అనేక వ్యాధులు ప్రబలుతాయి. వీటితో చర్మ క్యాన్సర్ జుట్టు ఊడిపోవడం నేత్ర సమస్యలు వస్తాయి. పిల్లలు మహిళలకు మరింత ప్రమాదకరం. సహజ రంగులతో తయారు చేసిన ద్రావణంతో హోలి ఆడి ప్రశాంతంగా జరుపుకోవాలి. ప్రకృతి సిద్ధంగా లభించే రంగులు ఆరోగ్యానికి మేలు చేస్తాయని ప్రతి ఒక్కరు గుర్తించాలి.

### సంప్రదాయ రంగులే మేలు..

మనుష్యుల మధ్య అంతరాలను తొలగించి స్నేహ భావం పెంపొందించేందుకు హోలీ పండుగ జరుపుకుంటారు. హోలీ అంటేనే యువతరంలో ఓ క్రేజ్ అందుకే శరీరానికి హాని కలిగించే రసాయనాల జోలికి పోకుండా స్వచ్ఛమైన హోలీ పండుగను ఆనందంగా జరుపుకోవాలి. గతంలో సంప్రదాయ రంగులతో ఆడేవారు మోదుగ చెట్టు పువ్వులను కోసి వాటిని ఉడకబెట్టి రంగులు తయారు చేసే వారు. మోదుగ పువ్వుల రంగులు ఆరోగ్యానికి దోహద కారిగా పనిచేస్తుంది. ఇది చర్మానికి శోభను చేకూరుస్తూ దాన్ని నుంచి తయారు చేసిన రంగులు వాడటం వల్ల ఆరోగ్యానికి మెరుపు వస్తుంది. పసుపుతో చేసిన రంగులు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తుంది. తులసి ఆకులతో చేసిన రంగులు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయి. శ్వాసక్రియ బాగా పనిచేస్తుంది. చర్మ వ్యాధులను తగ్గిస్తాయి. గోరింటాకు పగుళ్ళను నివారిస్తుంది. మనసుకు ప్రశాంతత కలిగించడంతో పాటు సువాసన వెదజల్లుతూ ఇవ్వడం ద్వారా సంతోషాన్ని ఆనందాన్ని పొందారు. కానీ నేడు రసాయనాలతో తయారు చేసిన రంగులను వినియోగిస్తున్నారు. వాటి వాడకం వల్ల అనేక రుగ్మతలకు దారి తీసే అవకాశం ఉంది. రసాయనిక రసాయనానికి రంగుల వల్ల చర్మ వ్యాధులు



అవి కంటపడితే అంధత్వం కలిగే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. రసాయనాలను పూసుకుని అనారోగ్యం బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవడం మంచిది.

### రోజు ముందే కామ దహనం..

హోలీ పండుగకు ముందు రోజు రాత్రి 10 గంటల నుంచి కామదహన వేడుకలు నిర్వహిస్తారు. అనాదిగా ఈ ఆనవాయితీ వస్తుంది. శరీరంలోని చీడపీడలు వదిలి అందరికి సర్వసుఖాలు కలగాలని ఆశిస్తూ ఇంట్లోని పాత చెక్క వస్తువులను ఆయా గ్రామాల్లోని రచ్చబండ వద్ద దహనం చేస్తారు. మిగిలిన బూడిదను దిష్టి తగలకుండా నుదుట రాసుకుంటారు. శారీరక మానసిక ప్రశాంతత చేకూరాలని వేడుకుంటారు. పాల్గుణ పౌర్ణమి నాటి పండుగ ఇది. అందుకే వసంతోత్సవంగా పరిగణిస్తారు.



## వాల్‌నట్స్ ఆరోగ్యానికి ఎంత మేలో తెలుసా..?

**వాల్‌నట్స్ అనేవి శరీరానికి పోషకాలు అందించే అత్యంత ఆరోగ్యకరమైన గింజలు. వీటిలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ప్రతిరోజూ వాల్‌నట్స్ తినడం వల్ల శరీరానికి అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి.**



**అధిక బరువు**

వాల్‌నట్స్‌లో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్ మన శరీరానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. ఇవి తిన్నప్పుడు పొట్ట నిండినట్లుగా అనిపిస్తుంది. ఆకలి కాకుండా కంట్రోల్ చేస్తాయి. దీని వల్ల ఎక్కువ తినకుండా ఉండడం సాధ్యమవుతుంది. ఫైబర్ ఎక్కువగా ఉండటంతో ఇది జీర్ణక్రియను కూడా మెరుగుపరుస్తుంది. ఇలా వాల్‌నట్స్ తినడం వల్ల బరువు తగ్గేందుకు సహాయపడుతుంది.

**మధుమేహం**

వాల్‌నట్స్ తక్కువ గ్లైసెమిక్ సూచికను కలిగి ఉంటాయి. దీని వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు బాగా నియంత్రించబడతాయి. మధుమేహంతో బాధపడుతున్నవారికి ఇది మంచిది. ఎందుకంటే ఇది రక్తంలో చక్కెర స్థిరంగా ఉంచడంలో సహాయపడుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులకు వాల్‌నట్స్ ఒక మంచి చిరుతిండిగా ఉంటుంది.

**గుండె ఆరోగ్యం**

వాల్‌నట్స్‌లోని మంచి కొవ్వులు గుండె ఆరోగ్యానికి చాలా మంచివి. వాల్‌నట్స్ తినడం ద్వారా చెడు కొలెస్ట్రాల్ (ఎల్డీఎల్) స్థాయిలు తగ్గుతాయి. ఇది గుండె పనితీరును మెరుగుపరచి గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వాల్‌నట్స్‌లో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి.

**పేగు ఆరోగ్యం**

వాల్‌నట్స్ తినడం వల్ల పేగుల్లో ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది గట్ మైక్రోబయోమ్‌ని మెరుగుపరుస్తుంది. శరీరంలో జీర్ణక్రియ బాగా జరిగేందుకు ఇది సహాయపడుతుంది. దీనివల్ల రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. మంచి పేగు ఆరోగ్యం శరీరంలో పలు రకాల వ్యాధులను నివారించడంలో సహాయపడుతుంది.

**బలమైన ఎముకలు**

వాల్‌నట్స్‌లో భాస్వరం, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకలకు అవసరమైన పోషకాలు అందిస్తాయి. వాల్‌నట్స్ తినడం వల్ల ఎముకలు బలంగా మారుతాయి. దీని వల్ల ఆస్టియోపోరోసిస్ వంటి ఎముక సంబంధిత సమస్యల రాక తగ్గించుకోవచ్చు.

**మెదడు ఆరోగ్యం**

వాల్‌నట్స్‌లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. వాల్‌నట్స్ తినడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. దీని వల్ల అల్జీమర్స్ వంటి మెదడు సమస్యల రాక తగ్గుతుంది.

**చర్మం, జుట్టు ఆరోగ్యం**

వాల్‌నట్స్‌లో విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో, వృద్ధాప్య లక్షణాలను ఆలస్యంగా రాకుండా చేయడంలో సహాయపడతాయి. అలాగే జుట్టు కుదుళ్లకు పోషణ అందించి జుట్టు బలంగా, మెరిసేలా మారుస్తాయి. వాల్‌నట్స్ తినడం వల్ల ఇలా శరీరానికి అనేక రకాల ప్రయోజనాలు ఉన్నాయి.

# 4 రోజులు బ్యాంకులు బంద్..

దేశంలో ఈరోజు, రేపు (మార్చి 14న) హోలీ పండుగ సందర్భంగా పలు చోట్ల బ్యాంకులకు సెలవులు ఉన్నాయి. అయితే ఈరోజు ఏ ప్రాంతాల్లో హాలిడే ఉంది. ఎక్కడ పనిచేస్తాయనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం. ఈ క్రమంలో కొన్ని ప్రాంతాల్లో సెలవులు ఉండగా, మరికొన్ని చోట్ల మాత్రం బ్యాంకులు పనిచేస్తాయి.

మార్చి 13: హోలిక దహన్
రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇచ్చిన సెలవుల షెడ్యూల్ ప్రకారం మార్చి 13న గురువారం హోలిక దహన్ పండుగ నేపథ్యంలో పలు ప్రాంతాల్లో బ్యాంకులకు హాలిడే ఉంది. ఈ పండుగ కారణంగా ప్రధానంగా డెహ్రాడూన్, కాన్పూర్, లక్నో, రాంచీ, తిరువనంతపురం ప్రాంతాల్లో మాత్రమే బ్యాంకులకు సెలవు ఉంటుంది.

మార్చి 14: హోలీ పండుగ
మార్చి 14న శుక్రవారం హోలీ పండుగ సందర్భంగా అనేక రాష్ట్రాల్లో బ్యాంకులు బంద్ ఉంటాయి. ఈ క్రమంలో అరుణాచల్ ప్రదేశ్, అస్సాం, బీహార్, జార్ఖండ్, చండీగఢ్, ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, హైదరాబాద్ (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ), జమ్మూ, మహారాష్ట్ర, మేఘాలయ, న్యూఢిల్లీ, ఉత్తర ప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్, సిక్కిం, శ్రీనగర్, పశ్చిమ బెంగాల్ వంటి ప్రాంతాల్లో




బ్యాంకులకు సెలవు. కానీ ఇదే సమయంలో చెన్నై, అగర్తల, బెంగళూరు, భువనేశ్వర్, ఇంఫాల్, కొచ్చి, కోహిమా, తిరువనంతపురం వంటి ప్రాంతాల్లో మాత్రం నో హాలిడే.

మార్చి 15, 16 యావోసాంగ్ పండుగ
మార్చి 15న ముఖ్యంగా మణిపూర్ సహా పలు రాష్ట్రాల్లో జరుపుకునే పండుగ అయిన యావోసాంగ్ కారణంగా ఈ ప్రాంతాలలో బ్యాంకులు మూసివేయబడతాయి. ఈ పండుగ హిందూ, మైటీయ సంప్రదాయాలతో కలిపి జరుపుకుంటారు. దీంతో అగర్తల, భువనేశ్వర్, ఇంఫాల్, పానాజీ, రాంచీ ప్రాంతాల్లో బ్యాంకులకు సెలవు. ఇక మార్చి 16 ఆదివారం అయిన నేపథ్యంలో దేశవ్యాప్తంగా బ్యాంకులకు వారాంతపు సెలవు.

సురక్షితంగా బ్యాంకింగ్ సేవలు
ఈ సెలవుల నేపథ్యంలో బ్యాంకులు భౌతికంగా బంద్ ఉన్నా కూడా, ఆన్‌లైన్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్, యూపీఐ వంటి తదితర డిజిటల్ బ్యాంకింగ్ సేవలు పనిచేస్తాయి. ఈ క్రమంలో వినియోగదారులు తమ ఆన్‌లైన్ సేవలను సురక్షితంగా ఉపయోగించుకోవచ్చు. దీంతోపాటు కష్టమర్లులో నగదు డిపాజిట్, స్వీకరణ సేవలను కూడా ఉపయోగించుకోవచ్చు.

నినాదం మార్కెట్

### ఓలా ఎలక్ట్రిక్ S1
## ఈ-స్కూటర్లపై బంపర్ ఆఫర్..
### హోలీకి భారీ డిస్కౌంట్!



ఓలా ఎలక్ట్రిక్ గురువారం తన S1 శ్రేణి ఎలక్ట్రిక్ స్కూటర్లకు పరిమిత-కాల హోలీ ఫ్లాష్ సేల్ ఆఫర్లను ప్రకటించింది. ఈ సేల్ కింద కస్టమర్లు S1 ఎయిర్ పై రూ.26,750 వరకు, S1 X+ (జనరేషన్ 2) పై రూ.22,000 వరకు తగ్గింపును పొందవచ్చు. ఇప్పుడు మోడల్స్ వరుసగా రూ.89,999, రూ.82,999 నుండి ప్రారంభమవుతాయని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఫ్లాష్ సేల్ మార్చి 13న ప్రారంభమై మార్చి 17న ముగుస్తుంది. కంపెనీ తన తాజా S1 Gen 3 శ్రేణిలోని అన్ని స్కూటర్లతో సహా మిగిలిన S1 శ్రేణిపై రూ. 25,000 వరకు తగ్గింపును కూడా అందిస్తున్నట్లు తెలిపింది. S1 +en 2,+en 3 రెండింటిలోనూ కంపెనీ రూ. 69,999 నుండి రూ. 1,79,999 వరకు (పండుగ తగ్గింపు తర్వాత) అన్ని ధరలలో స్కూటర్ల పోర్ట్‌ఫోలియోను కలిగి ఉంది. 10,500 వరకు విలువైన ప్రయోజనాలను కూడా అందిస్తున్నట్లు ఓలా ఎలక్ట్రిక్ తెలిపింది. %ా1 +వ% 2 స్కూటర్ల కొత్త కొనుగోలుదారులు రూ.2,999 విలువైన 1 సంవత్సరం ఉచిత Move OS+", రూ.7,499కి రూ.14,999 విలువైన పొడిగించిన వారంటీని పొందవచ్చు. Move OS+ అనేది ఓలా ఎలక్ట్రిక్ వాహనాల కోసం, స్కూటర్లు, మోటార్ సైకిళ్ల కోసం అభివృద్ధి చేసిన ఆపరేటింగ్ సిస్టమ్. Gen 3 పోర్ట్‌ఫోలియోలో ఫ్లాగ్‌షిప్ S1 Pro+ 5.3kWh, 4kWh వరుసగా రూ. 1,85,000, రూ.1,59,999 ధరలకు ఉన్నాయి.

## చీప్.. వెరీ చీప్.. రూ. 599కే
## ఎయిర్ ఇండియా టికెట్.. ఇలా బుక్ చేసుకోండి!

ప్రీమియం క్లాస్ వినియోగదారులను ఆకట్టుకోవాలనే ఉద్దేశంతో ప్రత్యేక ఆఫర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది ఎయిర్ ఇండియా. ఈ ఆఫర్ కింద ప్రారంభ విమాన టికెట్ ధర రూ.599గా నిర్ణయించింది. స్వల్పకాల మార్గమే అందుబాటులో ఉండనున్న ఈ ప్రత్యేక ఆఫర్ దేశీయంగా 39 రూట్లలో నడుస్తున్న విమానాలకు వర్తించనున్నట్లు ఎయిరిండియా తెలిపింది. విమానాల్లో ప్రయాణించే ప్రయాణికులకు శుభవార్త. టాటా గ్రూప్‌కు చెందిన ఎయిర్‌లైన్ ఎయిర్ ఇండియా తన ప్రయాణికుల కోసం ప్రీమియం ఎకానమీ తరగతిని విస్తరించింది. దీనివల్ల ప్రయాణికులు తక్కువ ధరకే ప్రయాణాన్ని ఆస్వాదించగలుగుతారు. గత 3 సంవత్సరాలలో ప్రీమియం సీట్ల అమ్మకాలు రెట్టింపు కావడంతో, పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి ఎయిర్‌లైన్ చర్యలు తీసుకుంది. దీని కోసం, ప్రయాణీకులు ప్రామాణిక ఎకానమీ ఛార్జీ కంటే కేవలం రూ. 599 ఎక్కువ చెల్లించాలి. ఈ అప్‌గ్రేడ్ వేర్వేరు మార్గాలు, డిమాండ్‌ను బట్టి వేర్వేరు ధరలకు లభిస్తుంది. సౌకర్యవంతమైన, ప్రీమియం ప్రయాణ అనుభవాన్ని కోరుకునే ప్రయాణీకులకు ఎయిర్ ఇండియా ప్రీమియం ఎకానమీ మంచి ఎంపిక. ఈ తరగతిలో తక్కువ సీట్లు ఉండటానికి కారణం ప్రయాణికులకు విశాలమైన స్థలం, మరింత సౌకర్యవంతమైన వాతావరణాన్ని అందించడం. దీనితోపాటు ప్రయాణికులకు మరిన్ని సౌకర్యాలు కూడా అందిస్తోంది. ఇది ప్రాధాన్యతా చెక్-ఇన్, బోర్డింగ్, సామాను నిర్వహణ, మెరుగైన సౌకర్యం కోసం 32-అంగుళాల సీట్ పిచ్, 4-అంగుళాల సీట్ రెక్లైన్, ఉన్నతమైన సీట్ అప్హోల్స్టరీ, విశాలమైన లెగ్‌రూమ్, రుచికరమైన ఆహారాన్ని అందిస్తుంది. చాలా మార్గాల్లో ప్రీమియం ఎకానమీ అందుబాటులో ఉంటుంది. భారత్ లో బిజినెస్, ఎకానమీ, ప్రీమియం ఎకానమీ తరగతులను అందించే ఏకైక విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా. కానీ ఇప్పుడు ఈ సేవ మొత్తం 39 దేశీయ మార్గాల్లో కూడా అందుబాటులో ఉంటుంది. దీనిలో మీకు ప్రతి వారం 50 వేల కంటే ఎక్కువ విలువైన సీట్లు కూడా ఉంటాయి. వీటిలో 34




వేల సీట్లు ప్రధాన నగరాల మధ్య ప్రయాణించే ప్రయాణీకుల కోసం కేటాయించారు. ఇందులో ఢిల్లీ-ముంబై, ఢిల్లీ-బెంగళూరు, ఢిల్లీ-హైదరాబాద్, ముంబై-బెంగళూరు, ముంబై-హైదరాబాద్ ఉన్నాయి. ఎయిర్ ఇండియా తన పాత A320 విమానాలలో 27ఫర్ క్లాస్ కాన్ఫిగరేషన్‌కు అప్‌డేట్ చేస్తుంది. ప్రీమియం ఎకానమీ సీట్ల సంఖ్య కూడా వారానికి 30 శాతం పెరిగి 65,000 సీట్లకు చేరుకుంటుంది. ఈ విమానాల క్యాబిన్లలో కొత్త సీట్లు ఏర్పాటు చేశారు. త్వరలో ఈ సేవ భారతదేశం అంతటా, కొన్ని చిన్న అంతర్జాతీయ మార్గాలలో కూడా అమలు చేయనున్నట్లు ఎయిర్ ఇండియా తెలిపింది.

## పాలన చేతగాకే కేసీఆర్ పై విమర్శలు

### -జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీవీ రామకృష్ణారావు



**కరీంనగర్, మార్చి 13(నినాదం న్యూస్):** కరీంనగర్: మాజీ సీఎం కేసీఆర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని, సీఎం వెంటనే క్షమాపణ చెప్పాలని, లేదంటే రేవంత్ రెడ్డి కరీంనగర్కు ఎప్పుడు వచ్చినా అడ్డుకుంటామని బీఆర్ఎస్ పార్టీ జీవీ రామకృష్ణారావు ధ్వజమెత్తారు. గురువారం మానకొండూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పాలన చేతగాక తెల్లారి లేస్తే కేసీఆర్పై విమర్శలు తప్ప రేవంత్ రెడ్డి చేస్తుందేమీ లేదన్నారు.ఈ విలేకరుల సమావేశం లో మాజీ జెడ్పిటీసి శేఖర్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి శతరాజు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు ఫాగింగ్

### -స్పందించిన మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్



**సుల్తానాబాద్, మార్చి 13 (నినాదం న్యూస్):** దోమలు బాబోయ్.... దోమలు.... అనే శీర్షిక ఈ నె ల 2 న నినాదం దినపత్రికలో ప్రచురితమైన కథ నానికి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ స్పందించాడు.సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రం లో బుధవారం రాత్రి రజక నగర్, పోచమ్మ వీధి, గాడి మహల్ తో పాటు పలు వీధుల్లో దోమల ని వారణకు శానిటేషన్ సిబ్బంది ఫాగింగ్ చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ని యాజ్ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూ పినందుకు,నినాదం దినపత్రికకు ప్రజలు కృతజ్ఞ తలు తెలియజేశారు.

## నీరా కేఫ్ పై
## మంత్రి పొన్నం ప్రకటనను స్వాగతిస్తున్నాం

### -గౌడ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు శంకర్ గౌడ్



**సుల్తానాబాద్, మార్చి 13 (నినాదం న్యూస్):** నీరాకేఫ్ తెలంగాణ కల్లుగీత సహకార సంస్థకు అప్పగించిన మంత్రి పొన్నం ప్రకటనను స్వాగతి స్తున్నామని మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం జి ల్లా అధ్యక్షుడు వేగోళం శంకర్ గౌడ్ అన్నారు. ప్రభు త్వ నిర్ణయం పట్ల సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేశారు. నీరా కేఫ్ టూరిజం శాఖ పరిధిలో ఉండడంతో బీసీ సం క్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో మం త్రి జూపల్లి తో పలు మార్లు చర్చలు జరిపి నీరాకే ఫ్ భవనాన్ని తెలంగాణ కల్లు గీత ఆర్థిక సహకార సంస్థకు బదిలీ చేశారు. నీరాకేఫ్ ను తాడి కార్పొరే షన్ కు అప్పగించాలని డిమాండ్ చేస్తూ వివిధ గౌ డ సంఘాలు 2023 సెప్టెంబర్ లో ఆందోళన చేప ట్టి, సంబంధిత అధికారులకు వినతి పత్రాలు సమ ర్పించారు.ఈ సందర్భంగా మోకుదెబ్బ గౌడ సంక్షే మ సంఘం జిల్లా అధ్యక్షులు వేగోళం శంకర్ గౌడ్ మాట్లాడుతూ, నీరా ప్రాజెక్టు తాడి కార్పొరేషన్ బ దిలీకి కృషి చేసిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్ర భాకర్, జూపల్లి కృష్ణారావు లకు సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం తరఫున అభి నందనలు తెలిపారు.

## కవయిత్రి మొల్ల జయంతిని అధికారికంగా నిర్వహించాలి

### -రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు టీ.కే. శ్రీనివాస్



**సుల్తానాబాద్, మార్చి 13 (నినాదం న్యూస్):** కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం రాష్ట్ర అసోసియేషన్అధ్యక్షుడు టి.కే శ్రీనివాస్ ప్రభుత్వా న్ని కోరారు.కవయిత్రి మొల్లమాంబ జయంతి వే డుకలను గురువారం సుల్తానాబాద్ పట్టణంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు టి.కే. శ్రీనివాస్ మాట్లాడు తూ రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగు లోకి అనువదించిన గొప్ప కవయిత్రి, కుమ్మర కుల ఆడపడుచు కవయిత్రి ముల్లమాంబ 16వ శతా బ్దం కు చెందినదని అన్నారు. హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై ప్రభుత్వం అధికారికంగా జయం తి వేడుకలను నిర్వహిస్తున్నదని, కానీ రాష్ట్రవ్యా ప్తంగా కూడా మొల్లమాంబ జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నల్లవెల్లి ప్రభాకర్,టి.కే. ర మేష్,టి.కే .సాయిలు,టి.కే. లచ్చయ్య, టి.కే .రాజే శం, టీ.కే.సత్యనారాయణ,నాంపల్లి రవీందర్, నాం పల్లి విజయ్ కుమార్,విజ్జగిరి సంజువ్, టి.కే .శ్రీని వాస్,టి.కే .రవీందర్,టి.కే .సత్యనారాయణ, రాపో లు రాజు,టీ.కే. వెంకటేష్, బొంపల్లి సంతోష్, టి.కే .వెంకటేష్, టి.కే సంపత్ కుమార్,టీ.కే .అజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ నిధి బకాయిలను పూర్తిగా చెల్లించాలి

### -అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ



**పెద్దపల్లి, మార్చి 13 (నినాదం న్యూస్) :** స్త్రీ నిధి బకాయిలను పూర్తిగా చెల్లించాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ.అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ.ఆధ్వర్యంలో సమీకృత కలెక్టరేట్ లో మెప్మాలోని స్త్రీ నిధి లో అత్యల్ప ప్రగతి కలిగిన రిసోర్స్ పర్సన్ ను సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా,అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ. మాట్లాడుతూ, స్త్రీ నిధి బకాయిలను వెంటనే కట్టించాలని,ఈ ఆర్థిక సంవత్సరం ప్రతి పట్టణ,స్లం సమాఖ్యలు 100% రికవరీ సాధించాలని అదనపు కలెక్టర్ సూచించారు. స్త్రీ నిధి రుణాలను సద్వినియోగం చేసుకుంటూ మహిళలు ఆర్థికంగా బోలోపేతం కావాలని తెలిపారు. అత్యధిక వడ్డీ రేట్లు ఉండే మైక్రో ఫైనాన్స్ సంస్థల వద్దకు మహిళలు వెళ్లకుండా మహిళా సంఘాల ద్వారా స్త్రీ నిధి లోనే రుణాలు అందించాలని తెలిపారు.మహిళా సమాఖ్యలలో దీర్ఘకాలంగా బకాయిలు ఉన్న కమ్యూనిటీ ఆర్గనైజర్స్, రిసోర్స్ పర్సన్ లను సమీక్ష చేసి బకాయిలు పూర్తిగా కట్టించాలని అన్నారు.సమీక్షకు హాజరు కాని రిసోర్స్ పర్సెన్స్ పై చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.రికవరీలలో అవకతవకలు జరిగితే క్రిమినల్ కేసులు పెట్టాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఒక్క సమాఖ్య, రిసోర్స్ పర్సన్ వారి బకాయిలను పూర్తిగా చెల్లించి స్త్రీ నిధి రుణాలు వినియోగించుకునేలా రుణ ప్రణాళికను తయారు చేసుకోవాలని అన్నారు.ప్రతి ఒక్క రిసోర్స్ పర్సన్ బాకీ పడిన సభ్యురాలని సందర్శించి నోటీసులు ఇచ్చి రోజువారిగా రికవరీ వివరాలను రిపోర్ట్ చేయాలని అన్నారు.మహిళా శక్తిలో భాగంగా లోన్ బీమా ప్రమాద బీమాలలో నమోదైన క్లెయిమ్ లను తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. మహిళా శక్తిలో భాగంగా కొత్త యూనిట్ లను నెలకొల్పాలని అన్నారు. సంఘాలలో లేని సభ్యులను సంఘాలలో చేర్చి కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం మహిళా సంఘాలలో చేరే వారి వయసు సడలించిందని ప్రస్తుతం 15 నుంచి 65 సంవత్సరాల వరకు మహిళ సంఘాలు చేరవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్లు,స్త్రీ నిధి రీజనల్ మేనేజర్లు, రిసోర్స్ పర్సన్స్ ,తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ మద్దతు ధర ఇవ్వాలి

- వరి పంట కొనుగోలు సన్నద్ధం కావాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష.
- మార్చి 3 వ వారంలో కొనుగోలు.. కేంద్రాల ఇంచార్జిలకు శిక్షణ అందించాలి
- యాసంగి ధాన్యం కొనుగోలు సన్నద్ధత పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి,మార్చి 13(నినాదం):**యాసంగి మార్కెటింగ్ సీజన్ లో నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను తూచా తప్పకుండా పాటిస్తూ,మద్దతు ధర పై వరి పంట కొనుగోలుకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం నిర్వహించారు.ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,యాసంగి మార్కెటింగ్ సీజన్ 2024-25 లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చివరి గింజ వరకు నాణ్యమైన వడ్లను మద్దతు ధరపై కొనుగోలు చేసిన 48 గంటల్లో చెల్లింపులు చేయాలని,ప్రభుత్వం నిర్ణయించిందని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో 4.5 లక్షల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు చేసే అవకాశం ఉందని,దీనికి తగ్గట్టుగానే అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో అవసరమైన మేర కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని,కొనుగోలు కేంద్రాల జాబితా,ఇంచార్జిలను ఫైనల్ చేసి మార్చి 3వ వారంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్,తేమ యంత్రాలు,వెయింగ్ యంత్రాలు గన్ని బ్యాగులు,మొదలకు సామాగ్రి అందుబాటులో ఉందో లేదో నివేదిక అందించాలని కలెక్టర్ సూచించారు. మార్కెటింగ్ అధికారితో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సామాగ్రి కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. క్రాప్ బుకింగ్ ప్రకారం సన్న వడ్లు వేసిన రైతుల వివరాలు అందించాలని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న వడ్లు,దొడ్డు వడ్లకు వేర్వేరు కౌంటర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు.పంట కోతలు జరుగుతున్న నేపథ్యంలో హార్వెస్టర్లతో కోతల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన సమావేశం నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు త్వరితగతిన తరలించాలని అన్నారు. రైస్ మిల్లులో ఎట్టి పరిస్థితుల్లోనూ తాలు కట్ చేయడానికి వీలు లేదని, నాణ్యతను కొనుగోలు కేంద్రాల దగ్గరే పరిశీలించి పంపాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద,రైస్ మిల్లుల వద్ద ఎక్కడ హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా డీఎం మార్కెటింగ్ శ్రీకాంత్,మార్కెటింగ్ అధికారి ప్రవీణ్,జిల్లా సహకార అధికారి శ్రీమాల, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆదిరెడ్డి,జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లోటస్ పాండ్ పాఠశాలలో గాడ్యుయేషన్ డే

- వచ్చే విద్యాసంవత్సరం నుండి లీడ్ ప్రొపెల్ తో కలయిక
- మెరుగైన విద్యను అందించడమే లోటస్ పాండ్ పాఠశాల లక్ష్యం
- పాఠశాల చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు




**జమ్మికుంట,మార్చి 13 (నినాదం న్యూస్):** జమ్మికుంట పట్టణంలోని లోటస్ పాండ్ పాఠశాలలో యుకేజి పూర్తి చేసుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్, చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు మాట్లాడుతూ వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించుటకు లీడ్ ప్రొపెల్ ఎడ్యుకేషన్ సంస్థతో కలిసి విద్యాబోధన అందిస్తున్నట్లు తెలిపారు.. దీనిలో భాగంగా స్మార్ట్ క్లాస్, టీచర్ ట్యాబ్ తోపాటు పియర్సన్ పుస్తకాలు పుస్తకాలు ప్రవేశ పెడుతున్నామని, విద్యార్థులకు తరగతి గదిలో టీచర్ విద్యాబోధన తో పాటు ఆన్ లైన్ స్క్రీన్ ద్వారా సులభంగా విద్యార్థులకు అర్థం కావడానికి వీడియో ద్వారా చూపించడం జరుగుతుందని అన్నారు.. ఇప్పటికి వరకు పాఠశాల నిర్వహణకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు.. భవిష్యత్ లో పాఠశాల నిర్వహణకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.. ఆనంతరం యూకేజీ పూర్తి చేసుకున్న విద్యార్థులు సర్టిఫికెట్ల ప్రధానోత్సవంలో ఉత్సాహంగా పాల్గొని చైర్మన్ డాక్టర్ పుల్లూరి సంపత్ రావు చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్నారు.. అనంతరం విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను ఉపాధ్యాయులను అలరించాయి.. హార్ట్ ఫుల్ నెస్ యోగ సంస్థ వారిచే పాఠశాలలో 16వారాలు విద్యార్థులకు యోగ శిక్షణ ఇచ్చి సెర్టిఫికెట్ ని విద్యార్థులకు అందించారు. విద్యార్థులకు గిజుబాయ్ బుక్స్ సంస్థ వారిచే ప్లే వే పద్ధతిలో విద్యను అందించి టీచర్లకు, విద్యార్థులకు సర్టిఫికెట్ అందజేశారు.

## తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటిన ఘనత కవిత దే

- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




**మంథని టౌన్ మార్చి 13 (నినాదం న్యూస్ )** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచస్థాయిలో చాటిన ఘనత కల్వకుంట్ల కవితకే దక్కుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. గురువారం జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను మంథని పట్టణంలోని రాజగృహాలో ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం కూతురు అయినా ఒక సాధారణ నాయకురాలిగా ఆమె తనకంటూ ఒక ప్రత్యేకతను చాటుకుందన్నారు. ఆనాడు తెలంగాణ ఉద్యమంలో తనవంతుగా ముఖ్య పాత్ర పోషించిందని, ప్రజల్లో అనునిత్యంమమేకమై వారి కష్టసుఖాలను తెలుసుకు నేవారన్నారు. జాగృతి సంస్థను ఏర్పాటుచేసి అనేక సేవలు అందించడంతో పాటు ప్రపంచంలోని తెలుగువాళ్లకు మన సంస్కృతిని చాటి చెప్పారన్నారు. అలాగే ప్రతి గ్రామంలో బతుకమ్మ ఆటలు ఆడుకునేవారని, కానీ జాగృతి సంస్థ ద్వారా ఆమె అంగరంగ వైభవంగా బతుకమ్మసంబరాలు నిర్వహించి తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మకు పునర్జీవం పోశారని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మంథని నియోజకవర్గ ప్రజలు, నాయకులు, కార్యకర్తలు అభిమానుల పక్షాన ఆమెకు పుట్టిన రోజు శుభాకాంక్షలను తెలిపారు.

## నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన కేసీఆర్

### బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కౌశిక హరి



**గోదావరిఖని మార్చి 13 (నినాదం న్యూస్):** తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఉద్యమ నేత తన ప్రాణాన్ని పణంగా పెట్టి చావు నోట్లో తలపెట్టి తెలంగాణను సాధిస్తే, 10 ఏళ్లు ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దిన శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు ని తన వక్ర బుద్ధితో ఇప్పుడు స్ట్రెక్చర్ మీదున్నాడు, రేపు మార్చురి కి పోతాడు అని ఏ మనిషి కూడా సాటి మనిషిని అనని దుర్మార్గపు మాటలు రేవంత్ రెడ్డి అన్నారని, కాంగ్రెస్ పార్టీ డిఎన్ఏ లోనే సంస్కారం లేదని సభ్యత లేని ముఖ్యమంత్రి రాష్ట్రాన్ని పాలించడం దుర్మార్గమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలని కౌశిక హరి అన్నారు. టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి మాట్లాడుతూ, ఉద్యమ కారుడైనటువంటి ఒక మహోన్నత వ్యక్తి కెసిఆర్ ని కుసంస్కారం లేకుండా తనని మార్చరికి పంపిస్తా అని మతి లేని మాటలు మాట్లాడిన రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ వెంటనే ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించాలని ఆయన ముఖ్యమంత్రి పదవికి అనర్హుడని అలాంటి మతిలేని వ్యక్తిని ముఖ్యమంత్రిగా చేయడం దురదృష్టకరమని అంన్నారు. రేవంత్ రెడ్డి వెంటనే కేసీఆర్ కి క్షమాపణలు చెప్పాలని లేకుంటే తీవ్రంగా ఆందోళన చేస్తామని ఆయన అన్నారు. అనంతరం కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి శంకర్, మద్దికుంట శంకర్, పున్నం శశి కుమార్, నూనె కొమరయ్య, చల్ పూరి సతీష్, బొగ్గుల సాయి, నిమ్మరాజుల రవి, గడపురం కళ్యాణ్, రాజు చల్ల రవీందర్ రెడ్డి బొడ్డు సురేందర్ గోపి, సురేష్ఉ,ప్పు సాయి తదితరులు పాల్గొన్నారు.

## కందుల ఆధ్వర్యంలో చావా ఉచిత చిత్ర ప్రదర్శన





**గోదావరిఖని మార్చి 13 (నినాదం న్యూస్):** రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో గోదావరిఖని ఊర్వశీ థియేటర్ లో ఉచితంగా "చావా" చిత్ర ప్రదర్శనను విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు, కార్యకర్తలు ముందుగా గోదావరిఖని చౌరస్తా నుండి ఊర్వశీ థియేటర్ వరకు భారీ ర్యాలీగా తరలి వెళ్లారు.ర్యాలీ అనంతరం థియేటర్లో "చావా" చిత్రాన్ని బిజెపి రామగుండం ఇంచార్జ్ కందుల సంధ్యారాణి కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా సంధ్యారాణి మాట్లాడుతూ, ఈ సినిమా ద్వారా యువతకు ఆత్మవిశ్వాసం, ధైర్యం కలిగేలా స్ఫూర్తిని అందించడమే లక్ష్యమని తెలిపారు.చత్రపతి శివాజీ మహారాజ్ జీవితం మనకు అనేక విధాలుగా స్ఫూర్తినిచ్చే గొప్ప ఉదాహరణ అన్నారు. ఆయన ధైర్యం, చాకచక్యం, రాజనీతులు, మరియు ప్రజాభిమానాన్ని పొందిన తీరు అనేవి ప్రస్తుత పరిస్థితుల్లో కూడా మనకు మార్గదర్శకంగా నిలుస్తాయి అన్నారు. శివాజీ స్ఫూర్తిగా ముందుకు సాగాలంటే ఈ చిత్రం ద్వారా వారి జీవిత చరిత్రని ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాలన్నారు.ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి ఉచిత ప్రదర్శనను విజయవంతం చేసిన థియేటర్ యాజమాన్యానికి, సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పిడుగు కృష్ణ ,తోట కుమారస్వామి, మండల అధ్యక్షులు కోడూరి రమేష్ , తడగొండ నర్సయ్య, సిలువేరు అంజి,భాస్కర్, అందే రాజ్ కుమార్ చారి,బండారి శ్యామ్ కుమార్,పంగ రవి,మామిడి వీరేశం,జక్కుల ప్రవీణ్,జక్కన బాలు,పద్మ,అపర్ణ,పంగరవి,జనగామ శివరాం,మెరుగు శ్రీనివాస్, తిరుపతి, బుంగ మహేష్ ,తదితరులు పాల్గొన్నారు....

## క్రిసొలైట్ పాఠశాల లో ముందస్తు హెూలీ



**కోరుట్ల మార్చి 13 (నినాదం న్యూస్):** మండలంలోని మోహనరావు పేట గ్రామంలోని క్రిసో లైట్ రెయిన్ బో పాఠశాల లో ప్రిన్సిపాల్ బొదూరి సుహాసిని ఆద్వర్యంలో గురువారం ముందస్తు హెూలీ పండుగ జరుపుకున్నారు. ముందుగా కలర్స్ ఒకరి కొకరు పూసుకుంటూ తార తమ్యాలకు తావివ్వకుండా అందరూ కలిసి రంగులు పూసుకుంటూ ఉత్సాహంగా పండుగ చేసారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సుహాసిని మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అన్ని పండుగలను వాటి పై అవగాహన చేస్తూ విద్యార్థుల చే ఆనందంగా పండుగలను చేస్తామని వారికి ఎక్కడ కుల మతాల తేడా తెలియకుండా పాఠశాల లో చదివిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బొద్దురి హెరాల్డ్, ఉపాద్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కల్వకుంట్ల కవితకి జన్మదిన శుభాకాంక్షలు



ఎమ్మెల్సీ టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జన్మదిన వేడుకలను ఆర్జీ టు వ్యాప్తంగా అన్ని గనులలో మరియు డిపార్ట్మెంట్ లో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఓసీపీ 3 కృషి భవన్లో మరియు బేస్ వర్క్ షాపులో జరిగిన కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆర్జీ టు ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ మాట్లాడుతూ కల్వకుంట్ల కవిత అధ్యక్షురాలు అయిన తర్వాత జాతీయ కార్మిక సంఘాల వైఫల్యం వల్ల 3400 మంది డిపెండెంట్ ఉద్యోగాలకై సంవత్సరాలుగా వేచి చూస్తున్న పరిస్థితులలో ప్రభుత్వంతో మాట్లాడి ఒకే దాఫా అందరికీ ఉద్యోగాలు వచ్చే విధంగా ఒకటి తెలంగాణ రాష్ట్ర సమితి ప్రభుత్వంతో మాట్లాడి ఉద్యోగాలు ఇప్పించడం జరిగిందని మరియు గని ప్రమాదంలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలకు 20 లక్షల మ్యాచ్ గ్రాంట్ నాచురల్ డెత్ ఆన్ డ్యూటీ చనిపోయిన కార్మికులకు 15 లక్షలు చెల్లించే విధంగా ఒప్పందం చేసుకోవడం, కారుణ్య నియామకాల ద్వారా 14000 మందికి నూతన ఉద్యోగాల కల్పన, ఎక్టర్నల్ నోటిఫికేషన్ ద్వారా 4800 ఉద్యోగాలు మరియు మహిళా డిపెండెంట్ లకు ఉద్యోగ అవకాశాలు, ప్రాఫిట్ షేర్ 16% నుండి 32 శాతం వరకు పెరుగుదలలో కవిత పాత్ర ఎంతో ఉందని, బొగ్గు గనులను వేలం వేయకుండా సింగరేణి సంస్థకే కేటాయించాలని పోరాడడం కూడా జరిగిందన్నారు

## గాయత్రి విద్యానికేతన్లో తల్లి దండ్రులకు అవగాహన

### -పిల్లల పై తల్లి దండ్రులు ప్రేమతో మెలగాలి



**పెద్దపల్లి, మార్చి13(నినాదం న్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ ఆధ్వర్యంలో స్థానిక సిరి ఫంక్షన్ హాల్ లో పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు పిల్లలపై ప్రేమతో మెలగాలని, వారీ ఇష్టాలు తెలుసుకొని వారి ఇష్టాలలో పాలుపంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ -రజనీ దేవి దంపతులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రముఖ సైకాలజిస్ట్, ఆసియన్ బుక్ అవార్డు గ్రహీత, జీనియస్ బుక్ రికార్డ్ గ్రహీత తిరునగరి శ్రీహరి పోషకులను ఉద్దేశించి మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లలతో ఎలా ప్రవర్తించాలి, వారి అభిరుచులను, వారికి ఏ విషయం పట్ల ఆసక్తి ఉంది అనే అంశాలను గ్రహించి వారు ఆయా రంగాలలో ప్రావీణ్యం సాధించేలా ప్రోత్సహించే బాధ్యత ప్రతీ తల్లి తండ్రి పైన ఉందన్నారు.

## ఎల్ఆర్ఎస్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్



మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, మార్చి14,(నినాదం న్యూస్): మేడ్చల్ జిల్లా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో అనది కారిక లేఔట్ల ప్లాట్స్ క్రమబద్దీకరణ (ఎల్ఆర్ఎస్) ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలనీ సంబంధిత అధికారులకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశాలు చేశారు. గురువారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో వార్డు ఆఫీసర్లతో.. ఎల్ఆర్ఎస్ ప్రక్రియపై ఆరాతీసి, ఫీల్డ్ ఇన్స్పెక్షన్ ఏవిధంగా చేస్తున్నారు, మొబైల్ ఆప్ ద్వారా అప్లికేషన్ నంబరు, పేరు, మొబైల్ నెంబర్ మొదలగు వివరాల ద్వారా ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేసి రుసుము చెల్లించిన దరఖాస్తుదారులకు ప్రభుత్వ నిబంధనల మేరకు క్రమబద్దీకరణ కాపీలను వీలైనంత తొందరగా అందించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.దాని వలన ప్రజల్లో నమ్మకం కలిగి మిగితావారు కూడా రుసుము చెల్లించడానికి ముందుకొచ్చే అవకాశం ఉందని తెలిపారు. అప్లికేషన్లను క్రమబద్ధమైన మాపింగ్ చేసి ప్రతిఒక్కవార్డు ఆఫీసర్లు నిర్ణీత వ్యవధిలో నిర్ధేశించిన ప్రక్రియను పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ నెల 31లోగా క్రమబద్దీకరణ రుసుము చెల్లించినట్లయితే ప్రభుత్వం 25శాతంరాయితీ అందిస్తుందని దరఖాస్తుదారులకు వార్డు ఆఫీసర్లు తెలపాలన్నారు. ఆదిశగా జిల్లాలోని మున్సిపల్ సిబ్బంది తగు చర్యలు తీసుకోవాలని, పెండింగ్లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టరు ఆదేశించారు. హెల్ప్డెస్క్లో వచ్చే ఫిర్యాదులను కూడా పరిగణలోకి తీసుకొని సకాలంలో తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.సాంకేతిక సమస్యలద్వారా వచ్చే ఇబ్బందులను అధిగమిస్తూ ఈప్రక్రియను కొనసాగించాలని ఆదేశించారు.ఈఆర్ధికసంవత్సరంలో ఆస్తిపన్ను వసూలు చేసే ప్రక్రియ వేగవంతం చేసి నిర్ధేశించిన లక్ష్యాన్ని అధిగమించాలని కోరారు. వచ్చే ఆర్ధిక సంవత్సరం నుంచి కార్పొరేషన్ పరిధిలో యూనిఫామ్ టాక్స్ పద్దతిని అమలు పర్చడానికి కృషి చేయాలనీ అందుకు కాను తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురికాకుండా కంచె నిర్మించాలని సంబంధిత అధికారు లను ఆదేశించారు.సమావేశంలో మునిసిపల్ కమీషనర్ షబ్బీర్ అలీ, బాచుపల్లి ఎంఆర్ఓ పూల్సింగ్, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విలాసాగర్.. విల విల..

## ఆకస్మిక మరణాలతో భయం భయం



**ఆ గ్రామంలో వరుస మరణాలు ప్రజల వెన్నులో చలి పుట్టిస్తున్నాయి. ఒకరు చనిపోయి దశదినకర్మ కాకముందే మరొకరు చనిపోవడం, వరుసగా 13 మంది వరకు ఇలా ప్రాణాలు వదలడంతో గ్రామానికి కీడు సోకిందంటూ పుకార్లు వ్యాపించాయి. అనారోగ్యంతోనో, రోడ్డు ప్రమాదమో, మరో కారణం చేతనో చనిపోతున్నప్పటికీ పెద్దకర్మ కాకముందే మరో మరొకరు శవంగా మారుతుండడంతో ఊరంతా భయంతో విలవిలలాడుతోంది. దీనికి విరుగుడుగా ఒక రోజు ఊరు ఖాళీ చేయాలంటూ గ్రామస్థులంతా తీర్మానించుకొని శుక్రవారం నాడు ఊరు ఖాళీ చేశారు. అందరూ మానేరు తీరానికి చేరుకొని వంటలు చేసుకున్నారు. పొద్దుపోయిన తర్వాత మళ్లీ ఇళ్ళకు చేరుకున్నారు.**

**- జమ్మికుంట, (నినాదం న్యూస్)**

- కీడు సోకిందంటూ పుకార్లు
- ఒక్క రోజు ఊరు ఖాళీ
- మానేరు తీరాన వంటలు



జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో గత కొద్దిరోజులుగా భయానక ఘటనలు చోటు చేసుకుంటు న్నాయి. విలాసాగర్ గ్రామంలో రెండు నెలల వ్యవధిలో 11 మంది వివిధ కారణాలతో మృతి చెందారు. విచిత్రం ఏమిటంటే ఒక వ్యక్తి మృతి చెంది వారి దశదినకర్మ పూర్తి అయ్యే లోపు మరొకరు మృతి చెందడం, అలా 11మంది మృతి చెందే వరకు మరణాలు ఆగలేదని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఇలా వరుస మరణాల తో ఆందోళన చెందుతున్న గ్రామస్తులు పలువురు వేదపండితుల సూచన మేరకు గ్రామ పెద్దల సలహాతో గురువారం ఉదయం ఐదు గంటలకు ఇల్లు, వాకిలి విడిచి కీడు వంటల కొరకు మానేరు పరివాహక ప్రాంతానికి చేరుకున్నారు. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం...

జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో గత కొద్ది రోజులుగా ఒకరు మృతి చెందిన వెంటనే వారి దశదిన కర్మలు పూర్తికాకుండానే మరొకరు మృతి చెందడం ఇలా దాదాపు గ్రామానికి చెందిన 11 మంది మృతి చెందడంతో గ్రామస్తులు ఏమి జరుగుతుందో అని తీవ్ర ఆందోళన చెందారు. గ్రామానికి కీడు సోకిందని కీడు పోవాలంటే గ్రామస్తులందరూ ఊరు విడిచి వెళ్లి కీడు వంటలను వండుకొని ఆరగించిన తదుపరి సాయంత్రం చీకటి పడ్డ తర్వాత ఇంటికి చేరుకోవాలని పేద పండితులు సూచించినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో జరుగుతున్న కీడును గురించి గ్రామ ప్రజలు అందరూచర్చిం చుకుని గురువారం ఉదయం తెల్లవారు జామునే గ్రామంలోని ప్రతి ఒక్కరు చిన్న పెద్ద ముసలి భేదం లేకుండా అందరూ కలిసి మానేరు పరివాహక ప్రాంతంలో కీడు వంటలకు వెళ్లారు. ఉదయం 5 గంటల నుండి సాయంత్రం చీకటి పడేంత వరకు అక్కడే ఉన్నారు. ఈ సందర్భంగా పలువురు మీడియా



తో మాట్లాడుతూ గ్రామానికి కీడు సోకడం వల్ల చాలామంది ఒకరి తర్వాత ఒకరు చనిపోతున్నారని, గ్రామానికి కీడు పోవాలంటే గ్రామాన్ని విడిచి కీడు వంటలు చేసినట్ల యితే ఆ కీడు పోతుందని తెలియడంతో గ్రామాన్ని వదిలి వచ్చామని పేర్కొన్నారు. రెండు నెలల్లో 11 మంది మృతిచెందగా వారి లో కొంతమంది అనారోగ్యంతో ,కొంతమంది ఆత్మహత్య చేసుకోవడం మరికొంతమంది రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది.గతంలో ఇదే మాదిరిగా గ్రామానికి కీడు సోకితే కీడు వంటలకు వచ్చామని అప్పుడు బాగానే జరిగిందని వారు వివరించారు. శాస్త్ర సాంకేతిక నైపుణ్యం అభివృద్ధి చెందుతున్న నేటి తరుణంలో ఇలాంటి నమ్మకాలను గ్రామస్తులు నమ్మడం యాదృచ్ఛికమా.. లేక దైవ లీల అనే సందేహం పలువురిని కలిగిస్తుంది. ఏది ఏమైనా గ్రామస్తులు అందరూ తెల్లవారుజామునే ఊరు విడిచి వెళ్లడంతో విలాసాగర్ గ్రామం అంతా తాళాలు వేసి ఉండి నిర్మానుషంగా మారింది. ఏది ఏమైనా గ్రామస్తుల నమ్మకంతో ఇలాంటి ఘటన లు పునరావృతం కాకుండా ఉండాలని పలువురు కోరుకుంటున్నారు.


## కిల్లర్ హీరోయిన్‌కు కర్ణాటక స్టేట్ అవార్డు

NINADAM CINEMA



తెలుగులో వరుస చిత్రాలతో తన సత్తాను చాటుతోంది కన్నడ నాయిక జ్యోతి పూర్వజ్. ఆమె ప్రస్తుతం సైన్స్ ఫిక్షన్ యాక్షన్ థ్రిల్లర్ మూవీ 'కిల్లర్' లో నటిస్తోంది. విశేషం ఏమంటే ఆమె నటించిన కన్నడ చిత్రం 'వర్ణపతల' కర్ణాటక స్టేట్ ఫిల్మ్ అవార్డులో రెండవ ఉత్తమ చిత్రంగా నిలచించింది. ఈ అవార్డు రావడం పట్ల జ్యోతి పూర్వజ్ హర్షం వ్యక్తం చేయగా, 'కిల్లర్' టీమ్ ఆమెను అభినందించింది. 'శుక్ర, మాటరాని మౌనమిది, ఏ మాస్టర్ పీస్" వంటి డిఫరెంట్ సినిమాలతో మూవీ లవర్స్ ను ఆకట్టుకుంటున్న దర్శకుడు పూర్వాజ్ ప్రస్తుతం కిల్లర్ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో పూర్వాజ్ హీరోగా నటిస్తుండగా, జ్యోతి పూర్వజ్ హీరోయిన్ గా నటిస్తోంది. విశాల్ రాజ్, గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. థింక్ సినిమా బ్యానర్ పై ఏయు అండ్ ఐ, మెర్జ్ ఎక్స్ ఆర్ సంస్థలతో కలిసి పూర్వాజ్, ప్రజయ్ కామత్, ఎ. పద్మనాభ రెడ్డి దీనిని నిర్మిస్తున్నారు. 'కిల్లర్' పార్ట్ 1 డ్రీమ్ గర్ల్ మూవీ షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది.

## మోహన్‌బాబుపై సంచనల ఆరోపణలు



ఖమ్మం జిల్లా సత్యనారాయణపురానికి చెందిన చిట్టిమల్లు అనే వ్యక్తి నటుడు మోహన్ బాబుపై సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ శివారు జల్‌పల్లి గెస్ట్ హౌస్ ఒకప్పటి హీరోయిన్ సౌందర్యదని.. దాన్ని నిర్మాత మోహన్‌బాబు బలవంతంగా లాక్కున్నారన్నది చిట్టిమల్లు వాదన. ఆ గెస్ట్‌హౌస్‌ను తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకుని అనాధ ఆశ్రమానికి లేదంటే మిలటరీకి అప్పగించాలని డిమాండ్ చేశాడు. అలాగే మోహన్‌బాబుపై చర్యలు తీసుకోవాలంటూ ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్‌తో పాటు కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేశాడు. చిట్టిమల్లు ఆరోపణలపై సౌందర్య భర్త రఘు స్పందించారు. సౌందర్య ఆస్తిని మోహన్‌బాబు లాక్కున్నారని జరుగుతున్న ప్రచారంలో ఎలాంటి నిజం లేదని లెటర్ రిలీజ్ చేశారు. మోహన్ బాబుతో సౌందర్య ఎలాంటి భూ లావాదేవీలు జరపలేదని స్పష్టం చేశారు. పాతికేళ్లుగా రెండు కుటుంబాల మధ్య మంచి అనుబంధం ఉందని.. తమ మధ్య ఎ లాంటి వివాదాలు లేవన్నారు. తాను మోహన్ బాబును ఎంతో గౌరవిస్తానని, తామంతా ఒకే కుటుంబంగా ఉంటామని చెప్పారు. తప్పుడు ప్రచారాలు వెంటనే ఆపాలని లేఖలో కోరారు రఘు.



### అనుపమ పరదా సినిమాలో

## సమంత గెస్ట్‌రోల్?

### ఆఅ సినిమా తర్వాత కలిసి ఇద్దరు నటన

మలయాళ ఇండస్ట్రీ నుంచి వచ్చిన అందాల భామ అనుపమ పరమేశ్వరన్ వరుస సినిమాలతో దూసుకుపోతుంది.ఓ వైపు కమర్షియల్ సినిమాలు చేస్తూనే .. మరో వైపు లేడీ ఓరియెంటడ్ సినిమాలతో ఆకట్టుకుంటుంది. అనుపమ పరమేశ్వరన్ ఫిబ్రవరి 1996లో కేరళ లోని త్రిసూర్‌లో జన్మించారు. 2015లో అల్ఫోన్స్ పుత్రన్ దర్శకత్వం వహించిన ప్రేమమ్ చిత్రంతో సినీరంగంలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత తమిళం, తెలుగులో వరుస ఆఫర్స్ అందుకుంటూ తక్కువ సమయంలోనే స్టార్ డమ్ సంపాదించుకుంది. మొన్నటి వరకు సినిమాల్లో పద్దతిగా కనిపించిన ఈ భామ ఇటీవల గ్లామర్ గేట్లు ఎత్తేసింది. మొన్నామధ్య వచ్చిన టిల్లు స్క్వేర్ సినిమాలో అనుపమ తన అందాలతో కవ్వించింది. సౌత్ ఇండస్ట్రీలో టాప్ హీరోయిన్లలో ఒకరిగాపాపులర్ అయిన అనుపమ.. ప్రస్తుతం తెలుగులో పరదా అనే చిత్రంలో నటిస్తుంది. అలాగే తమిళంలో మరిసెల్వరాజ్ దర్శకత్వంలో నటుడు ధ్రువ్ విక్రమ్ నటించిన బైసన్ సినిమాలో నటిస్తుంది. అలాగే రీసెంట్‌గా అశ్వంత్ మరిముత్తు దర్శకత్వంలో నటుడు ప్రదీప్ రంగనాథన్ జోడీగా డ్రాగన్ అనే చిత్రంలో నటిస్తుంది. సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. ఇదిలా ఉంటే తాజాగా అనుపమ సినిమా పరదా సినిమాలో ఓ సర్ ప్రైజ్ ఉంటుందని తెలుస్తుంది. పరదా సినిమాలో ఓ స్టార్ హీరోయిన్ కూడా నటిస్తుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఆ హీరోయిన్ ఎవరో కాదు. సౌత్ స్టార్ బ్యూటీ సమంత. ఫిలిం సర్కిల్‌లో వినిపిస్తున్న వార్తల ప్రకారం పరదా సినిమాలో సమంత ఓ కీలక పాత్రలో కనిపించనుందని అం టున్నారు. గతంలో అనుపమ సమంత ప్రధాన పాత్రలో నటించిన అఆ సిని మాలో నటించిన విషయం తెలిసిందే. అనుపమకు ఇదే తెలుగులో మొదటి సినిమా. ఆతర్వాత ఇప్పుడు మరోసారి అనుపమ, సమంత కలిసి స్క్రీన్ పై సందడి చేయనున్నారని అంటున్నారు. మరి ఈ వార్తల్లో వాస్తవమెంత అన్నది తెలియాల్సి ఉంది.

### తెలుగువారికి నన్ను దగ్గర చేసిన

## సినిమా యుగాని ఒక్కడు : కార్తీ



తమిళ నటుడు కార్తీ నటించిన క్లాసిక్ చిత్రాలలో 'యుగానికి ఒక్కడు' (తమిళంలో 'ఆయిరత్తిల్ ఒరువన్') ఒకటి. సెల్వరాఘవన్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రాన్ని డ్రీమ్ వ్యాలీ కార్పొరేషన్ బ్యానర్‌పై ఆర్. రవీంద్రన్ నిర్మించారు. కార్తీ, రీమా సేన్, ఆండ్రియా జెరెమయ్యా ప్రధాన పాత్రల్లో నటించారు. హిస్టర్ బ్యాక్‌డ్రాప్‌లో యాక్షన్ అడ్వెంచర్ డ్రామాగా వచ్చిన ఈ చిత్రం 2010లో విడుదలై తమిళంతో పాటు తెలుగులో సూపర్ హిట్ అందుకుంది. ఇక ఇదే సినిమాతో తెలుగులో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు నటుడు కార్తీ. అయితే ఇదే సినిమాను దాదాపు 15 ఏండ్ల సంవత్సరాల తర్వాత మళ్లీ రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. మార్చి 14న ఈ చిత్రం రీ రిలీజ్ కాబోతుంది. ఈ సందర్భంగా రీ రిలీజ్ ప్రమోషన్స్‌లో పాల్గొన్నాడు కార్తీ. ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. నన్ను తెలుగువారికి దగ్గర చేసిన చిత్రం యుగానికి ఒక్కడు. నేను ఎన్నో సినిమాలు చేసిన కూడా యుగానికి ఒక్కడు చిత్రం నా కెరీర్‌లో టాప్‌లో ఉంటుంది. దాదాపు 3 ఏండ్లు పగలు రాత్రి కష్టపడి చేసిన సినిమా అది. ఇది బాక్సాఫీస్ ట్రెండ్ సెట్టర్. ఈ మూవీ మ్యూజిక్ పరంగా కావచ్చు, సౌండ్ ఎఫెక్ట్స్, విజువల్ ఎఫెక్ట్స్ ఇలా అన్ని విభాగాలలో సత్తా చాటింది. ఈ సినిమాలో వచ్చిన ఎవర్రా మీరంతా అనే డైలాగ్ ప్రస్తుతం ఒక ట్యాగ్‌లైన్‌గా మారిపోయింది. అందరూ థియేటర్‌కి వెళ్లి సినిమాను ఎంజాయ్ చేయడంటూ కార్తీ చెప్పుకోచ్చాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. 1279, 14వ శతాబ్దం, మరియు 2010 మూడు వేర్వేరు కాలాల్లో జరిగే కథను చూపిస్తుంది. కథ ప్రధానంగా చోళ సామ్రాజ్యం చుట్టూ తిరుగుతుంది.

## ఎన్టీఆర్ గడియారం ధర ఎంతో తెలుసా?



జూనియర్ ఎన్టీఆర్ ఆర్ఆర్ఆర్ సినిమాతో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఒక్కో సినిమాకు వందల కోట్ల రూపాయల పారితోషికం తీసుకుంటారు. తారక్ జీవనశైలి చాలా విలాసవంతమైనది. ఎన్టీఆర్‌కు హైదరాబాద్ లో విలాసవంతమైన ఇల్లు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, బెంగళూరు, ముంబై, దుబాయ్ సహా అనేక ప్రదేశాలలో ఆస్తులు ఉన్నాయి. ఆయనకు లగ్జరీ కార్ల పెద్ద సేకరణ కూడా ఉంది. ఎన్టీఆర్ ధరించిన వాచ్ విలువ కోట్ల రూపాయలు. ఎన్టీఆర్ దగ్గర కోట్ల విలువైన గడియారాల సేకరణ ఉంది.అప్పుడప్పుడు ఏదో ఒక రకమైన చాలా ఖరీదైన గడియారాలను ధరిస్తారు. ప్రస్తుతం హిందీ చిత్రం 'వార్ 2' షూటింగ్‌లో బిజీగా ఉన్న నటుడు ఎన్టీఆర్ ముంబై విమానాశ్రయంలో చాలా స్టైలిష్‌గా కనిపించాడు. ఈ సినిమాలో జూనియర్ ఎన్టీఆర్ ధరించిన వాచ్ ఖరీదు 7.47 కోట్ల రూపాయలు! ఎన్టీఆర్ రోల్స్ రాయిస్ కారు కంటే ఖరీదైన వాచ్ ధరించాడు. ఎన్టీఆర్ రిచర్డ్ మిల్లె 40-01 టర్బైన్ మెక్‌లారెన్ స్పీడ్‌డయల్ వాచ్ ధరించాడు. భారతదేశంలో దీని ధర 7.47 కోట్ల రూపాయలు. విదేశాల నుండి దిగుమతి చేసుకుని, అన్ని పన్నులు చెల్లించిన తర్వాత, దాని ఖర్చు 8 కోట్లు దాటుతుంది. ఈ వాచ్ చాలా అరుదు.

### అమీర్‌ఖాన్ ఇంటికి వెళ్లిన

## సల్మాన్.. షారూఫ్ ఖాన్‌లు



బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ ఆమీర్ ఖాన్ మార్చి 14న తన 60వ పుట్టినరోజును జరుపుకోనున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఆయనకు ప్రీ బర్త్‌డే విషెస్ తెలుపుతున్నారు సినీ ప్రముఖులు. అయితే ఆమీర్ ఖాన్ 60వ పుట్టినరోజు గుర్తుండిపోయే విధంగా ఉండేందుకు బాలీవుడ్ స్టార్ హీరోలు షారుఖ్ ఖాన్, సల్మాన్ ఖాన్ అతడికి కలిసినట్లు తెలుస్తుంది. బుధవారం రాత్రి ఆమీర్ ఖాన్‌ని కలిసి అతడి ఇంటినుంచి బయటకు వస్తున్న సల్మాన్, షారుఖ్ వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఒక వీడియోలో సల్మాన్ ఖాన్ అమీర్ ఇంటి నుండి బయటకు వస్తున్నట్లు కనిపించగా.. ఇందులో అమీర్ ను ఆప్యాయంగా కౌగిలించుకున్నాడు సల్మాన్. ఇంకో వీడియోలో షారుక్ వెళ్లబోతుండగా.. ఆమీర్ షారుక్ ముఖంని కవర్ చేసుకోమని చెప్పడం.. షారుఖ్‌ని సెక్యూరిటీ సిబ్బంది కవర్ చేయడం చూడవచ్చు. కాగా ఇందుకు సంబంధించిన వీడియోలను మీరు చూసేయండి. సినిమాల విషయానికి వస్తే.. సల్మాన్ ఖాన్ ప్రస్తుతం సికందర్ సినిమాలో నటిస్తుండగా.. ఆమీర్ సితారే జమీన్ పర్ అనే చిత్రంలో నటిస్తున్నాడు. షారుఖ్ ప్రస్తుతం కింగ్ అనే ప్రాజెక్ట్‌లో నటిస్తున్నట్లు సమాచారం.

## చాహల్‌తో డేటింగ్‌పై మహ్‌వశ్ పోస్ట్



డాన్సర్, ఇన్‌స్టాగ్రామ్ ఇన్‌ఫ్లుయెన్సర్ ధనశ్రీ వర్మతో విడాకుల అనంతరం టీమ్ ఇండియా స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ మళ్లీ ప్రేమలో పడ్డట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. యూట్యూబర్, రేడియో జాకీ మహ్‌వశ్‌తో చాహల్ డేటింగ్‌లో ఉన్నట్లు బీ టౌన్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. రీసెంట్‌గా దుబాయ్ వేదికగా జరిగిన ఛాంపియన్స్ ట్రోఫి ఫైనల్ మ్యాచ్‌ను వీరిద్దరు కలిసి చూడడం.. మ్యాచ్‌కు ముందు ఓ సెల్ఫీ వీడియో, ఫొటోలను ఆమె తన ఇన్‌స్టా ఖాతాలో పోస్ట్ చేయడం వలన ఈ వార్తలకు బలం చేకురింది. దీంతో చాహల్ మహ్‌వశ్‌తో ప్రేమలో పడ్డట్లు టాక్ నడుస్తుంది. ఇదిలావుంటే మహ్‌వశ్ పెట్టిన ఒక పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఇన్‌స్టా వేదికగా మహ్‌వశ్ స్టోరీ పెడుతూ.. రీసెంట్‌గా తనకు బెస్ట్ ఇన్‌ఫ్లూయెన్సర్ అవార్డు రావడంపై స్పందించింది. "నేను ఈ స్థాయికి చేరడం చూస్తే చిన్నప్పటి మహ్‌వశ్ ఎంతో సంతోషిస్తుంది. ఇది నాకు చాలా ప్రత్యేకమైన అనుభూతి. ఎలాంటి తప్పులు చేయకుండా, అసత్యాలను లెక్కచేయకుండా, మనం మన పనిని నిజాయితీగా చేస్తూ ముందుకు వెళ్లాలి." అంటూ రాసుకోచ్చింది. అయితే డేటింగ్ రూమర్స్ వస్తున్న వేళ మీడియాకు కౌంటర్‌గా మహ్‌వశ్ ఈ పోస్ట్ పెట్టినట్లు తెలుస్తుంది.

## రాములమ్మకు సొంతకారు కూడా లేదట..?



సినీ పరిశ్రమ నుంచి రాజకీయాల్లోకి అడుగు పెట్టిన విజయశాంతి కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ సందర్భంగా ఆమె దాఖలు చేసిన అఫిడవిట్లలో ఆసక్తికర అంశాలు వెల్లడయ్యాయి. కోట్లు ఆస్తులున్న విజయశాంతికి సొంత కారు లేదని డాక్యుమెంటేషన్‌లో పేర్కొండడం ప్రస్తుతం చర్చనీయాంశమైంది. ఎందుకంటే స్టార్ యాక్టర్స్ అంటే లగ్జరీ కార్లు గుర్తుకొస్తాయి. మరి స్టార్ హీరోయిన్ గా దాదాపు 30 ఏళ్ళు సినీ కెరీర్ లో తన నటనతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న విజయశాంతి లేడీ అమితాబ్ గా, లేడీ సూపర్ స్టార్ గా ఖ్యతిగాంచారు. సినీ కెరీర్ పీక్ స్టేజ్ లో ఉండగానే రాజకీయాల్లో అడుగు పెట్టి.. తెలంగాణ తల్లి అనే పార్టీని స్థాపించి తర్వాత తన పార్టీని బిఆర్ఎస్ పార్టీలో విలీనం చేసింది. బీజేపీ, బీఆర్ఎస్ లో పని చేసిన విజయశాంతి 2023 ఎన్నికల వేళ కాంగ్రెస్ గూటికి చేరింది. ఇప్పుడు చివరి నిమిషంలో ఎమ్మెల్సీ పదవి దక్కించుకున్నారు. సినీ నటి, నిర్మాత, రాజకీయ నాయకురాలు అయిన విజయశాంతి 30 సంవత్సరాల సినీ కెరీర్ లో తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ వంటి వివిధ భాషా చిత్రాలలో సుమారు 180 సినిమాల్లో నటించారు. కర్తవ్యం సినిమాలో విజయశాంతి నటనకు గానూ జాతీయ సినిమా ఉత్తమ నటి పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సీనియ నటి , రాజకీయ నేత దగ్గర కనీసం కారు కూడా లేదని తెలిసి ఆశ్చర్యపోతున్నారు. విజయశాంతి , శ్రీనివాస్ ప్రసాద్ దంపతుల దగ్గర ఉన్న మొత్తం స్థిరాస్తుల విలువ రూ. 115 కోట్లు.స్థిరచరాస్తుల విలువ ఎంత అంటే.. హైదరాబాద్, చెన్నై లో ఉన్న భూముల గురించి తెలుపుతూ.. విజయశాంతి పేరు మీద 67.5 కోట్ల విలువ చేసే భూములున్నాని.. తన శ్రీనివాస్ ప్రసాద్ పేరు మీద రూ. 45 కోట్లు విలువ చేసే భూములు ఉన్నాయని పేర్కొన్నారు. అంతేకాదు ఈ లేడీ సూపర్ స్టార్ విజయశాంతి పేరు మీద బ్యాంక్‌లో కోటి రూపాయలు డిపాజిట్ ఉన్నట్లు 2 కిలోల బంగారు నగలు ఉన్నాయని.. వాటి విలువ సుమారు కోటీ 98 లక్షలు ఉంటుందని వెల్లడించారు. తన దగ్గర నగదు 5 లక్షల 92 వేలు ఉన్నాయని.. తన శ్రీనివాస్ ప్రసాద్ దగ్గర 30 వేల నగదు ఉన్నాయని పేర్కొన్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741